## సభా కార్యక్రమము

MR.SPEAKER: Now reply on…

( కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ తమ స్థానాల్లో నిలబడి జీరో అవర్ కావాలని స్పీకర్ గారిని కోరారు)

మిస్టర్ స్పీకర్: ఈ రోజు జీరో అవర్ ఉన్నట్లు చెప్పలేదు. రేపు తీసుకుందాం. Please take your seats.

శ్రీ ఈటల రాజేందర్ (ఆర్థిక శాఖ మంత్రి): అధ్యక్షా, 2015 సంవత్సరానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సాధారణ బడ్జెట్ మీద గౌరవసభ్యులు లీడర్ ఆఫ్ ద అపోజిషన్ కె.జానారెడ్డి, గౌరవనీయులు బిజెపి ఫ్లోర్ లీడర్ డా.కె. లక్ష్మణ్ గారు ..

(అంతరాయం)

శ్రీ కె. చంద్రశేఖర్ రావు (ముఖ్యమంత్రి): అధ్యక్షా, ఈ రోజు ఆర్థిక మంత్రి గారి రిప్లై ఉన్నది. రేపు కావాలంటే జీరో అవర్‌కు పది, పదిహేను నిమిషాల సమయాన్ని కేటాయించండి. ఆ సమయంలో సభ్యులు రెండూ అంశాల గురించి చెప్పమనండి. ఈ రోజు ఈ విధంగా కొనసాగిద్దాం. గ్రాంఛిప్చుజ్ఞు ఝూ౦ట్చు జీర్ఝు ౖజాటౌ. ప్రతిదానికి ఒక ఇష్యూ ఎందుకండి.

## 2015-2016 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై - ఆర్థిక శాఖ మంత్రి సమాధానము

శ్రీ ఈటల రాజేందర్: MIM ఫ్లోర్ లీడర్ ఓవైసీ గారు, వేముల ప్రశాంత్ రెడ్డి గారు ఎమ్మెల్యే టీఆర్ఎస్ పార్టీ, పాయం వెంకటేశ్వర్లు YSRCP పార్టీ, మల్లు భట్టి విక్రమార్క గారు కాంగ్రెస్ పార్టీ, వేముల వీరేశం గారు టీఆర్ఎస్ పార్టీ , రవీందర్ కుమార్ గారు సిపిఐ పార్టీ, సున్నం రాజయ్య గారు సిపియం పార్టీ, అంజయ్య గారు టీఆర్ఎస్ పార్టీ, టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి గార్లు చాలా విలువైన సూచనలు, సలహాలు ప్రభుత్వానికి అందించారు. కొద్దిమంది పనిగట్టుకొని అసందర్భమైన విమర్శలు చేశారు. ఏదిఏమైనప్పటికీ, వారందరికి కూడా మా పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

MR.SPEAKER: please take your seats. Today thereis no zero hour. రేపు జీరో అవర్‌ను తీసుకుందాం . రేపు అదనపు సమయం కేటాయించుకుందాం . రేపు ఒకటికి బదులు రెండు ప్రశ్నలను అడగండి. ఈ రోజు ఆర్థిక మంత్రి గారిని జవాబు చెప్పడానికి సహకరించాలని విజ్ఞప్తి.

శ్రీ ఈటల రాజేందర్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కేసీఆర్ గారు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మనందరం బాధ్యతాయుతంగా ఉండాలని మా అందరికి మార్గదర్శనం చేశారు. బంగారు తెలంగాణ నిర్మాణంలోకి అందరి పాత్రను విశ్వాసంలోకి తీసుకోవాలి.

(అంతరాయం )

నేనే సర్వజ్ఞుడననే భావనతో కాకుండా అందరి విలువైన సూచనలు, సలహాలను ఆధారం చేసుకొని మన ప్రణాళికలు, మన భవిష్యత్‌ను నిర్దేశించుకోవాలనే భావనను ముఖ్యమంత్రి గారు వ్యక్తం చేశారు.

(అంతరాయం)

అధ్యక్షా, ఈ సభలో నేను కూడా 10 సంవత్సరాల నుండి ఉన్నాను. ప్రతిపక్షాలు ఇచ్చే సూచనలు, సలహాలపై, డిబేట్ల పైన ప్రభుత్వానికి ఎప్పుడూ కూడా విశ్వాసం ఉండేది కాదు. ఎప్పుడు కూడా చిన్న చూపే ఉండేది.

(అంతరాయం)

MR.SPEAKER: please resume your seats. I am appealing the ,, రేపు తీసుకుందాం.

శ్రీ ఈటల రాజేందర్: అనేక సందర్భాల్లో మా లాంటి వాళ్లం సలహాలు, సూచనలిస్తే ..

11.30 ఉ.

ఇక్కడ వున్న ప్రభుత్వం ఆనాడు అహంకారపూర్వకంగా మీరు చెప్తే మేము వింటామా? మీరు చెప్తేనే మాకు సమస్యలు తెలుస్తాయా? మాకు ఏమి చేయాలో, ఎప్పుడు చేయాలో, ఎలా చేయాలో తెలియదా అన్నటువంటి వాతావరణంలో పది సంవత్సరాల పాటు మేము అనుభవించాము. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఈ విషయమై పదే పదే చర్చించడానికి సిద్ధంగా వున్నామని కూడ చెప్పడం జరిగింది. ఒక గంట కాదు రెండు గంటలు కాదు వంద గంటల సమయమైన మేము చర్చించడానికి సిద్ధంగా వున్నాము. తెలంగాణ భవిష్యత్తు, అభివృద్ధి కొరకు మీరు నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తూ వుంటే, అవసరమైతే శాసన సభ సమావేశాలను పొడిగించుకుని అయినా చర్చను కొనసాగిద్దాం

అనేటటువంటి సందర్భాలు కూడా వున్నాయి. ఈ సభ యావత్ తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారాల కేంద్ర బిందువుగా, తెలంగాణ సమస్యల పరిష్కారమే ఇతియుక్తంగా ఈ సభ కొనసాగాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తుంది. ఈ బడ్జెట్ సమావేశాల్లో దాదాపు పదకొండు గంటల పాటు చర్చ జరిగింది.

(అంతరాయం)

Mr. Speaker: please take your seats.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, ఒకసారి గౌరవ ముఖ్యమంత్రిగారు అపీల్ చేసిన తరువాత వారికి విజ్ఞత వుండాలి. ఏ విషయాలు ప్రస్తావించాల్సిన అవసరం వుంది, ఏ విషయాలు ప్రస్తావించాల్సిన అవసరం లేదు. వారికి ఇంత సంకుచిత ఆలోచన, ద్వేషము ఎందుకు?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారు కంటిన్యూ చేయండి.

(అంతరాయం)

( కొంత మంది ఆక్క సభ్యులు పోడియం వద్దకు వచ్చారు.)

## సభా కార్యక్రమము

శ్రీ కె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, తమరు జీరో అవర్ రేపు తీసుకుంటామని ఆదేశము ఇచ్చినప్పటికీ ఒక జాతీయ పార్టీ ఈ పద్ధతిలో సభలో ప్రతిదాన్ని ఇస్యూ చేస్తాము, పోడియం వద్దకి వస్తామంటే లక్ష్మణ్ గారికి సంస్కారమేనా? పద్ధతేనా? స్పీకర్ గారు ఇవ్వవద్దని చెప్పినప్పుడు మైకు ఎలా ఇస్తారండి? మీరు అడగగానే ఇస్తారా? సమాధానాలు చెప్పడానికి ఒక పద్ధతి వుంటుంది. దాని ప్రకారం ఇస్తారు. కాంగ్రెస్ పార్టీ వారు మైకు ఇవ్వమంటే ఇవ్వాలి. కట్ చేయమంటే చేయాలి ఇలా వుంటుందా? ఇదేమి పద్ధతి? ఇది మంచి పద్ధతి కాదు. గౌరవ సభ్యులను సహకరించమనండి లేదా నిరసన తెలిపి వెళ్లిపోమనండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ఈరోజు జీరో అవర్ లేదు. మినిష్టర్ గారు ఆన్సర్ చేయండి.

(అంతరాయం)

శ్రీ టి. హరీష్ రావు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, ఉదయం నుండి చూస్తున్నాము. మొదటి ప్రశ్నకు సంబంధించి ఉదయం నుండి దాదాపు గంట సేపు సభ మొత్తం వారే జరిపారు. అంటే మేము ఎలా చెప్తే అలానే సభ నడవాలి అనేది గౌరవ సభ్యులకు మంచిది కాదు. ఆర్థిక మంత్రిగారు రిప్లై ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్స్ వుంటాయి, వాటిలో కూడా కాంగ్రెస్ పార్టీకి అవకాశం వస్తుంది. అప్పుడు కాంగ్రెస్ పార్టీ తరపున తప్పకుండా ఏ ప్రశ్ననైనా లేవనెత్తొచ్చు, దేని గురించైనా మాట్లాడే అవకాశం వుంది. కాని మేము దానిని వుపయోగించుకోము, మేము ఏమి చెప్తే అది నడవాలి అనే ధోరణి కాంగ్రెస్ పార్టీకి మంచిది కాదు. ఆర్థికమంత్రిగారు సమాధానం చెప్తుంటే వారు ఏమి చెప్తారని ప్రజలంతా ఎదురు చూస్తూ వుంటే కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈవిధంగా వ్యవహరించడం ప్రజలంతా గమనిస్తూనే వున్నారు.

(అంతరాయం)

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, వాళ్ల పార్టీ కనుమరుగైపోతుంది, వారి కాళ్ల క్రింద భూమి కదిలిపోతుంది అనే డిప్రెషన్‌లో వున్నారు. మీరెన్ని రకాలుగా గీకొట్టినా, గందరగోళం సృష్టించినా ప్రజాక్షేత్రంలో ఇప్పటికే శిక్ష అనుభవిస్తున్నారు. రాబోయే కాలంలో మీ పార్టీ కనుమరుగు కాక తప్పదని హెచ్చరిస్తున్నాను. గౌరవనీయులు అనుభవజ్ఞులైన జీవన్ రెడ్డి గారు కూడా వున్నారు, కంట్రోల్ చేసుకోవలసిన అవసరం వుంది. జీరో అవర్ కోసం ఇంత పట్టు పట్టడం ఇదేం సంస్కారం, ఇదేం పద్ధతి, సాంప్రదాయం? తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, తెలంగాణ రాష్ట్రసమితి ప్రభుత్వ పనులు చేపట్టిన తరువాత మాకు అనేక రకాల బాధ్యతలు, జవాబుదారీతనం వుంది. అధికారం మార్పిడిలో భాగంగా మాత్రమే మేము ఇక్కడకు రాలేదు. పద్నాలుగు సంవత్సరాలు యావత్ తెలంగాణ ప్రజానీకానికి నాయకత్వం వహించిన పార్టీగా, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల్ని రూపు మాపే పార్టీగా, ఆ సమస్యల పరిష్కారం కోసం ఇదే శాసన సభలో, ప్రజాక్షేత్రంలో లేవనెత్తిన పార్టీగా అధికారంలోకి వచ్చిన తరువాత ఆ సమస్యలను పరిష్కరించవలసిన కర్తవ్యం, జవాబుదారీతనం, బాధ్యత మా ప్రభుత్వం మీద వుంది. తెలంగాణ రాకముందు ఎన్ని రకాల అవమానాలు, ఎత్తిపొడుపులు, చూశామో మనకు తెలుసు. ఆనాడు తెలంగాణ రాజకీయ నాయకత్వానికి పరిపాలించుకునే నైపుణ్యం వుంటుందా? భాష వస్తుందా, సంస్కారం వుంటుందా, చదువు వస్తుందా అన్నారు. ఒకరైతే రాష్ట్రం ఏర్పడితే అంధకారం అవుతుందని, మరొకరు కుక్కలు చింపిన విస్తరి అవుతుందని కూడా అన్నారు. వీటన్నిటిని అధిగమించి, తొక్కి పడేసి తెలంగాణ సమాజం ప్రపంచానికి గొప్ప మెసేజ్‌ని తెలియజేసింది. దీనిని బట్టి తెలంగాణ ప్రజలకు ఎంత విశ్వాసం వుందో యావత్ ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. ఈరోజు ఏమి సాధించారని

అడుగుతున్నారు. అన్నిటికీ డబ్బులతో మాత్రమే ముడి పడి వుండదు. డబ్బులతో చేసేది కొంత భాగమైతే, డబ్బులతో సంబంధం లేకుండా పరిపాలనే గొప్పగా అనేక విలువైన పనులు చేసి చూపించే ఆస్కారం కూడా వుంటుంది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 8-9 నెలల కాలంలోనే మాకు అధికారం లేకపోయినప్పటికి కూడా రాష్ట్రం విడిపోయిన సందర్భంలో అనేక అడ్డంకులు వున్నప్పటికి, యావత్ ప్రపంచంలోనే పెట్టుబడుదారులకుగాని, పారిశ్రామిక వేత్తలకు తెలంగాణ అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంమని తెలియజేస్తున్నాము.

శ్రీ కె. జానా రెడ్డి (నాగార్జునసాగర్): అధ్యక్షా, నేను తెలుసుకున్నదేమంటే, కొంతమంది సిగ్నెటరీస్‌కి అవకాశం రాలేదు. జీరో అవర్‌లో ఆ సిగ్నెటర్స్ ఏదో చెప్తామని చెప్పారు. మీరు జీరో అవర్ ఇస్తామని చెప్పారని, మీరు పేర్లు అడిగితే, సెక్రెటరీ గారికి పేర్లు కూడా ఇచ్చారని రెండు మూడు నిమిషాల్లో ఆ జీరో అవర్‌ని కూడా వుపయోగించితే రిప్లై కోసం ఆ తరువాత మీరు అడిగినంత సమయం వుంటుందన్న విషయం మీ అందరికి తెలిసినదే. మూడు, నాలుగు నిమిషాలు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినంత మాత్రాన మీకు నష్టం జరిగేదేమీ లేదు కదా పట్టుదలకు పోవలసిన అవసరం లేదు కదా.

(పాలక పక్ష సభ్యుల నుండి అంతరాయం.)

శ్రీ కె. జానా రెడ్డి: ఆర్థిక మంత్రిగారు వారి ప్రసంగాన్ని మొదలు పెట్టగానే వాళ్లు రిక్వెస్టు చేస్తూ వచ్చారనే విషయాన్ని చూస్తున్నాం. ఈ సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్న సమయంలో నేను వింటున్నాను, సభ సజావుగా జరగాలని వారు కోరడంలో తప్పు లేదు, కాని మీరేదైన వివరించదలచుకుంటే వెళ్లిపోండి అనడం సబబుగా లేదు. ఒకవేళ అలా అనలేదని చెప్పమనండి ముఖ్యమంత్రిగారిని.

శ్రీ కె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, ఏదో కల్పించుకుని తగాదా పెటుకోవాలనే ఉద్దేశము వుంటే దానికి మేము చేయగలిగింది ఏమీ లేదు. చర్చ, సభ జరుపుకుందాం, క్లారిఫికేషన్స్ తీసుకుందాం అంటే మంచి మాట. అవకాశం రాని సభ్యులెందుకుంటారు? తమరు అందరికి అవకాశం ఇచ్చారు. నేను అంతా వింటూనే వున్నాను. అవకాసం రాని వారు జీరో అవర్‌లో మాట్లాడే అవకాశం వుండదు. నేను కూడా పార్లమెంటులోను, చాల సభలలో కూడా వున్నాను. అయినా జానా రెడ్డి గారికి, నాది ఒకటే రిక్వెస్టు. ఆర్థిక మంత్రిగారి రిప్లైలో దినమంతా టైమ్ వుంది, దాదాపు రెండు గంటలకు పైనే వుంది. ఎవరికైతే అవకాశం రాలేదో, సందేహాలున్నాయో వారు దానిని గురించి అడగచ్చు. నేను వెళ్లిపొమ్మని చెప్పడం నా ఉద్దేశం కాదు, వారికి అంత పట్టుదల ఏమిటి, ఏదైనా వుంటే నిరసన వ్యక్తం చేసి కూర్చోమనండి, సహకరించండి అని చెప్తున్నాను. సభలో అందరూ వుండాలనే కోరుకుంటాం.

శ్రీ కె. జానా రెడ్డి: ముఖ్యమంత్రిగారు వారి వివరణ ఇచ్చారు, కాని సభకు నా విజ్ఞప్తి, ఒక మాట మాత్రం వాస్తవం వాళ్లు పొమ్మంటే పోడానికి లేదు. వుండమంటే కూర్చోడానికి లేదు. కాని స్పోర్టివ్ గా పరస్పర సహకారంతో మిగతా సమస్యల గురించి మాట్లాడడం వాటిని గురించి తెలియచేయడం, ఏమైనా వాస్తవాలు వుంటే స్వీకరించడం, లేనివి వుంటే వాటిని అర్థం చేసుకోవడం, ఆ విధంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం వుందని నేను గుర్తు చేస్తున్నాను. కాని సభలోనుండి వెళ్లమని వారనలేదని అంటున్నారు. ఒకవేళ పొమ్మంటే కూడా పోవడానికి లేదు. మనకు హక్కు వున్నది. ఒకవేళ పోతామంటే కూడా వాళ్లు ఆపగలిగేదేమీ లేదు. అయినప్పటికి పోడానికి, వుండడానికి కాదు. మనం ఈ సభను సక్రమంగా జరపుకొని సమస్యలను పరిష్కరించడానికి, సహకరించడానికే వున్నాము కాబట్టి ప్రభుత్వము మా సహకారాన్ని గుర్తించి, సరైన సమాధానాన్ని మాకు అందించాలి. రేపటికైన సమయం ఇచ్చి దీనిని పూర్తి చేయించే అవకాశం ఇస్తామని అంగీకరించి పూర్తి చేయమని రిక్వెస్ట్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు, రేపటిది కలిపి, రేపు సమయం ఇద్దాం. ఆర్థిక మంత్రిగారు మాట్లాడండి.

## 2015-2016 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై - ఆర్థిక శాఖ మంత్రి సమాధానము (కొనసాగింపు)

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, నిన్న గౌరవ సభ్యులు ఆర్థిక మంత్రిగారు రాసి ఇస్తే మాత్రమే చదివారని ఒక అభ్యంతరకరమైనటువంటి మాట మాట్లాడారు. దేశంలో అయినా, రాష్ట్రంలో అయినా బడ్జెట్ సమావేశాల్లో ఆర్థిక మంత్రులు బడ్జెట్ ప్రవేశ పెట్టేది చదివే ప్రవేశ పెడతారు తప్ప, చదవకుండా కాదు. నాకు తెలిసి చూడకుండా మాట్లాడే సంప్రదాయం ఎక్కడా లేదు. రెండవది ఈ బడ్జెట్ రూపకల్పన అనేది కేవలం అధికారులు లేదా రాజకీయ నాయకులు మాత్రమే తయారు చేస్తారు అనే భావన కూడా తప్పు. ఈ బడ్జెట్ రూపకల్పన అనేది దాదాపు రెండు మూడు నెలలు అంటే డిశంబరు మొదలుకుని బడ్జెట్ ప్రవేశ పెట్టేంత వరకు ఆర్థిక నిపుణులు, ఆర్థిక శాఖలో అనుభవం వున్నటువంటి అధికారులు, వివిధ విభాగాలలో వున్న మంత్రులు, మంత్రులతోపాటుగా వారి వారి

విభాగాలలో వున్న అధికారులు, అంతేకాకుండా మేము 20-25 సిటింగ్స్ వేసి గత అనుభవాన్నంతటిని మదింపు చేసుకుని, గత అలొకేషన్స్, ఖర్చులు బేరీజు వేసుకుని బడ్జెట్ రూపకల్పన చేసుకున్నాం. ఈసారి కూడా 2014-2015 సంవత్సరంలో మాకు 5-10 సవత్సరాల కాలం రాష్ట్రానికి కావలసిన లెక్కలు, జమా ఖర్చులు లేకపోయినప్పటికి, 2 జూన్, 2014 న రాష్ట్రం ఏర్పడినప్పటికి మేము వున్నంతలో తెలంగాణ రాష్ట్రం సమైక్యాంలో వున్నప్పుడు పది జిల్లాలకు ఏ ఆదాయం వచ్చింది? ఎంత ఖర్చు అయింది వంటి వాటిని బేరీజు వేసుకుని అందాజుగా ఒక బడ్జెట్ రూపకల్పన చేస్తున్నాం. అధికారం లేకపోయినప్పటికి, లెక్కలు సక్రమంగా లేకపోయినప్పటికి, పూర్తి అనుభవం లేకపోయినప్పటికి వున్నంతలో మంచి విశ్వాసం, భరోసా తెలంగాణ ప్రజలకు ఇవ్వాలని, వున్నంతలో ఒక బడ్జెట్ని ప్రవేశపెట్టాము. 2014-2015 బడ్జెట్ నవంబర్ ఆఖరుకల్లా అయిపోయింది. నవంబర్ ఆఖరున బడ్జెట్ ప్రవేశ పెడితే, మళ్లీ 2015-2016 సంవత్సరానికి సంబంధించిన కార్యక్రమం ప్రారంభమయింది. 2014-2015 బడ్జెట్ నవంబర్లో ప్రవేశ పెట్టుకుని 2015-2016 సంవత్సరానికి డిసెంబర్లో ఆ కార్యక్రమం ప్రారంభించినప్పుడు గత బడ్జెట్ ఎస్టిమేట్స్ రివైజ్డ్ ఎస్టిమేట్స్లో గాని మూడు నాలుగు రోజుల్లో వచ్చే ఆస్కారం లేదని అందరికి తెలిసినప్పటికి కూడా దాని మీద పదే పదే పట్టు పట్టారు.

11.45 ఉ. అధ్యక్షా, 201415వ సంవత్సరం నవంబర్ నెలలో బడ్జెట్ను ప్రవేశపెట్టుకుని, డిసెంబర్ నెలలో కార్యక్రమాలు మొదలుపెట్టడం జరిగింది. గత బడ్జెట్ ఎస్టిమేట్స్గానీ, రివైజ్డ్ ఎస్టిమేట్స్గానీ మూడు లేదా నాలుగు రోజులలో వచ్చే ఆస్కారం లేదనేది అందరికీ తెలిసినప్పటికి కూడా దానిపై పదేపదే సభ్యులందరూ పట్టుపడుతున్నారు. ఆ వివరాలు తెప్పించి, ఆ వివరాలన్నింటినీ సభ్యులకు నివృత్తి చేయవలసిన బాధ్యత ఉంది కాబట్టి తప్పకుండా సభ్యులందరికీ నివృత్తి చేస్తామని చెబుతున్నాను.

అధ్యక్షా, వారు ఇంకొక మాట అన్నారు. అది బాధనిపించే "ట్రెడ్మిల్ సిద్ధాంతం" గురించి చెప్పారు. దాని గురించి కూడా నేను చివరలో చెబుతాను.

గతంలో అప్పటి ముఖ్యమంత్రిగారు ఈ సభలో ఉండగా అనేక సందర్భాలలో విద్యుత్పై చర్చ జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఈ రాష్ట్రం అంతా ।కటి అవుతుంది, అంధకారం అవుతుందని, తెలంగాణలో వ్యవసాయరంగానికి కోలుకోని దెబ్బ తగులుతుందని, తెలంగాణ పరిశ్రమలన్నీ మూతపడతాయని ప్రచారం జరిగింది. దానికి తోడుగా ఆంధ్రా సర్కారు కక్షతో తెలంగాణకు రావలసిన కరెంటు కూడా ఇవ్వకపోయినప్పటికి కూడా, నేడు గత 9 నెలల కాలంలో వాటిని అధిగమించాము.

గతంలో ఎక్కడా కూడా గ్రామీణ ప్రాంతాల్లో సింగిల్ ఫేజ్ కరెంటు కూడా లేదు, వారి హయాంలో సింగిల్ ఫేజ్ కరెంటు కూడా గ్రామాలలో లేకపోతే చంటిపిల్లలకు గాలి లేక వేపచెట్లకు, చింతచెట్లకు ఉయ్యాలలు కట్టి నెల లేదా రెండు నెలల పసిపాపలను బయట నిద్ర పుచ్చుకున్న సందర్భాలను మర్చిపోవద్దని మనవి చేస్తున్నాను. నేడు ఆ వేపచెట్లకు, చింతచెట్లకు ఉయ్యాలలు కట్టుకునే దుస్థితి ఈనాడు లేదు. గత తొమ్మిది నెలల కాలంలో నిరంతరాయంగా తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పల్లెలకు కరెంటును సరఫరా చేస్తున్నటువంటి ఘనత తెలంగాణ ప్రభుత్వానికి మాత్రమే దక్కింది. అందరికీ తెలుసు, తెలంగాణలో వ్యవసాయం కోసం కూడా 6 గంటలపాటు నిరంతరాయంగా విద్యుత్ను సరఫరా చేస్తామంటే అక్కడక్కడ కొంతమంది రైతుల విజ్ఞప్తి మేరకు రెండు విడతలుగా కరెంటును సరఫరా చేయమంటే, ఒక్కసారి కూడా అంతరాయం లేకుండా రెండు విడతలుగా నాణ్యమైన కరెంటును అందిస్తున్న విషయం మీకందరికీ తెలుసు.

ఆంధ్రా సర్కారు కరెంటును ఇవ్వకపోయినప్పటికి కూడా ఎన్ని డబ్బులు ఖర్చయినా ఫర్వాలేదని, తెలంగాణ రైతాంగానికి కరెంటు సరఫరా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం పనిచేయడం జరుగుతోంది. అంతేగాక, హైదరాబాదులో ఉన్న పరిశ్రమలు మూతపడిపోతే నిరుద్యోగ సమస్య పెరిగిపోయే ఆస్కారముంటుంది కాబట్టి నేడు ఎక్కడ కూడా పరిశ్రమలకు ఒక గంటపాటు కూడ కరెంటు కోత లేకుండా చేస్తున్న సందర్భం వాస్తవం కాదా?

23 వేల మెగావాట్లు పైచిలుకు కరెంటు ఉత్పత్తి చేస్తామన్నారు, అందులో ప్రభుత్వం వాటా ఎంత అని అడిగారు. ఆ ప్రశ్న అడిగే ముందు దానికి సంబంధించి కనీసం చదువుకొని రావాలి. అనుభవం ఉన్న సభ్యులు సభలో ఉన్నారు, వారైనా కనీసం చదువుకొని సభకు రావాలి. అధికారులు వ్రాసి ఇస్తే ఫైనాన్స్ మినిస్టర్గారు సభలో చెబుతున్నారని కొంతమంది సభ్యులు ఆక్షేపిస్తున్నారు.

మీరు కూడా చదువుకుని అడిగితే బాగుంటుంది. నేను దానికి బాధపడడం లేదు. కేంద్ర సర్కారు తెలంగాణ రాష్ట్రాన్ని విడగొడుతున్న

సందర్భంలో ఈరోజు బాజాప్తా నాలుగువేల మెగావాట్లు కరెంటును ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో మీరు పెత్తనం చేసే మాట వాస్తవం కాదా? తెలంగాణ ప్రభుత్వం ఒక్క రూపాయికూడా ఇవ్వవలసిన అవసరం లేదని తెలియదా ? అంతేకాదు, మీరే చెప్పారు జైపూర్‌లో, భూపాలపల్లిలో రెండవ ఫేజ్ క్రింద 600 మెగావాట్ల పవర్ ఈ సంవత్సరం వస్తుందని, వాటికి ఒక్క రూపాయి కూడా రాష్ట్రప్రభుత్వం నుండి ఇన్‌వెస్ట్ చేయవలసిన అవసరం లేదని చెప్పారు. . ఛత్తీస్‌ఘడ్ నుండి 2000 మెగావాట్లు, వార్ధా టు డిచ్‌పల్లి వరకు పిసిసిఎల్ కరెంటు లైన్ వేసుకొని 2016 సంవత్సరానికి కరెంటు తేవాలని ప్లాన్ వేసుకుంటే దానికి ఒక్క రుపాయి కూడా అక్కరలేని విషయం వాస్తవం కాదా? భూపాలపల్లిలో సెకండ్ యూనిట్ ద్వారా 600 మెగావాట్లు, సింగరేణి జైపూర్ 600 మెగావాట్లు, థర్మల్ పవర్ పిపిఎ నెల్లూరు 260 మెగావాట్లు, సిజిఎస్ క్రింద 290 మెగావాట్లు, మణుగూరులో 2704=1080 మెగావాట్లు మనకు రాబోతుంది. జెన్కో, ట్రాన్స్‌కోలో ప్రభుత్వం నేరుగా పెట్టుబడులు పెట్టిన సందర్భాలున్నాయి. కాదంటే నేను ముక్కు నేలకు రాస్తాను. సంస్కారవంతమైన ప్రభుత్వం కాబట్టి, బాధ్యతాయుతమైన ప్రభుత్వం కాబట్టి లోన్సుకు వెళ్లినప్పుడు పది శాతమో, ఇరవై శాతమో కాంట్రిబ్యూషన్ ఉంటుంది కాబట్టి జెన్కోకు ఇబ్బంది లేకుండా ఉండాలి కాబట్టి ప్రభుత్వమే ముందస్తు జాగ్రత్తగా పోయిన సంవత్సరం బడ్జెట్‌లో రూ.1000కోట్లు పెట్టాము.

మీరు చెబుతున్నట్టుగా 6000 మెగావాట్సుకు రూ. 36వేల కోట్లు అయితే అందులో పది శాతం పెట్టుకుంటే రూ. 3600 కోట్లు రూపాయలు, 20 శాతం పెడితే రూ.7200 కోట్లు అనుకున్నా పోయిన సంవత్సరం ఇచ్చిన రూ.1000కోట్లు ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించింది రూ.2000కోట్లు ఇంకా రెండు సంవత్సరాలు సమయం మిగిలి ఉంది. 2014 అని చెప్పి, 2015-16, 2016-17, 2017-18లో మరో మూడు వేలు లేకనాలుగు వేల కోట్లు పెట్టుకుంటే అవి పూర్తి అయ్యే ఆస్కారం ఉన్నప్పటికీ, దీనిని కూడా రాజకీయం చేసే ప్రయత్నం చేస్తే చరిత్ర మిమ్ములను క్షమిస్తుందా? అని అడుగుతున్నాను. మీరు ఒక్క రూపాయి ఇవ్వరు, మీకు ఆ కల్చర్ లేదు. ప్రజల సమస్యల గురించి పట్టించుకున్న ప్రభుత్వాలు కావు మీవి. అటువంటి పార్టీలు కావు. కేవలం పాలకులనే గర్వం తప్ప ఏనాడు కూడా ప్రజలకు మీరు సర్వీసు చేసిన వాళ్లు కాదు, ప్రజలకు ఇచ్చిన అధికారాన్ని వారి కోసం ఖర్చు పెట్టాలనే భావన మీకు లేకపోబట్టే ఈ దేశం ఈ దుర్గతిలో ఉన్న విషయాన్ని మరచి పోవద్దని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

నూటికి నూరు శాతం రెండు విషయాలు చెప్పదలచుకున్నాను. 2018నాటికి ఇండస్ట్రీస్‌కు, ఇళ్లకు, వ్యవసాయానికి, లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఎక్కడా కంటిరెప్పపాటు కూడా కరెంటు పోకుండా చేస్తామని తెలియ చేస్తున్నాము. మీకు (కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి) పట్టుదల లేదు, మీకు విజన్ ఉండే ఆస్కారం లేదు. విజన్ , పట్టుదల ఉన్న వారిని అభినందించవలసింది పోయి, వారి కాళ్లలో కట్టె పెట్టే ప్రయత్నం చేస్తే , మిమ్ములను చరిత్ర క్షమిస్తుందా అని అడుగుతున్నాను. అధ్యక్షా, వ్యవసాయం గురించి ...............

(అంతరాయం )

ఈ బడ్జెట్ పుస్తకం వారికి కూడా ఇచ్చాము. వ్యవసాయానికి మీరు కేటాయించిన నిధులు 2.3 శాతం అని అనడం భావ్యమా అని అడుగుతున్నాను. బడ్జెట్ పుస్తకం చదవండి. కనీసం వ్రాసి ఇచ్చిన, ప్రింట్ చేసిన పుస్తకాలను చదివే ఓపిక లేకపోతే ఎలా? చదువుకునే ప్రయత్నం చేయండి. వాళ్లవన్నీ కాకి లెక్కలు అధ్యక్షా.

వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు కలిపి రూ.9156కోట్లు వ్యవసాయానికి కేటాయించాము. అంటే వెటర్నరీ, ఫిషరీస్, గోడౌన్ నిర్మాణం కావచ్చు ఇవన్నీ కలిపితే రూ.9156కోట్లు వ్యవసాయానికి కేటాయించుకున్నాము. అంటే రూ.52000కోట్లు ప్లాన్ బడ్జెట్ అయితే దానిలో రూ.9156 కోట్లు అయితే వాళ్లు చెప్పిన విధంగా 2.3 శాతం కాదు, 18 శాతం అవుతుంది. బుక్‌లో ఉంది చూడండి. ఇది తప్పు అయితే మనం మరల మాట్లాడుకుందాం . మీరు ఏమనుకున్నారంటే, తెలంగాణ ప్రభుత్వానికి అంత నైపుణ్యం ఉందా? అంత డబ్బు ఎక్కడ నుండి వస్తుందనే అనుమానం వారికి ఉంది. కాని ఎన్ని కష్టాలు వచ్చినా, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలి కాబట్టి ప్రజలలో విశ్వాసం నెలకొల్పాలి కాబట్టి రూ.4250కోట్లు ఒకే జీఓతో, ఒకే రోజు విడుదల చేసిన చరిత్ర ఈ రాష్ట్రచరిత్రలో ఎప్పుడూ లేదు. అది కేవలం రైతులను ఆదుకోవాలి, ఆత్మహత్యలు ఆపాలి, తెలంగాణను బాగుచేసుకోవాలి, తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రాష్ట్రం అనిపించుకోవాలని మాట ఇచ్చిన విషయాన్ని మరచి పోకూడదు.

నేను గతంలో కూడా చెప్పాను. గతంలో మీరు రూ.3374కోట్లు ఇస్తే, మాలాంటి గ్రామీణ ప్రాంతాలలో మీ ప్రభుత్వాన్ని పొగిడినాము. కాని మాకు ఆ సంస్కారం ఉంది. మంచి పని చేసినప్పుడు మేము పొగిడాము. మీటింగ్సులో శబాష్ అన్నాము. ఒకటే విడత ఒకే

సంవత్సరం బ్లీజి రూ.4250కోట్లు ఇస్తే మీలాగా డబ్బా కొట్టుకునే ప్రయత్నం మేము చేయలేదు. మీలాగా రాజకీయ చేసే ప్రయత్నం చేయలేదు. ఓట్ల రాజకీయం చేసే ప్రయత్నం చేయలేదు. ఇది మా బాధ్యతగా భావించాము.

(శ్రీ మల్లు భట్టి విక్రమార్క నుండి అంతరాయం )

తెలంగాణ మెట్ట ప్రాంతం , ఈ రోజు గ్రీన్ హౌస్ క్రింద గత ప్రభుత్వాలు ఇచ్చినది కేవలం ఒక ఎకరం మాత్రమే. 50 శాతం మాత్రమే సబ్సిడీ ఇచ్చారు. కాని తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక ఎకరం కాదు, ఒక ఎకరం సరిపోదని మూడు ఎకరాలకు పెంచుకున్నాము. దానికి సబ్సిడీ 50 శాతం నుండి 75 శాతానికి పెంచుకున్న ఘనత తెలంగాణకే దక్కుతుంది. దానికి రూ.250 కోట్లు కేటాయించాము. సమైక్య రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల ఏలుబడిలో వారి హయాంలో ముఖ్యమంత్రి దగ్గరగా ఉండి ఎమ్ఎల్‌సి ఫోరం పెట్టుకుని వారంతా కలిసి తెలంగాణ అక్కరలేదని తీర్మానం చేసే ప్రయత్నం చేశారు.

(అంతరాయం )

మీకేమి తెలుస్తుంది? ఈ రోజు తెలంగాణ రావద్దని జట్టు కట్టిన వారికి, ఆనాడు ఆంధ్ర ముఖ్యమంత్రికి వంత పాడిన వారికి ఎలా తెలుస్తుంది? ఆ బాధ మాకు తెలుస్తుంది.

డ్రిప్ ఇరిగేషన్‌కు ఏనాడైనా ఎస్‌సిల కోసం, ఎస్‌టిల కోసం రూ.200 కోట్లు ఎప్పుడైనా ఇచ్చారా? మీరు దానిని అభినందించరా? దానిని హర్షించరా మీరు? గతంలో ఒక హెక్టారుకు మాత్రమే సబ్సిడీ ఇచ్చేవారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత వ్యవసాయాన్ని ఆదుకోవాలి కాబట్టి ఐదు హెక్టార్లుకు ఇచ్చాము. అంటే పన్నెండున్నర ఎకరాలకు ఇచ్చాము. దానిలో ఎస్‌సిలు, ఎస్‌టిలు ఒక రూపాయి కూడా ఖర్చు పెట్టవలసిన అవసరం లేకుండా, వంద శాతం సబ్సిడీ ఇస్తున్నాము. దీనిని వ్యతిరేకిస్తారా భట్టిగారు? స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు 90 శాతం సబ్సిడీని వద్దంటారా? ఈ రోజు రైతులందరికి బిసిలు కాని, ఒసిలు కాని 80శాతం సబ్సిడీ ఇస్తున్నాము. ఆ విధంగా ఏనాడైనా ఉందా? జానారెడ్డిగారు సభలో లేరు. ఆనాడు భట్టిగారు డిప్యూటీ స్పీకర్‌గా ఉన్నప్పుడు నేను పార్టీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్నాను. ఆ రోజు ఏమన్నానంటే, అయ్యా ముఖ్యమంత్రిగారూ, ఈ ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చే దానిలో రాజకీయం ఎందుకు? తుఫాన్ ఎక్కడైనా తుఫానే కదా, పంటలు ఎక్కడైనా పంటలే కదా. ఆంధ్రకు ఒక న్యాయం, తెలంగాణకు ఒక న్యాయమేమిటని నేను అడిగాను. ముఖ్యమంత్రిగారు ఛాంబర్ ముందు నేను, హరీష్‌గారి నాయకత్వంలో అందరం ధర్నా చేస్తే ముఖ్యమంత్రిగారు బూటుకాలుతో తన్నుకుంటూ వెళ్లారు. వారికి ఒక్క పైసా ఇవ్వలేదు. అటువంటిది నీలం తుఫాను, వర్షాలు లేక ఎండిపోయిన పంటలు, రాళ్లవానలు పడితే రూ.480కోట్లు నాలుగు సంవత్సరాల కాలం పాటు ఎన్నిసార్లు వేడుకున్నా ఇవ్వకపోతే, తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకటే జీఓలో రూ.480కోట్లు ఇవ్వడం వాస్తవం కాదా?

12.00 ప. జానారెడ్డి గారి నియోజకవర్గంలో ఇన్‌పుట్ సబ్సిడీ నిమిత్తం రూ.18 కోట్లు ఇచ్చిన చరిత్ర తెలంగాణ ప్రభుత్వానిది మాత్రమే. ఆనాడు ఎర్రజొన్నల రైతుల మీద దాడులు జరిపించారు. గౌరవ ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని రూ.11.50 కోట్లు విడుదల చేశారు. ఆత్మహత్యలు ఎవరి పుణ్యం? ఈ దేశాన్ని పరిపాలించింది ఎవరు? ఇది కంప్యూటర్ యుగమని చెప్పింది ఎవరు? ఆనాడు మన్మోహన్‌సింగ్ గారు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు సంస్కరణలను తెప్పించారు. ఏనాడైతే గ్రామాలు గ్రామ స్వరాజ్యాలుగా వర్ధిల్లాలని గాంధీగారు కలలు కన్నారో, ఆ గాంధీగారు జండాను కప్పుకుంటున్నారు. ఆ గాంధీగారి ఆలోచనలను మొత్తం తూట్లు పొడిచే చరిత్ర మీ పార్టీదే. గతంలో సబ్సిడీ అంటూ ఇస్తే ఆరు నెలలకో, ఒక ఏడాదికో వచ్చేది.

(కాంగ్రెసు సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, ఇంక నేను విమర్శ చేయను. వాస్తవాలను మాత్రమే చెప్పే ప్రయత్నం చేస్తా. మేము చెప్పేది నిజమా అబద్ధమా అనేది ప్రజలు నిర్ణయించుకుంటారు. ఇక్కడ జరుగుతున్న చర్చను కోట్ల మంది తెలంగాణ ప్రజలు చూస్తున్నారు. అందుకే నేను వాస్తవాలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతున్నాను. నేను మాట్లాడే ప్రతి మాటకూ కట్టుబడి ఉన్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మీకు క్లారిఫికేషన్లకు అవకాశం ఇస్తాను. క్లారిఫికేషన్ల రూపేణా మీరు మాట్లాడదలచుకునేది మాట్లాడవచ్చు. మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, జూన్ 2వ తేదీన వేసుకున్న బోర్లు ఎండిపోయాయా? వరుసగా కరువు వచ్చి, ధరలు లేకపోతే,

తుఫానులు వచ్చి నష్టపోతే ఒక్కొక్కటి కలిసి ఇకమెంటేషన్ లేకపోతే, ఆదుకునే నాథుడు లేకపోతే విశ్వాసం సన్నగిల్లిన నాడు, ఆత్మహత్య చేసుకోవడం మాత్రం వాస్తవమే అధ్యక్షా, మేము కూడా వెళ్ళి ఆబిడ్డలను పలకరించాము. కానీ మేము అధికారంలోకి వచ్చిందే జూన్ 2న. ఆ జూన్ నెలలో చనిపోయిన రైతులకు కూడా మమ్మల్ని కారణం చేస్తే, ఇది సంస్కారమా.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: వారి (ఈటెల రాజేందర్) సమాధానం అయిన తరువాత మీకు అవకాశం కల్పిస్తాను. మీరు చెప్పదలచుకున్నది అప్పుడు చెప్పండి. మధ్యలో నో ఇంటరప్ట్ చేయవద్దు. మంత్రిగారు మీరు దయచేసి కొనసాగించండి.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, సభను ఆర్డర్‌లో పెట్టండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : మినిస్టరు గారి రిప్లై తరువాత మీ అందరికి అవకాశం ఇస్తాను. మధ్యలో ఇంటరప్ట్ చేయకూడదు.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, గతంలో రైతులకు సబ్సిడీ ఇస్తే ఎప్పుడు ఇచ్చేవారు, దొంగలు పడ్డ ఆరునెలలకు అన్నట్లు ఇచ్చేవారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఈరోజూ సబ్సిడీ అనేది బ్యాంకులోను కంటే ముందే రిలీజ్ చేస్తుంది. గతంలో ఏమైనా వ్యవసాయ పనిముట్లు ఇస్తే ఫలానా కంపెనీవే, ఫలానా షాపులోనే కొనుక్కోవాలి అని చెప్పేవారు, కానీ, మా తెలంగాణా ప్రభుత్వానికి ఆ అవసరం లేదు. నువ్వు ఏ కంపెనీవి కొనుక్కుంటావో, ఏ షాపులో కొనుక్కుంటావో కొనుక్కో, మేము సబ్సిడీ డబ్బులు ఇస్తాము అని చెప్పే సంస్కార వంతమైన, పార దర్శకమైన ప్రభుత్వం మాది. రైతు ఆత్మహత్యల మీద రెండు కమీషన్లను వేశాము. రామచంద్రారెడ్డిగారి కమీషన్ మరియు జయతీఘోష్ కమీషన్‌లను వేయడం జరిగింది. ఆ కమీషన్ రిపోర్టులలో ఏమి ఇచ్చారు. అయ్యా! వ్యవసాయానికి అనుబంధంగా మీరు ఇతర రంగాలను కూడా ప్రోత్సహించండి అని ఉంది.చిత్తూరు జిల్లాలో గొర్రెల పెంపకము గానీ పశువుల పెంపకం గానీ చేసుకుంటే అడిషనల్‌గా ఆదాయం వస్తుంది. ఆత్మహత్యలు లేవు, కాబట్టి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మొత్తం విస్తరించాలని ఆనాడు అనుకున్నారు. కానీ ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంటు చేయలేదు. కానీ తెలంగాణ ప్రభుత్వం దానిని గుణపాఠంగా తీసుకుంది కాబట్టి ఈ రోజూ వ్యవసాయానికి అనుబంధంగా కొంత ఆదాయం పెరగాలి కాబట్టి మొట్టమొదటి సారిగా ఒక లీటరు పాలకు రూ. 4/- సబ్సిడి ఇచ్చిన చరిత్ర ఎక్కడైనా ఉందా. మీకు ఎప్పుడైనా ఆలోచన వచ్చిందా అని అడుగుతున్నాను. బడ్జెటులో బాజాప్తా రు. 42 కోట్లు కేటాయించిన చరిత్ర తెలంగాణ ప్రభుత్వానిది మాత్రమే అధ్యక్షా, పౌల్ట్రీని తీసుకోండి. ఈరోజు ఎగ్ బాస్కెట్ ఇన్ ఇండియాగా తెలంగాణ గర్వపడే విధంగా ఉంది. గతంలో ఏనాడు ఆపౌల్ట్రీని పట్టించుకున్న పాపాన పోలేదు. మా ముఖ్యమంత్రి గారు పౌల్ట్రీ రైతులను కలిపి తక్షణమే మీకు ఏమి కావాలి అని అడిగి, మొక్కజొన్నలను సబ్సిడీ రేట్లలో రిలీజ్ చేసిన చరిత్ర తెలంగాణ ప్రభుత్వానిదే. అంతేకాదు, పర్మినెంటుగా ఇండస్ట్రీ డెవలప్ కావాలంటే అప్పుల బారిన పడకుండా దీనిని మరింత విస్తరింపచేయాలంటే ఏమికావాలి అని రైతులను అడిగితే వారు వ్యవసాయ రంగాన్ని గుర్తించండి అన్నారు. ఆ విధంగా గుర్తించి, ఇచ్చింది తెలంగాణ ప్రభుత్వం. అలానే విద్యుత్‌కి ఒక యూనిట్‌కి రెండు రూపాయలు సబ్సిడీ ఇవ్వమన్నారు. రెండు రూపాయలు సబ్సిడి ఇస్తూ జీ ఓ జారీ చేశాము. నవంబరు నెల నుంచి ఇస్తున్నాము. దానికోసం బడ్జెటులో బాజాప్తా రూ. 20 కోట్లు పెట్టుకున్నాము. అవసరమైతే మళ్ళీ సవరించుకుంటటామని కూడా మనవి చేస్తున్నాను. గొర్రెల పెంపకము గురించి అధ్యక్షా, గతంలో కేవలం ఐటి కంపెనీలో ఉద్యోగము చేస్తే రూ. 20 వేలు ఇచ్చేవారు. ఈ రోజు మా ప్రభుత్వం కుల వృత్తుల మీద బ్రతికే వారిని కూడా ఆదుకోవాలని, వారిని ఆదరించాలని శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డిగారు ప్రతి జిల్లాకు రూ. 50 కోట్లు తగ్గకుండా, వారికి ఋణాలు ఇవ్వడానికి దాదాపు రూ. 500 కోట్లు ప్లాన్ చేశారు. దానిలో 60% బ్యాంకు ఋణం, 20% సబ్సిడి 20% మాత్రమే లబ్దిదారుడు చెల్లించే విధంగా పెట్టుకున్నాము. అలానే పాడి గేదెలకు కూడా వడ్డీ లేకుండా రు. 40 వేలు ఒక గేదికు ఇస్తూ రెండు గేదెలకు రూ. 80 వేలు లోను ఇచ్చే పద్ధతిని అమలు చేస్తున్నాము. ఇలా చెప్పుకుటూ పోతే చాలా ఉన్నాయి అధ్యక్షా.

(అంతరాయం)

మిస్టరు స్పీకరు: కూర్చోండి, క్లారిఫికేషన్లు ఉన్నాయి. అప్పుడు మీరు ఎక్కువ సమయం తీసుకోండి. ఇలా మధ్యలో సభకు అంతరాయం కలిగించడం కరెక్టు కాదు.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, సభను ఆర్డర్‌లో పెట్టండి. బట్టి గారికి అపారమైన అనుభవం ఉంది. అన్నా మీరు కూర్చోండి,

కూర్చోండి, నేను మాట్లాడిన తరువాత మాట్లాడండి. నేను మీకు సహకరించలేదా?

డా.కె.లక్ష్మణ్ : అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు మొన్న పూర్తి గణాంకాలతో బడ్జెటును ప్రవేశపెట్టారు, మేమంతా విన్నాము. మళ్ళీ ఈరోజు రిప్లై సందర్భంగా మిగతా పార్టీలు ఏవైతే ఆ బడ్జెటులో సందేహాలను వ్యక్తం చేశారో వాటిని నివృత్తి చేసేటువంటి విషయాన్ని మాకు చెప్పాలి కానీ రాజకీయంగా ఉపన్యాసం ఇస్తే ఎలా? పూర్తిగా విమర్శలకే పరిమితం అను కుంటే దాని వల్ల పర్పస్ సాల్వ్‌కాదు. జూన్ 2వ తారాఖున చనిపోయిన రైతులకు మేము బాధ్యత వహించాలా అని మంత్రిగారు అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులకు మేమే భారం మోయాలా అన్నారు. జూన్ రెండవ తారీఖును వదిలేస్తే అప్పటి నుంచి ఇప్పటి వరకు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇది వాస్తవమా కాదు! మీ ప్రభుత్వం వచ్చిన తరువాత దాదాపు 800 మంది చనిపోయారు. జయతీఘోష్ కమీషన్ రికమెండేషన్లు, మన ప్రభుత్వం తీసుకున్న రైతులకు నివారణ చర్యలతో భాగంగా మీరు తీసుకున్న చర్యలు ఏమిటి, వాటి గురించి మీరు చెప్పండి అంతే కానీ ఎంత సేపూ ఎదురు దాడి చేయడం కరెక్టు కాదు. పాత ప్రభుత్వం తప్పచేశారు కాబట్టి ప్రజలు వారిని అక్కడ (ప్రతిపక్షం) కూర్చో పెట్టారు, మీకు అవకాశం, అధికారం ఇచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆత్మహత్యలు జరుగుతున్నాయి. దానికి తీసుకున్న నివారణ చర్యలు ఏమిటో చెప్పండి, చనిపోయిన కుటుంబాలకు ఆర్థికంగా ఏ రకంగా వారికి భరోసా ఇస్తున్నారో చెప్పండి, అంతే కాని మీరే చేశారు అని మామీద రుద్దడం పద్ధతి కాదు....

శ్రీ ఈటల రాజేందర్ : లక్ష్మణ్ గారూ, నేను చెబుతున్నది అదే కదా. 2.3 శాతం కాదు బడ్జెట్‌లో 18 శాతం కేటాయించమనే కదా లెక్కలు చెబుతున్నాయి. రెండవది, ఈరోజు రైతు రుణాల మాఫీ కా, గేదెలు, గొర్రెలు, పాలకు ధరకు సబ్సిడీ ఇచ్చే కార్యక్రమాలన్నీ రైతుల ఆత్మహత్యల నివారణలో భాగమే కదా. ఇవన్నీ వ్యవసాయంలో భాగం కాదా? రైతుల ఆత్మహత్యలు లేవు అని మేము అనడంలేదు. రైతుల ఆత్మహత్యలకు మేమే కారణం అన్నట్లు మాట్లాడకండీ, వాటిని నివారించే ప్రయత్నం చేయండి. నివారించడానికి గొప్ప సూచనలు, సలహాలు ఇవ్వండి, ప్రభుత్వం వాటిని అమలు చేయడానికి సిద్ధంగా ఉంది. రైతుల ఆత్మహత్యలను ఆపుకుందాం అని కదా మేము చెప్పుతున్నది. బట్టి విక్రమార్కగారే కదా 2.3 శాతం అని చెప్పింది. దానికి క్లారిఫికేషన మేము ఇస్తున్నాము.

(కాంగ్రెసు సభ్యులచే అంతరాయం)

వాస్తవాలు అవునో కాదో నిర్ణయించాల్సింది ప్రజలు కాదా!

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చొండి, మీకు అవకాశాలు ఇవ్వబడతాయి. కూర్చోండి. వారి సమాధానంతోనే క్లోజ్ అవడం లేదు, ఫర్దర్ క్లారిఫికేషన్లు ఉన్నాయి. అందరికీ సమయం ఇస్తాము. మినిస్టరు గారు, కంటిన్యూ చేయండి. బట్టి గారూ మీకు అవకాశం ఇస్తాము. మంత్రిగారిని రిప్లై ఇవ్వనీయండి. కూర్చోండి. మినిస్టరుగారు కంటిన్యూ.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా! ఇరిగేషన్‌కి సంబంధించి వారు మంచి సూచనలు చేశారు సలహాలు ఇచ్చారు. ఆనాడు కాంట్రాక్టరు తొందరగా పని చేసుకుని పైసలు దండుకుని పోయారు. ఏవైతే జఠిలమైనవి ఉన్నాయో వాటిని వదిలి పెట్టారు అనేది వాస్తవం. తక్కువ డబ్బులు ఇన్వెస్టు చేస్తే ఎక్కువ లాభం వచ్చే ఆస్కారం ఉన్న ఆ మిగిలిపోయిన పనులన్నీ కూడా, అది నెట్టంపాడు కావచ్చు, ఎల్లంపల్లి కావచ్చు త్వరిగతిన పూర్తి చేయాలనే భావంతోనే రూ. 7500 కోట్లను బడ్జెటులో కేటాయించుకున్నాము. తప్పకుండా పనులు గొప్పగా ఉంటాయి. ఈ సంవత్సరం పనులు పెద్ద ఎత్తున జరుగుతాయనే విశ్వాసం ఉంది. జనారెడ్డిగారూ మీరు ప్రయారిటీ బేసిస్ అన్నారు, అదే ప్రయారిటీ బేసిస్‌లో చేసుకుంటాము. అధ్యక్షా! మిషన్ కాకతీయ – తెలంగాణ చెరువులకు నిలయం. తమరి జిల్లా వరంగల్ జిల్లా లక్కవరం, రామప్ప లాంటి గొప్ప గొప్ప చెరువులకు నిలయం. 60 శాతం గొలుసుకట్టు చెరువుల తోటి భూములు పాలించుకున్న గొప్ప చరిత్ర ఉన్నటువంటి ప్రాంతం అధ్యక్షా తెలంగాణ. కానీ సమైఖ్యా రాష్ట్రపుణ్యమా అని చెప్పి ఆ చెరువలన్నీ కూడా మాయం అయిపోయాయి. వాటిని చిన్న చూపు చేశారు. వారికి కొన్ని విషయాలు తెలియదు. ఈరోజు మిషన్ కాకతీయ అని పేరు పెట్టడంలో ఒక గొప్ప ఆలోచన ఉంది. ఆనాడు,

కాకతీయులు నాటి చెరువులను తవ్వి శిలాశాసనాన్ని వేశారు. అది చరిత్ర, పుస్తకాలు చదివితేనే అర్థం అవుతుంది. కాకతీయుల కాలంలో ఆ చెరువుల మీద వేసిన శిలా శాసనం ఏంటంటే – ఆనాడు యుద్ధాలు జరిగేవి, రాజ్యాలు కబళించబడేవి. మీరు రాజ్యాలు కబళించండి గాక, మమ్ములను బంధీలుగా చేసుకోండి గాక, మా దేవాలయాలు ధ్వంసం చేయొచ్చుగాక, కానీ కబళించుకున్నటువంటి రాజుల్లారా, చెరువులను మాత్రం నాశనం చేయొద్దని శిలాశాసనాల మీద రాసిన చరిత్ర తెలంగాణలో ఉంది అధ్యక్షా, చెరువు ఊరికి కన్నతల్లి, చెరువు బోర్లలో నీరు ఉంచింది. బావులు ఎండిపోకుండా చేసింది చెరువులు, చెరువులు మత్స్య సంపదను ఇచ్చింది. చెరువులు గొడ్డు గోదుకు నీళ్ళు ఇచ్చింది. చెరువులు రజకులు బట్టలు ఉతకడానికి సహాయపడ్డాయి.

12.15 మ. ఆనాడు కాకతీయుల నుంచి మొదలు పెట్టి నిజాం నవాబుల వరకు గొలుసుకట్టు చెరువులు ఈ రాష్ట్రంలో 46,000 ఉన్నందున ప్రతి సంవత్సరం 9,000 చెరువుల చొప్పున మరమ్మతులు చేసుకోవాలని మొట్టమొదటిసారిగా "మిషన్ కాకతీయ"పథకాన్ని ప్రారంభించామని, ఈ విషయాన్ని గుర్తించాలని కోరుతున్నాను. చెరువులకు మత్తలున్నాయా, తూములున్నాయా, కట్టలున్నాయా అని చూస్తున్నాం. అటువంటి వాటిని తిరిగి పునరుద్ధరించాలని తెలంగాణ ప్రభుత్వం కృతసంకల్పంతో ప్రారంభించింది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మంత్రిగారు మాట్లాడిన తరవాత వివరణలు మీరు కోరవచ్చు. మంత్రిగారూ, మీరు కొనసాగించండి.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, భూమిలేని నిరుపేదలకు భూమి కేటాయిస్తామంటే దానిలో కూడా కోడిగుడ్డు మీద ఈకలు పీకే సంస్కారం వారిది. వారికి ప్రజల మీద విశ్వాసం, గౌరవం లేదు, సభ అంటే గౌరవం లేదు. సభలో చర్చ జరిగితే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి కాబట్టి ప్రజలు ఛీ కొడతారనే భావనతో ఇలాంటి చర్యలకు ఒడిగడుతున్నారు. వారికి నిజాయతీ లేదని, వారి బండారం బయటపడుతుందని, భవిష్యత్తులో వారి రాజకీయ భవిష్యత్తు శూన్యమవుతుందని వారికి తెలుసు. వారు అధికారంలో ఉన్నప్పుడు పేదలకు ఇచ్చిన భూముల గురించి మా సహచర మంత్రిగారు ఇంతకు ముందు చెప్పారు. రాళ్లురప్పలున్న భూములు, చెట్టుచేమలున్న భూములు ఇచ్చారు. అవి సేద్యానికి ఏమాత్రం పనికిరావు. వారు ఇచ్చినది కూడా పది కుంటలు, ఇరవై కుంటలు, ఎక్కువ అనుకుంటే ఒక ఎకరం ఇచ్చారు తప్ప ఒక కుటుంబం జీవించడానికి ఎంత భూమి ఇవ్వాలో అంత భూమి ఇచ్చిన చరిత్ర వారికి లేదు. ఇపుడు ప్రభుత్వ భూములు అందుబాటులో లేవు కాబట్టి ప్రతి దళిత కుటుంబాలకు భరోసా పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ సీట్ల నుంచి లేచి సభకు అంతరాయం కలిగించసాగారు)

MR.SPEAKER: Please resume your seats. మంత్రిగారు మాట్లాడిన తరవాత వివరణలు మీరు కోరవచ్చు. వివరణల సమయంలో మీ పార్టీ నుంచి ఇద్దరు లేదా ముగ్గురు మాట్లాడవచ్చు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చి అంతరాయం కలిగించసాగారు)

ప్రధాన ప్రతిపక్షంగా మొదటి ప్రాధాన్యత మీకే. మీ పార్టీ నుంచి ఇద్దరు లేదా ముగ్గురు మాట్లాడవచ్చు. అందుకు అనుగుణంగా సమయం కూడా ఇస్తాను. మధ్యలో జోక్యం చేసుకోవడం బాగాలేదు. I request the members to resume your seats.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం కొనసాగింపు)

వివరణల కోరేటప్పుడు మీరు ఎంతసేపు మాట్లాడినా అనుమతిస్తాను. మంత్రిగారూ, మాట్లాడండి.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, వారు వెల్‌లో ఉన్నారు. వారికి సభపట్ల గౌరవం లేకపోయినా నేను సభా సంప్రదాయాలు పాటించాలి కదా! వారిని కూర్చోమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్: భట్టి గారూ, రెండు నిమిషాలలో ముగించండి.

(వెల్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ సీట్లకు తిరిగివెళ్లారు)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, గౌరవ ఆర్థిక శాఖామాత్యులు సమాధానం చెప్పే సందర్భంలో వారు బడ్జెట్ ప్రవేశపెట్టిన తరవాత ఆ బడ్జెట్‌లోని లెక్కల గురించి, వారి చిత్తశుద్ధి గురించి అనేక ప్రశ్నలు మీద్వారా వారిని అడిగాం. మేం అడిగిన ప్రశ్నలకు వారు సమాధానం చెబుతారని ఆశిస్తూ మేం రాసుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. మాకు వివరణల సమయంలో సమయం ఇస్తామన్నారు కాబట్టి వాటి గురించి మరలా అడుగుతాం. వారు ప్రత్యేకంగా వ్యక్తిగతంగా కొన్ని మాటలు చెప్పారు కాబట్టి మేం మైక్

అడిగాం. కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకురావాలి. ఈతెలంగాణ బాధేంటో మీకేమి తెలుసుర్రా అని అంటున్నారు.

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

నేను మాట్లాడుతుంటే మీరు భయపడిపోతే ఎలా? ఇదేరకమైన పద్ధతిని మీరు నిన్నటినుంచి పాటిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం, అధికారికంగా, చట్టబద్ధంగా రాష్ట్రం ఏర్పడడంకోసం రీఆర్గనైజేషన్‌కోసం ఈ సభలో బిల్లును ప్రవేశపెట్టినపుడు ఆర్థికమంత్రి రాజేందర్‌గారితోబాటు మిగతా టిఆర్ఎస్‌కు చెందిన అనేకమంది అధికార, ప్రతిపక్షసభ్యులు కూడా ఈ సభలో ఉన్నారు. ఆ బిల్లును అప్పుడు సభలో ప్రవేశపెట్టడానికి పరిస్థితులు అనుకూలంగా లేకపోయినప్పటికీ తెలంగాణ కోసం నేను సభాపతి స్థానంలో కూర్చొని ఆ బిల్లును సభలో చర్చకు ప్రవేశపెట్టి చర్చ జరిగిందని చెప్పి మాట్లాడించిన సంగతి ఈ రాష్ట్రప్రజానీకానికి, అప్పుడున్న సభ్యులకు తెలుసు. ఆ తరవాత టీఆర్ఎస్ సభ్యులు నా ఛాంబర్‌కు వచ్చి అన్నా నీవు ఉన్నావు కాబట్టే ఈ సభలో బిల్లు పెట్టడంతో చర్చకు వచ్చిందని రాజేందర్ గారు, హరీశ్‌రావు గారు ధన్యవాదాలు చెప్పిన సంగతి బహుశా వారు మరచిపోయి ఉంటారు కాబట్టి ఆ సంఘటనను నేను ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. వారు ఇంకొక మాట కూడా అన్నారు. మీరు ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు తెలంగాణకు వ్యతిరేకంగా స్టాండ్ తీసుకున్నారని చెప్పారు. నేను తీసుకొన్న స్టాండ్ వారికి అర్థం కాలేదో, చదువుకోలేదో నాకు తెలియదు కానీ వాస్తవంగా నేను చెప్పినది మరలా ఒకసారి చెబుతాను. తెలంగాణ ప్రాంతం అనేక సంవత్సరాలుగా మిగతా ప్రాంతంతో వెనుకబడి ఉంది, మిగతావారి నుంచి దోపిడీకి గురవుతుందని భావిస్తున్నాం, జరుగుతున్న సంగతి కూడా వాస్తవమే కాబట్టి ఉమ్మడి రాష్ట్రంలోని బడ్జెట్ అంతా తెలంగాణ రాష్ట్రంకోసం ఖర్చు పెట్టాలని నేను స్టాండ్ తీసుకున్నాను. ఆ సంగతి కూడా వారు మరచిపోయినట్లుంది. సభకు తప్పుడు సమాచారం ఇస్తున్నందుకు నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.

పూజ్య బాపూజీ మన దేశానికి జాతిపిత. కాంగ్రెస్ పార్టీ నాయకులు వారు. వారి సిద్ధాంతాలకు అనుగుణంగానే కాంగ్రెస్ పార్టీ నడుస్తున్నదని తూ.చ తప్పకుండా నమ్మే కాంగ్రెస్‌వాదిగా చెబుతున్నాను. కానీ కాంగ్రెస్ పార్టీ మహాత్మాగాంధీ గారి ఆశయాలకు తూట్లు పొడిచిందని చెబుతున్నారు.

(ఉప ముఖ్యమంత్రి శ్రీ కడియం శ్రీహరి మీకు మీకు మహాత్మాగాంధీ గారి గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు)

డిప్యూటీ ముఖ్యమంత్రి మాకు అర్హత లేదని అంటున్నారు. వారికి అర్హత ఉందో, లేదో నాకు తెలియదు. ఒకవేళవారికి అర్హత ఉండి గాంధీగారి సిద్ధాంతాలు ఫాలో కావడానికి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉంటే మాకేమీ అభ్యంతరం లేదు. కాంగ్రెస్ పార్టీ గాంధీగారి సిద్ధాంతాలను తూ.చ తప్పకుండా అమలుచేసి ముందుకు వెళుతున్న పార్టీ. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, గాంధీగారి సిద్ధాంతాలను గురించి మాట్లాడే అర్హత వారికి లేదు. చట్టబద్ధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకావడానికి కాంగ్రెస్ పార్టీయే చట్టపరంగా పార్లమెంట్‌లో అనుకూల వాతావరణం లేకపోయినా కూడా మా అధినేత సోనియాగాంధీగారు గాంధీగారి సిద్ధాంతాలను నమ్మి, ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకోవాలని ఈ సభలో కూడా ప్రవేశపెట్టి ఆ తరవాత పార్లమెంట్‌లో కూడా తగినంత బలం లేకపోయినా అక్కడ కూడా ప్రవేశపెట్టి అందరినీ ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుచేసింది. ఆ విషయం మరచిపోయి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రాష్ట్రంలో మీకు అధికారం వచ్చి ఇక్కడ కూర్చున్నారంటే కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల దయ అన్న సంగతి వారు మరచిపోకూడదు.

మిస్టర్ స్పీకర్ః మాట్లాడడానికి అవకాశం ఇస్తే ఉపన్యాసాలు చేయకూడదు.

శ్రీ టి.హరీశ్‌రావుః అధ్యక్షా, వారు క్లారిఫికేషన్ అడగకుండా ఉపన్యాసం ఇస్తున్నారు. వివరణ అడగడానికి అర నిమిషం లేదా నిమిషం ఇస్తారు. ఆర్థిక మంత్రి ప్రసంగం తరవాత వారిని మాట్లాడమనండి. ఈ విధంగా చేయడం మంచిది కాదు. మంత్రిగారు సమాధానం చెప్పాల్సిన అవసరముంది కాబట్టి మధ్యలో జోక్యం చేసుకోవద్దని ప్రతిపక్షసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః మంత్రిగారూ, మీరు కొనసాగించండి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ మల్లు భట్టివిక్రమార్క తనకు మైక్ కొనసాగించాల్సిందిగా కోరసాగారు)

శ్రీ ఈటెల రాజేందర్ః అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరవాత గౌరవ ముఖ్యమంత్రిగారు ఎస్సీ డెవలప్‌మెంట్ అనే శాఖను ఏర్పాటుచేసి తనవద్దనే ఉంచుకొని ఎట్టిపరిస్థితుల్లోనూ ఆ శాఖ నిధులు మళ్లించడానికి వీలులేకుండా చూస్తూ అనేక కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. దానిలో అనేక విషయాలున్నందున మొత్తం చెప్పడానికి ఇక్కడ కుదరదు. అధికారపార్టీ అంటే బడ్జెట్‌ను పూర్తిగా

సపోర్ట్ చేసుకొనే పార్టీ, ప్రతిపక్షం అంటే బడ్జెట్‌ను పూర్తిగా వ్యతిరేకించే పార్టీ అన్నట్లుగా కాకుండా చట్టసభల్లో అధికార, ప్రతిపక్షాలు రెండూ ఉండాలి కాబట్టి నవ్వేవాడి ముందు జారిపడకూడదనే విధానంలో అందరూ మెచ్చే పద్ధతుల్లో సభలో చర్చించుకోవాలని మేం అనుకుంటున్నాం. నేను అన్ని పక్షాలను కలుపుకొని వెళ్లాలని, వారి సూచనలు, సలహాలు కూడా తీసుకోవాలని అనుకుంటున్నాను. సభ్యులందరం నిర్మాణాత్మకంగా తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న విధంగా అందరం బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగం పంచుకుందాం, మంచి కార్యక్రమాలను మీరు హర్షించండి, ఏమైనా పక్కదారి పడుతుంటే మీరు ప్రజల గొంతుకై విమర్శించండి. నేను వ్యక్తిగతంగా ఎవరినీ విమర్శించడంలేదు, అటువంటి సంస్కారం నాకు లేదు. గతంలో తెలంగాణ బిల్లు సభలో ప్రవేశపెట్టినపుడు అప్పటి ప్రతిపక్ష నాయకులుగా నేను, హరీశ్‌రావు గారు భట్టి విక్రమార్క దగ్గరకు, జానారెడ్డిగారి దగ్గరకు, గీతారెడ్డిగారి దగ్గరకు వెళ్లాం, అందరికీ దండాలు పెట్టాం, బిల్లుకు మద్దతివ్వమని కోరాం. అప్పుడు అధ్యక్షస్థానంలో ఉన్న భట్టివిక్రమార్క గారు మాకు రెండు గంటలు మాట్లాడే అవకాశం ఇచ్చినది కూడా నిజం. ఆ విషయం మాకు బాగా గుర్తుంటుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా అనేక సందర్భాల్లో ఈ సభలో, సభవెలుపల కూడా చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీనే అని చెప్పారు. అందులో దాపరికం ఏమీ లేదు. నిజంగా ఆనాడు సోనియా గాంధీ గారు సీరియస్‌గా పట్టించుకున్నారు కాబట్టే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. అందులో అనుమానం ఏమీ లేదు. ఆ విషయాన్ని పదేపదే మరలామరలా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. సోనియాగాంధీగారు తెలంగాణ ఇచ్చారని, మేం తెచ్చామని అనుకుందాం.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

తెలంగాణ రాష్ట్రం గొప్పగా అభివృద్ధి చెందాలని సోనియాగాంధీగారు తెలంగాణ రాష్ట్రం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందితే మా నాయకులు చెప్పింది నిజమే అని మీరు అనుకోవాలి. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి అన్ని రంగాలలో అభివృద్ధి చెందితే మా సభ్యులు చెప్పింది కూడా నిజమే తెలంగాణ ఏర్పడితే అభివృద్ధి చాలా ఉంటుందన్నది వారికి కూడా ఉంటుంది.

12.30  మ. ఒక మంచి పనిని చేసామనే తృప్తి వారికి ఉంటుంది. దయచేసి దానిని రాకుండా చేసే ప్రయత్నం చేయకండి. దయచేసి ఇకపై విమర్శలు లేవు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 67 సంవత్సరాలు అవుతుంది. రాష్ట్రం ఉమ్మడిగా ఉండి 57 సంవత్సరాలు అవుతున్నప్పటికి కూడా ఎస్సీల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందగానే ఉంది. ఇది తప్పా , దీనిని అంగీకరించరా ఎవరన్నా. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారు "ఈ దేశంలో భూమి అనేది గౌరవానికి, ఆత్మ విశ్వాసానికి" సూచిక అని చెప్పారు. దానికి అనుగుణంగానే భూ పంపిణీ జరగాలని వారు కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ప్రభుత్వ పరమైన భూములు లేకున్నప్పటికి, పంచిన భూములు అన్యాక్రాంతం అయినప్పటికి, భూముల ధరలు అధికంగా ఉన్నప్పటికి కూడా తెలంగాణలో ఒక లక్ష కుటుంబాలకు భూములు పంపకం చేసినట్లయితే నా జన్మ ధన్యం అవుతుందని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. 7 లక్షల మంది, 10 లక్షల మందికి ఇవ్వాలన్నది కాదు. ముఖ్యమంత్రి గారు ఈ సంవత్సరాల కాలంలో ఒక లక్ష కుటుంబాలకు భూమి ఇవ్వగలిగితే నా జన్మ ధన్యం అవుతుందన్నారు. పోయిన సంవత్సరం లాస్ట్ వీక్ లేదా లాస్ట్ 15రోజుల క్రితమే ఐఅఖి ల పంపకం జరిగింది. ఇప్పటికూడా కమలనాథన్ కమిటి అధికారుల విభజనను పూర్తి చేయలేదు. రాష్ట్రం విడిపోయి తిరిగి పట్టాలమీదకు ఎక్కాలంటే, స్టెబిలైజ్ కావాలంటే, తన న్యాచురాలిటిని సంపాదించుకోవాలంటే ఎంత వేదన, భాద పడుతుందో మీకు తెలియంది కాదు. ఒక రాష్ట్రం పాత రాష్ట్రంగానే ఉండి ఆ స్థానంలోనే వేరే పార్టీ అధికారంలోకి వస్తే మీరన్నవన్ని కూడా నిజమే. ఎందుకు రివైజ్డ్ ఎస్టిమెట్‌లను పెట్టలేదన్నది నిజమవుతుంది. ఎందుకు పని చేయడం లేదన్నది నిజం అవుతుంది. మీకు ఎందుకు లెక్కలు దొరకడం లేదన్నది నిజం అవుతుంది. కానీ, అవన్ని మాకు వర్తిస్తాయా? మీరు కూర్చున్నా ఈ విధంగానే ఉంటుంది. రాష్ట్రం ఏర్పడి ఇంత కాలం అవుతున్నా మాకు ఇప్పటికి కూడా సమస్యలు ఉన్నాయని మధ్యప్రదేశ్‌వాళ్లు చెబుతున్నారు. "కేజ్ కల్చర్" విషయమై నేను, గౌరవ పోచారం శ్రీనివాసరెడ్డి గారు జార్కండ్‌కు వెళ్లిన సందర్భంలో, వాళ్లని మీకేమైనా సమస్యలున్నాయా అని అడిగితే.. ఇప్పటికి కూడా బీహార్‌తో సమస్యలు ఎదుర్కొంటున్నామని వారు చెప్పడం జరిగింది. మీకు పాలనా అనుభవం కూడా ఉన్నది. రాష్ట్రం ఏర్పడగానే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయా ప్రభుత్వం వచ్చి 9నెలల కాలమే అవుతున్నప్పటికి కూడా ప్రపంచ పారిశ్రామికవేత్తల

అందరికి కూడా ఈ రాష్ట్రంలో ఇన్వెస్ట్ చేయవచ్చనే భావన వచ్చింది. ఇక్కడ లా అండ్ ఆర్డర్ కూడా గొప్పగా ఉంది. స్టేబుల్ గవర్నమెంట్ ఏర్పడింది. తెలంగాణ రాష్ట్రం పేద రాష్ట్రం కాదని, సుసంపన్నంగా ఎదగడానికి అవకాశం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ ప్రజలకు నమ్మకాన్ని కలిగించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కితే మీరందరు ఆ భరోసాను పెంచాలి. తెలంగాణ ప్రజల గుండె జారి పోకుండా, అభద్రత భావం కలుగకుండా ఉండేందుకు ఏ ప్రభుత్వమో, ఏ ఒక్క పార్టీగా కాకుండా మనందరం సమిష్టిగా భరోసా కల్పించే క్రమంలో ఉన్నాము. మీరు ఆ బాధ్యతను, ఆ పాత్రను పోషించడానికి మాట్లాడాలని చెబుతున్నామే తప్పా వేరే దానికొరకు కాదు. ఈ రోజు మూడెకరాల భూమిని కొంత మందికే ఇచ్చి ఉండవచ్చు. ముఖ్యమంత్రిగారు అన్నట్లుగా లక్ష కుటుంబాలకైనా ఇచ్చి జీవితం ధన్యం అవుతుందన్నట్లుగా, రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని గొప్పగా అభివృద్ధి చేస్తాము. దీనికోసం వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించుకున్నాం. అవసరమైతే ఇంకా ఎక్కువ నిధులు ఖర్చు చేసైనా ఆ ఆశయానికి భంగం కలిగించమని ప్రకటిస్తున్నాను. మీరన్నట్లుగా ఇది విఫలమయ్యే, అనాలోచిత పథకం కాదు. ఈ పథకాన్ని ఆలోచనతో చేసినందున దానిని అమలుచేస్తామని చెబుతున్నాను. గతంలో సబ్సిడీలు 50శాతం మించి ఉండేవి కావు. ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం అవసరమయితే నూటికి నూరు శాతం సబ్సిడి ఇవ్వాలని, ఈ వర్గాలను ఆదుకోవాలని అంటోంది. పట్టణ ప్రాంతాల్లో కూడా చదువుకున్న అనేక మంది బిడ్డలున్నారు. వారికేవిధంగా ఉపాధి కల్పించాలి, వారికేవిధంగా స్కిల్ డెవలప్మెంట్ చేయించాలి, ఎన్నిసార్లు బ్యాంకుల చుట్టూ తిరిగినప్పటికి దళిత బిడ్డలకు కడుపునిండా లోన్లు ఇచ్చిన సందర్భమున్నదా మనం సాంక్షన్ చేసినవన్ని గ్రౌండ్ అయ్యాయా అని అడుగుతున్నాను. నిజమైన పేదలందరికి లబ్ది జరిగి ఉంటే ఈ రోజు ఈ పరిస్థితి రాకుండా ఉండేది. గీతా రెడ్డి గారు పరిశ్రమల శాఖ మంత్రిగా వచ్చిన తరువాత అనేక మార్పులు చేశారని ముఖ్యమంత్రి గారు చెప్పారు. వాటిని కొనసాగిస్తూనే అనేక గొప్ప మార్పులు చేద్దామని సంకల్పించాం. గత ప్రభుత్వం చేసిందని, ఇది ప్రక్కకు పెట్టాలి, ఇది తీసేయాలని కాకుండా, గత ప్రభుత్వ మంచిని స్వీకరిస్తూనే దానిని రిఫైన్ చేసుకొని ముందుకు పెళ్లాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుంది. దళిత బిడ్డలు కూడా పారిశ్రామిక వేత్తలు కావాలనే ఉద్దేశంతో ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు గత మూడేళ్లుగా ఉన్న బకాయిలను నూరు శాతం పేమెంట్ చేయడం జరిగింది. మిగతా వాళ్లకు కూడా పేమెంట్ చేయడం జరిగింది. ఇంకా ఎక్కడైన అరకొర మిగిలి ఉండవచ్చు. ఆ వర్గాలకు భవిష్యత్‌లో గ్రీన్ ఛానెల్ ద్వార పేమెంట్ చేస్తాము. వాళ్లు పరిశ్రమలు పెట్టుకుంటే 15 శాతం లబ్ధిదారుని వాటాగా, 35 శాతం రాయితీగా, 50 శాతం బ్యాంకు లోనుగా ఉంటుంది. బ్యాంకులు సెక్యురిటిని పెట్టకుంటే లోన్లు ఇవ్వనందున ఆ వర్గాలకు ఇబ్బంది కలుగుతుందని బ్యాంకులు ఇచ్చే డబ్బుల్లో 25శాతాన్ని నేరుగా ప్రభుత్వమే ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నది. దాని కోసం ప్రభుత్వం డబ్బులు పెట్టే ప్రయత్నం చేస్తుంది. ఇది మంచి పరిణామం కాదా. ఇప్పటికే పావులా వడ్డీకే రుణాలు ఇస్తున్నాము. "డిక్కి" లాంటి సంస్థలు ఎంతోకొంత మార్పును తెచ్చాయి. దేశంలో, ఇక్కడ కూడా అలాంటి చర్యల వల్ల ఆ వర్గ ం కూడా యిండస్ట్రీస్‌ను పెట్టగల్గుతున్నారు. మేమూ తక్కువ కాదు. మేము కూడా చేసి చూపించగల్గుతామనే సత్తా ఉంటదనే విశ్వాసాన్ని ఆ వర్గానికి కలిపించిన ఘనత కూడా మాకు ఉన్నది. వారి కోసం అన్ని రకాలుగా సహాయం అందించే దిశగా ఎలక్ట్రిసిటిలో రూ1.25 ల కు యూనిట్ చొప్పున, 5 సంవత్సరాల వరకు వ్యాట్‌లో 100 శాతం సబ్సిడి వంటి అనేక రకాల కార్యక్రమాలను వారి కోసం చేయడం జరుగుతోంది. ఎస్సీలతోబాటుగా, ఎస్టీలకు కూడా ఇవన్ని తప్పకుండా చేస్తాము. హాస్టల్స్‌కు కూడా సన్నబియ్యం వాడుకునే ఆస్కారం ఉన్నది. ఎక్కడ కూడాఇబ్బందులు కలుగకుండా డబ్బులు కేటాయించే బాధ్యత తెలంగాణ ప్రభుత్వానిది మాత్రమే. ఏవైతే ప్రకటించబడ్డాయో, ఏవైతే అమలుచేయబడుతున్నాయో వాటిని ఆపగలిగే అస్కారం ఎవరికి కూడా ఉండదని, ఆ బాధ్యతను నేను తీసుకుంటానని గౌరవ సభ్యులు జానారెడ్డి గారు గొప్పగా మాట్లాడటం జరిగింది. వారు కూడా భరోస ఇచ్చిన విషయం మీకు కూడా విధితమే. చేసే ముందు 100 శాతం ఆలోచించి చేస్తున్నామని, ఆ విషయంలో తెలంగాణ ప్రభుత్వం పాజిటివ్‌గా ఉందనే విషయాన్ని మరచిపోవద్దని మీ ద్వారా మనవి చేస్తున్నాను. అదే విధంగా ఎస్టీల విషయంలో కూడా తండాలను

పంచాయితీలుగా మారుస్తామన్న విషయంలో తండాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తాము. జనాభ ప్రాతిపదకపై రిజర్వేషన్స్ పెంచుతామనే విషయంలో ఇప్పటికే ఒక కమిటిని వేశాము. ఇప్పుడు తండాలకు నీళ్లు లేవు. రేపు "వాటర్ గ్రిడ్" పథకం ద్వారా ఇంటింటికి నీళ్లందించే విషయంలో వాళ్లకు ప్రియారిటీని ఇవ్వబోతున్నాము. వారికి రహదారి సౌకర్యాలను కూడా కల్పించే ప్రయత్నం చేస్తాము. గిరిజనుల ముద్దుబిడ్డ "సేవలాల్ మహారాజ్" ను గత ప్రభుత్వాలు ఏరోజైనా పట్టించుకున్న పాపాన పోకపోతే మా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత సేవాలాల్ మహారాజ్ జయంత్యోత్సవాలను కోటి రూపాయల ప్రభుత్వ నిధులతో జరుపుకున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కింది. రాబోయే కాలంలో కూడా ఆ నిధులను బడ్జెట్‌లో పెట్టుకొని దానిని సమున్నతంగా నిలుపుకోవాలనే భావన ఉన్నది. స్కిల్ డెవలప్‌మెంట్ కొరకు, కాంపెటీటీవ్ పరీక్షల్లో కోచింగ్ కొరకు బీసీ స్టడిసర్కిల్స్ మాదిరిగానే నీళ్లకు కూడా స్టడీసర్కిల్స్‌ను అందించాలనే యోచనలో ఉన్నాము. బ్యాక్‌వర్డ్ వెల్ఫేర్ విషయంలో "ఈ రాష్ట్రంలో నూటికి 85శాతం అణగారిన వర్గాల ప్రజలున్నారని, వీకర్ స్టేట్" అని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారని లక్ష్మణన్న గారు పదేపదే చెబుతున్నది వాస్తవమే. దానికి సంబంధించిన ప్రణాళికలు కూడా ఉండాలి. ఈ రోజు బీసీల్లో కూడా ఎస్సీ, ఎస్టీల కంటే దారుణమైన కులాలు ఉన్నాయి. సంచార జాతులు ఇప్పటివరకు అసెంబ్లీ మెట్లు ఎక్కలేదనేది వాస్తవం. దాదాపుగా అలాంటి 30-35 కులాలు ఎంత దారుణంగా ఉన్నారో మాకు తెలుసు. గత బడ్జెట్‌సమావేశంలో నేను ఈ విషయమై ముఖ్యమంత్రిగారిని కూలంకషంగా అడిగినప్పుడు 5కోట్లు, 10కోట్ల రూపాయలు ఫెడరేషన్‌లకు పెట్టి వారికి ఆశ కల్పించవద్దని, గతంలో లాగా మూస పోసిన పద్ధతుల్లో కాకుండా మంచిగా ఆలోచించి చేసుకుందాం. వాళ్లకేమి కావాలనేది వాళ్లతో మాట్లాడుదాం. ఏవిధంగా చేస్తే వాళ్ల బ్రతుకులు బాగుపడతాయో ఆలోచించుకుందాం. ఆ పద్ధతిలో నిధులు కేటాయించుకుందామని, ఆ విషయమై అందరి సభ్యులతో సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసుకుందామని మాట ఇచ్చారు. ఈ రోజు ఎంత తీరిక లేకుండా ఉన్నదో, ఎంత హెక్టిక్‌గా ఉన్నదో మీ అందరికి కూడా తెలుసు. సంచార జాతుల కుల వృత్తులను గొప్పగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఏ సపోర్టిస్తే వాళ్లకి లాభం జరిగే ఆస్కారముందో అలాంటి వాటిని ఈ ప్రభుత్వం గుర్తిస్తుంది. అలాంటి వాటికి మద్దతిస్తుంది. అలాంటి పనులకు నిధులు కూడా కేటాయించడంలో కూడా ఎటువంటి ఆటంకం ఉండదని సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను. బీసీ స్టడి సర్కిల్స్ డిఫంక్ట్ అయ్యాయి. వాటిని రక్షించుకోవాల్సి ఉంది. ఇంజనీరింగ్, MBA, MCA, Mcom. మొదలైన కోర్సులు చదువుకుంటున్న విద్యార్థులకు గత ప్రభుత్వంలో రావాల్సి ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిల మొత్తాలను కూడా ఈ ప్రభుత్వమే చెల్లించింది. ఈ సంవత్సరానికి ఆ స్కీమును స్ట్రీమ్‌లైన్ చేసుకుని ఈ వర్గాలకు ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా చేసుకుంటామని చెబుతున్నాను. 70-80శాతం బీసీలు వ్యవసాయం రంగంలో ఉన్నందున వీరందరికి కూడా "మిషన్ కాకతీయ", "గ్రీన్ హౌస్ కల్టివేషన్", "డ్రిప్ ఇరిగేషన్" పథకాల ద్వారా లాభం జరిగే అవకాశం ఉంది. ఏరికోరి బీసీల్లోని ప్రతి కులానికి కూడా కొంత డబ్బులు కేటాయించా. ఇంకా ఆ వర్గాల కోసం ఖర్చువుతుంది, ఏదైనా కార్యక్రమం కావాలన్నప్పుడు వాటికి కూడా ఇబ్బంది లేకుండా ఉండే పద్ధతిలో ఉండటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. మైనారిటీల వెల్ఫేర్ విషయంలో...........

డా.కె.లక్ష్మణ్: అధ్యక్షా, 80 శాతం అణగారిన వర్గాల ప్రజలు రాష్ట్రంలో ఉన్నారని మంత్రి గారు చెబుతున్నారు. ఇది బలహీన వర్గాల రాష్ట్రమని ముఖ్యమంత్రి గారు కూడా పదేపదే చెబుతున్నారు. మనందరం కలిసి ఉద్యమించి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని ఏర్పాటు చేసుకున్నాము. సమైక్య రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల జనాభ పరంగా మంత్రిత్వ శాఖలన్ని నిధులను కేటాయించడంలేదనీ, వాటిని విధిగా ఖర్చు పెట్టడం లేదని మనందరం పోరాడి ఒక చట్టాన్ని చేసుకున్నాము. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత కూడా రాజ్యాంగ హోదా ఉన్నటువంటి ఆ చట్టాన్ని గౌరవించకుండా, అమలుచేయకుండా... చట్టాన్ని అమలుపరచడానికి సమయం, కాలపరిమిత అవసరం లేదు. చిత్తశుద్ధి ఉన్నట్లయితే ఈ పథకానికి గతంలో వలె శాఖల వారిగా ఈ బడ్జెట్‌లో నిధుల కేటాయింపు ఎందుకు జరుగుతున్నది. మాకున్న సమాచారం ప్రకారం మాట్లాడుతున్నాను. అవసరమయితే you should correct us. గతంలో కూడా ఎస్సీ సబ్‌ప్లాన్‌కు

రూ.7500 కోట్ల పైచిలుకు నిధులు కేటాయిస్తే విడుదల చేసింది రెండు వేల కోట్లు మాత్రమే.

మిస్టర్ స్పీకర్: మంత్రి గారి సమాధానంలో రాని విషయాలను మీరు క్లారిఫికేషన్‌లో అడగండి.

డా.కె.లక్ష్మణ్: వారికి ఐడియా రావాలి. వారు సబ్‌ప్లాన్ గురించే మిస్ అయ్యారు. ఖర్చు పెట్టింది రూ.వెయ్యి కోట్లు మాత్రమే. అంటే పెట్టిన డబ్బులో కేవలం 15శాతం కూడా కాదు. ఎస్టీకి సంబంధించింది కూడ 11 శాతం మాత్రమే. మన ప్రభుత్వం యొక్క ఆలోచన విధానం ఏమిటి మన ప్రభుత్వం రాజ్యాంగం హోదా కలిగిన చట్టాన్ని గౌరవిస్తుందా లేదా చట్టాన్ని గౌరవించి దీని కొరకు ప్రత్యేకమైన నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేసి దానికి బాధ్యతనిచ్చి ప్రత్యేక ఆర్థిక కార్యదర్శిని ఏర్పాటు చేసి ఆ నోడల్ ఏజెన్సీ ద్వారా నిధులు ఖర్చు పెట్టుకోవాలనేది చట్టంలో ఉంది. ప్రభుత్వం ఈ విషయాన్ని ఎందుకు విస్మరిస్తున్నదనే విషయాన్ని స్పష్టంగా చెప్పాలి. బీసీల గురించి ప్రణాళికలను రూపొందిస్తున్నామని, ఒక స్పష్టత రావాలని మీరు పదేపదే చెబుతున్నారు. మీకంటు ఒక బీసీ ప్రణాళిక ఏదైనా ఉన్నదా .......

(అంతరాయం)

శ్రీ టి. హరీశ్ రావు: అధ్యక్షా, ఇప్పటికే సమయం మధ్యాహ్నం 12.45గంటలు అవుతోంది. మధ్య, మధ్యలో ఈ విధంగా డిస్టర్బ్ చేయడం కరెక్టు కాదు. మీరు ప్రతిపార్టీకి కూడా క్లారిఫికేషన్స్‌కు సమయం ఇస్తారు. వారిని ఆ సమయంలో అడగమనండి. మంత్రిగారి ప్రసంగం పూర్తయ్యేదాక మధ్యమధ్యలో డిస్టర్బ్ చేయవద్దని, ఈ విషయలో సహకరించాలని మీ ద్వారా సభ్యులను కోరుతున్నాను.

డా.కె.లక్ష్మణ్: నా స్పీచ్‌లో ఆ విషయాలను స్పష్టంగా చెప్పడం జరిగింది. మంత్రి గారు ఆ విషయాలను దాటవేసే ప్రయత్నం చేస్తు న్నారు

12.45 మ. శ్రీ ఈటల రాజేందర్: లచ్చన్నా, గౌరవ ముఖ్యమంత్రిగారికి నేనంటే ఎంత విశ్వాసముంటే నన్ను ఆర్థిక శాఖా మంత్రిని చేశారు. నాకిచ్చారంటేనే అర్థం కావాలి. వాస్తవాలు చెప్పాలి. 2014-15లో బడ్జెట్ పెట్టినప్పుడు ప్రతి అక్షరంలో, ప్రతి అంకెలో మా ముఖ్యమంత్రిగారి ఎడిట్ ఉంది. మీరు చెప్పిన అంశాలన్నీ మాకు చర్చకు వచ్చాయి. ఈ సంవత్సరం మా ముఖ్యమంత్రిగారు రెండు రోజులు కూర్చుని బ్రాడ్ స్కెచ్‌వేశారు. అంటే వారి ఆలోచనకు అనుగుణంగా మేము బడ్జెట్ రూపకల్పన చేశాము. వివరాలు దాటవేసే వాళ్లమైతే అలా చేయము. ఎస్‌సి, ఎస్‌టిల కోసం ఎంత కేటాయించామో దానిని నోడల్ ఏజెన్సీలో పెట్టుకున్నా, ఇంకో రూపం పెట్టుకున్నా, వాటిని డైవర్ట్ చేసే ప్రయత్నం తెలంగాణ ప్రభుత్వం చేయదు. ఇంకో రూపాయి ఎక్కువే ఖర్చు పెడుతుంది తప్ప అలా చేయదు. మా మీద విశ్వాసం ఉంచండి. ఈ సభలో ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారు. బిఏసి మీటింగులో అవసరమైతే సభ ఇంకో మూడు రోజులు పొడిగించమని చెప్పలేదా? మీ సూచనలు ఇవ్వండి. బిసిల విషయంలో ఒక్క మెట్టుకూడా ఎక్కలేదు, వీళ్లకు లాభం జరగలేదు , బ్రతుకులు దీనంగా ఉన్నాయని కాదు, మాట్లాడుకుందామని చెప్పండి, ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉంది, పరిష్కారానికి సిద్ధంగా ఉంది. ప్రభుత్వం ఆ వర్గాలకు న్యాయం చేయడానికి సిద్ధంగా ఉంది. మమ్ములను శంకించకండి. తెలంగాణ ప్రభుత్వానికి రాజకీయాలు చేసే ఆలోచన కాని రాజకీయం అనగానే ప్రజలకు ఇబ్బంది పట్టే పద్ధతి కాకుండా ....................

( అంతరాయం)

అందుకే ఎస్‌సి డెవలప్‌మెంట్‌కు పూర్తిగా రూ.889.34 కోట్లు సెపరేట్‌గా కేటాయించుకున్నాము. మీరు బడ్జెట్ చూస్తారు. ఒకసారి ఆ మొత్తం డబ్బులంతా కూడా పూల్ చేసుకున్న తరువాత దేని కోసం ఖర్చు పెట్టుకుంటామంటే దానికి ఇస్తాము. ఎస్‌టిలకు కూడా అలాగే ఇస్తాము. అందులో అనుమానం లేదు.

మైనారిటీ వెల్ఫేర్ విషయంలో నాకు తెలిసి, దేశంలో కాని, ఏ రాష్ట్రంలో కాని ఎన్నడు కూడా ఆ వర్గాలను గుర్తు పెట్టుకొని సాయం చేసిన సందర్భాలు, ఆదరించిన సందర్భాలు లేవు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఎంత మార్పు వచ్చిందో వారిని అడిగితేనే తెలుస్తుంది. ఈ రోజు మొట్టమొదటిసారిగా వీరి అభివృద్ధి కోసం రూ.53 వేల కోట్లు పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. ఎస్‌సి, ఎస్‌టిలకు విదేశాలకు వెళ్లడానికి డబ్బులు ఎలా అయితే ఇస్తున్నామో మా మైనారిటీ పిల్లలకు కూడా సాయం చేయాలని సభ్యులు కోరగా, రూ.25 కోట్లను దాని కోసం కేటాయించిన చరిత్ర మాకే ఉంది. అలాగే రూ. 1100కోట్లు పై చిలుకు ఎస్‌సిలకోసం, ఎస్‌టిలకోసం ఎలా అయితే ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్స్ ఇస్తున్నారో మా మైనారిటీ పిల్లలకు కూడా ఇవ్వాలని అక్బరుద్దీన్‌గారు అడిగారు. మా ముఖ్యమంత్రిగారు ఆ విషయంలో తప్పకుండా స్పందిస్తారని తెలియ చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు. నేను హైదరాబాదులో ఒక

బస్తీకివెళ్లాను. నారాయణరావు జోపిడి అనే ఒక బస్తీ హైదరాబాదులో ఉన్నామనే పద్ధతిలో కాకుండా చాలా దీనమైన, కడు పేదరికంలో ఉన్నారు. అక్కడ ఒకసమస్య నాకు చెప్పారు. మాకు కావలసిన పనులు ఇవి మాత్రమే చెప్పారు. అక్కడికి వెళ్లి ముఖ్యమంత్రిగారికి ఆ విషయం చెబితే వారికి నీవు ఏమి మాట ఇచ్చావో తెలియదు కాని నెక్స్ట్ టైమ్ వారు అడిగిన పని చేయాలని అన్నారు. మీరు పేద వాళ్లకు సంబంధించిన పనుల పరిష్కారం విషయంలో జీఓలకు, చట్టాలకు సంబంధం లేదు. మానవీయ కోణం మాత్రమే ఉంటుంది. అది మరచి పోవద్దు. ఈ ప్రభుత్వం అంత బ్రాడ్‌గా ఉంటుంది.

అధ్యక్షా, ఎస్‌టి పిల్లల కోసం ఏవైతే రెసిడెన్షియల్ పాఠశాలలున్నాయో అదే విధంగా మా మైనారిటీ పిల్లలకు విద్యను అందించాలని అక్బర్ గారు కోరారు. మొదటిసారిగా ముఖ్యమంత్రిగారు వారి అనుభవాలను దగ్గర నుండి చూశారు. కాబట్టి కరీంనగర్‌లో వారి ఎమ్‌పి లార్డ్స్ నిధులతో దాదాపు రూ.1 కోటి వెచ్చించి హాస్టల్సు పెట్టిన చరిత్ర కేసీఆర్‌గారికే దక్కుతుంది. మైనారిటీ పిల్లలు చదువుకోవడానికి రెసిడెన్షియల్ స్కూల్సు విషయంలో ముఖ్యమంత్రిగారు పాజిటివ్‌గా ఉంటారని విశ్వాసం ఉంది.

షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి పథకాలు ఎలా అమలు చేస్తారని అడిగారు. ఈ రోజు కొంత ఆలస్యమైనప్పటికి కూడా కొంత గందరగోళం జరిగినప్పటికి, ఏ రాజకీయ పార్టీతో, నాయకులతో సంబంధం లేకుండా పెండ్లికంటే ముందే ఖచ్చితంగా రూ.51 వేలు చెక్కు రూపంలోవారి అకౌంటులోవేసిన చరిత్ర పారదర్శకంగా ఇచ్చిన చరిత్ర తెలంగాణ ప్రభుత్వానికి మాత్రమే దక్కింది. ఇంకా చిన్నచిన్న సమస్యలు ఉంటే అటువంటి వాటిని సవరించుకునే ప్రయత్నం చేస్తామని సభ ద్వారా తెలియ చేస్తున్నాను.

వెల్ఫేర్‌లో చివరి అంశం ఏమిటంటే, సన్నబియ్యం ఆసరా పెన్షన్లు, అంగన్‌వాడీలు . నిన్న ఒక గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఆ పథకాలకు సంబంధించి బియ్యానికి రూ.2200కోట్లు మాత్రమే కేటాయించారని, వాటి అమలు ఎలా సాధ్యమవుతుందని అన్నారు. నెంబర్ ఆఫ్ కార్డ్స్ తగ్గిస్తారా లేక బియ్యం తగ్గిస్తారా అని అడిగారు. ఇటువంటి చోట కూడా విమర్శ చేస్తే ఎంత బాధగా ఉంటుందో ఒకసారి ఆలోచన చేయండి. మేము గతంలో గ్రామాలలో రూ.60వేల ఆదాయ పరిమితి ఉంటే దానిని రూ.1.50 లక్షలకు పెంచిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే. అర్బన్ ఏరియాలలో రూ.75వేల ఆదాయం ఉంటే రూ.2 లక్షలకు పెంచింది ఏ ప్రభుత్వం అధ్యక్షా? మా ప్రభుత్వమే కదా.

గ్రామీణ ప్రాంతాలలో తరి పొలం రెండున్నర ఎకరాలుంటే మూడు ఎకరాలు పెంచింది మేమే కదా. గ్రామీణ ప్రాంతాలలో 5 ఎకరాల కుష్కి పొలం ఉంటే ఏడున్నర ఎకరాలకు పెంచింది మేమే కదా. ఒకవేళ ఇవ్వన్నీ ఉన్నప్పటికీ వారికి భూమి ఉండవచ్చు కాక, ఆదాయం ఉండవచ్చు కాక, ఇల్లు ఉండవచ్చు కాక ఒక ఎమ్ఆర్ఓ కనుక ఈ కుటుంబానికి బియ్యం కార్డు ఇవ్వాలని అభిప్రాయపడితే బియ్యం ఇచ్చే పరిస్థితిని జీఓలో కల్పించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కింది. దయచేసి ఈ స్కీమ్ విషయంలో అనుమానపడవలసిన అవసరం లేదు. అవసరమైతే రూ.200 కోట్లు కావాలంటే ఒక స్కీమ్ అమలు చేసేటప్పుడు అవరోధంగా ఉంటే దానిని సవరించుకునే ప్రయత్నం చేస్తాము డబ్బులు కావాలంటే తెచ్చుకునే ప్రయత్నం చేస్తాము తప్పు మధ్యలో ఆగే ప్రయత్నం ఉత్పన్నం కాదు. కార్డు పోతాయనే అపోహ తప్పు అనే మాట తమ ద్వారా చెప్పదలచుకున్నాను.

సన్నబియ్యం స్కీమ్‌కి సంబంధించి అందరికీ సరిపోయే బియ్యం ఎక్కడి నుండి తెస్తారని అన్నారు. బిపిటి బియ్యం బ్లాక్ మార్కెట్‌కు వెళుతోందని. ఈ పథకం సాధ్యం కాదని చాలామంది మాట్లాడారు. సభలోనేను గర్వంగా చెబుతున్నాను. ఏ ఒక్క స్కూలులో కానీ, ఏ ఒక్క హాస్టల్‌లో కానీ సన్న బియ్యం పెట్టడం లేదని చెబితే ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది. నూటికి నూరు శాతం అన్ని హాస్టల్సులో, స్కూల్సులో ఈ రోజు సన్న బియ్యం పెట్టిన ఘనత మాది. ఆనాటి లెక్క దొడ్డు బియ్యం కాదు, ఉడికీ ఉడని అన్నంకాదు, ముక్క బియ్యం కాదు సన్న బియ్యాన్ని పెట్టిన చరిత్ర తెలంగాణ ప్రభుత్వానికి మాత్రమే దక్కింది. గతంలో అన్నం పెడితే పక్కకు తీసుకువెళ్లి పడేసే వారు, ఈ రోజు వండిన అన్నం ఒక గ్రాము కూడా వేస్ట్ అవడం లేదు. టీచర్సు కూడా పిల్లలతో సహా అన్నం తినేటువంటి పరిస్థితి వచ్చిందని గర్వపడుతున్నాము. ఈ రోజు ఎక్కడైనా పిల్లలకు సరిపోకపోతే మాకు తెలపండి. మేము వారికి సరిపడా బియ్యం సప్లై చేయిస్తాం. వారు తిన్నంత పెట్టమని మౌఖిక ఆదేశాలు గవర్నమెంట్ ఇచ్చింది. ఇంకెక్కడైనా స్కూల్సులో రేషన్ ఇబ్బంది ఉంటే చెప్పండి మరింత రేషన్ ఇప్పించే ప్రయత్నం చేస్తామని చెప్పాము. ఈ రోజు గర్వంగా ప్రకటిస్తున్నాము. బియ్యం విషయంలో కేంద్రం లెవీ ఎత్తి వేసినప్పటికి

కూడా, మొన్న బియ్యం ఇవ్వడానికి కేంద్రానికి దరఖాస్తు పెట్టుకుంటే, రిజెక్ట్ చేసినప్పటికీ వచ్చే సంవత్సరం మొత్తానికి బియ్యం ఆరు కేజీల చొప్పున 2.8 కోట్ల మందికి బియ్యం సమకూర్చుకున్నామని సభద్వారా తెలియ చేస్తున్నాము.

అదే విధంగా 2016 సంవత్సరం మొత్తానికి కూడా సరి పడా సన్న బియ్యం సమకూర్చుకున్నాము. ఎక్కడా ఇబ్బంది లేదు.

ఆసరా పెన్షన్సుకు సంబంధించి ఎంత విమర్శ చేశారు. తొందరపడకండని ఆరోజు చెప్పాము. కొన్ని కొన్ని బాలారిష్టాలుంటాయి అర్థం చేసుకునే ప్రయత్నం చేయమని చెప్పాము. నమ్మలేదు. కేసిఆర్‌గారి కుటుంబ సమగ్ర సర్వే చేసిన రోజే నీ కార్డు తీసేస్తామని ఒకరు, పెన్షన్సు పోతాయని మరొకరు రకరకాలుగా మాట్లాడారు. గత ప్రభుత్వం 29 లక్షల మందికి పెన్షన్సు ఇస్తే, ఈ రోజు బీడి కార్మికులను కలుపుకుంటే 33,15000 మందికి పెన్షన్సు వస్తున్నాయని సభాముఖంగా తెలియ చేస్తున్నాను. దాదాపు రూ. 4000 ల కోట్ల పై చిలుకు ఎవరికి ఇచ్చారు? ఒకసారి ఆలోచన చేయండి. వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఎలా తెస్తుందో, ఎక్కడి నుండి తెస్తుందో , ఏమి చేస్తుందో పక్కకు పెడితే రూ.4000 కోట్లు పై చిలుకు ఏమి చేశారు? ఆనాడు క్లారిటీ లేదు ఇప్పుడైనా సంఖ్య చెప్పిన తరువాత గ్రామాలలో ఇచ్చిన తరువాత కూడా దీనిని అభినందించే ప్రయత్నం చేయకపోతే ఏమనాలి? ఇంకా మా సభ్యులు చెప్పినట్టుగా భర్తను వదలి పెట్టిన కేసుల విషయంలో పెండ్లి కాకుండా ఉన్న మహిళలకు ఇంకా ఎక్కడైనా కొంత సర్టిఫికెట్సు రాని వాళ్లున్నా, గత ప్రభుత్వాల్లాగా మేము, మార్చి 15 నాటికి అయిపోతుందని, మొత్తం మూసి వేశామని, కంప్యూటర్సుకు లాక్‌వేసే ఆలోచన లేదు. మా ముఖ్యమంత్రిగారు వరంగల్‌లో మీటింగ్‌కు వెళ్లినప్పుడు చివరి మనిషి వరకు పెన్షన్సు ఇస్తాము, దాని విధి విధానాలు రూపొందించుకున్నామని చెప్పారు. వాటిని కూడా పరిశీలించుకొని అలాంటి పేదలుంటే ఇచ్చే ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాము. 33,15,000 మందిలో అక్రమార్కులు తీసుకున్నారని అంటున్నారు, ఎవరైనా అటువంటి అక్రమాలకు పాల్పడితే మా దృష్టికి తీసుకురండి, తప్పకుండా అటువంటి పెన్షన్సును, లేని వారికి ఇచ్చే ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

ఈ రోజు అంగన్‌వాడీ సెంటర్సు ఎందుకు పెట్టామో అందరికీ తెలుసు. 67 సంవత్సరాలు పైబడిన వారికి, తరువాత ఇప్పటికీ మహిళలకు 60 శాతం పైబడి రక్తహీనతతో ఉన్నారని రిపోర్ట్సున్నాయి. ఐఎమ్ఆర్, ఎమ్ఎమ్ఆర్‌లాంటి పారా మీటర్సులో కొంత వెనుకబడి ఉన్నామని తెలుసు. కేంద్ర ప్రభుత్వం ఆనాడు మహిళలకు గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు, ఎదిగే పిల్లలకు మంచి పోషకాహారం ఇవ్వాలనే కాన్సెప్ట్‌తో రూపొందించారు. దీనిలో పోయిన బడ్జెట్‌లో కేంద్రం రూ.17వేల కోట్ల పై చిలుకు కేంద్రం నిధులు కేటాయిస్తే, దురదృష్టం కారణంగా రూ.8వేల కోట్లు మాత్రమే శాంక్షన్ చేశారు. కాని గౌరవ ముఖ్యమంత్రిగారు బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఈ విషయమై మీటింగ్ పెట్టుకొని మహిళలకు నెలకు ఏవైతే 16 గుడ్లు ఇస్తున్నామో, వాటి స్థానంలో 30 గుడ్లు ఇవ్వాలని, పిల్లలకు 8 గుడ్లు ఇచ్చేచోట 16 గుడ్లు ఇవ్వాలని, 16 గుడ్లు ఇచ్చే పిల్లలకు 30 గుడ్లు ఇవ్వాలని అన్నారు. కొన్ని వందల కోట్ల రూపాయల ఆర్థిక భారం పడ్డప్పటికి, కేంద్ర ఈ నిధులు తగ్గించినప్పటికీ కూడా ఆ స్కీమ్‌ను యధాతధంగా కొనసాగిస్తున్నాము.

1.00 ప.

గతంలో ప్రభుత్వాలు 19 వేల సెంటర్లకు మాత్రమే ఆ సౌకర్యాన్ని కల్పించింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత తెలంగాణలో ఉన్నటువంటి 35 వేల సెంటర్లకు, గతంలో ప్రకటించిన విధంగా ఆ సౌకర్యాన్ని అందజేస్తామని మనవి చేస్తున్నాను. గతంలో అంగన్‌వాడీ వర్కర్లకు రూ.4200/ జీతం ఉండేది, ఆయాలకు రూ. 2200/ జీతం ఉండేది. ఏ కార్యక్రమమైనా అంగన్‌వాడీ టీచర్ల చేతే చేయించేవారు. వారు జీతం పెంచమని అంటే, గతంలో ఇందిరాపార్క్ వద్ద వారిని గుర్రాలతో తొక్కించారు. వారు ఉద్యమాలు, ధర్నాలు చేయకుండానే, మానవతా కోణంలో ఆలోచించి, 75 వేల పైచిలుకు మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు జీతాలను పెంచడం జరిగింది. రూ. 400 కోట్లు అదనపు భారం పడినప్పటికీ, అంగన్‌వాడీ టీచర్ల జీతాన్ని రూ.7000/, ఆయాల జీతాన్ని రూ.4500/ పెంచిన ఘనత ఎవరిది? ఇది పేదల కోసం కాదా, పేదల సంక్షేమం కోసం కాదా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, విద్య గురించి చెప్పాలి. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ పని చెయ్యాలని గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన. ఇంజనీర్స్ బిల్డ్ ద నేషన్, బిల్డ్ ద సొసైటీ. చిన్నప్పుడు బడిలో బాగా చదువుకునేటువంటి పిల్లలను, పెద్దయ్యాక ఏమవుతావు అని అడిగితే, నేను ఇంజనీరును అవుతా, నేను డాక్టరును అవుతా

అని చెప్పేవారు. అది ఆ చదువు యొక్క గొప్పతనం అధ్యక్షా, కానీ ఈరోజు ఇంజనీర్లు అయిన వాళ్లు ఎక్కడ పని పనిచేస్తున్నారో నేను చెప్పాల్సిన అవసరం లేదు. మా ప్రభుత్వ భావన ఏంటి, ఇంజనీరు, ఇంజనీరింగ్ పని మాత్రమే చేయాలి, ఎం.బి.ఏ. వాళ్ళు ఎం.బి.ఎ నౌకరీని మాత్రమే చేయాలి. ఇక్కడ చాలా బాధాకరమైన అంశం ఏమిటంటే, గ్రామీణ ప్రాంతాలలో తల్లితండ్రులు, నా కొడుకుకు ఏ దుఃఖం రావద్దు అని ఉపవాసం ఉంది. కాయ కష్టం చేసి చదివిస్తారు అధ్యక్షా, తమ సమస్యలు తమ పిల్లలకు వారసత్వంగా రావద్దని భావిస్తారు. వేలాది రూపాయలు ఖర్చు పెట్టి చదివిస్తారు. మరీ ఈరోజు ఆ చదువుకున్న పిల్లాలే కళ్లముందు చెట్టంత ఎత్తు ఎదిగి, ఉద్యోగం రాకపోతే ఆ తల్లి ఏమంటుందో తెలుసా అధ్యక్షా, చదువు కోకపోతే అయిన బాగుండేది బిడ్డా నాతో పార పట్టుకొని ఉపాధి హామి పథకంలో రోజుకు రూ. 200 అయినా సంపాదించేవాడివి కదా, అటు ఉద్యోగానికి పనికిరాకుండా, ఇటు పనికి రాకుండా ఎటూకాని బిడ్డవు అయ్యావని బాధపడుతున్నారు. ఏ తల్లి అయితే తన కొడుకు దుఃఖం పోతుందనే భావనతో చదివించిందో, అలాంటి తల్లికి కన్నీళ్ళు మిగల్చ వద్దు. ఆ తల్లికి చదువు మీద విరక్తి కలుగవద్దు, ఆ తల్లికి నా బిడ్డ చదువుకుంటే గొప్పవాడు అవుతాడని, చదువులో భరోసా రావాలి, విశ్వాసం రావాలి. చదువుకుంటే ప్రభుత్వ ఉద్యోగమే కాదు, ప్రయివేటు ఉద్యోగాలు కూడా చేయవచ్చు. 95 ఉద్యోగాలు ప్రయివేటు శాఖలలోనే ఉన్నాయి.. అందుకనే తెలంగాణ ప్రభుత్వం ఏమంటుందంటే, కాలేజీలు పట్టగొడుగుల్లా పుట్టడం కాదు, అవి నాణ్యతతో ఉండాలని భావిస్తుంది. ఇందులో పైసలకు కక్కుర్తి పడే ఆలోచనే లేదు. గతానికి ఇప్పటికీ తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ చదవించాలి. ఈ స్కీము వచ్చిన తరువాత అనేక పేద పిల్లలు చదువుకుంటారనే భావనతో, దాంట్లో నాణ్యతను మెరుగు పరచాలని భావిస్తున్నాము. ఒకే ప్రొఫెసరు 9 కాలేజీలలో పనిచేస్తున్నాడు, ఇది వాస్తవం కాదా? ఈరోజు ఫ్యాకల్టీ లేరు. అదే కాలేజీలో చదువుకున్న బిటెక్ విద్యార్థి, అందులో మళ్ళీ చదువు చెప్పే పరిస్థితి వస్తే ఎలా ఉంటుంది. కాలేజీలను మూసివేసే ఇంటెన్షను మాకు లేదు. వారందరూ తెలంగాణ ఉద్యమంలో ఉన్నారు. అధ్యక్షా, తెలంగాణ వస్తే బతుకు బాగుపడుతుంది, చదువు బాగు పడుతుంది, కళాశాల బాగుపడుతుంది అనే భావనలో ఉన్నాము తప్ప ఎక్కడా కూడా మేము డబ్బులకు కక్కుర్తి, పడి కాలేజీలను మూసివేస్తున్నామనే భావన తప్పు. ఈ తెలంగాణ ప్రభుత్వానికి అలాంటి ఆలోచన లేదు. ఫ్యాకల్టీ మంచివారిని పెట్టుకోవాలి. ఇన్ఫ్రాస్ట్రక్చరు బాగా క్రియేట్ చేయాలి. గతంలో ఇంజనీరు అంటే ఎక్కడ ఉన్నా బ్రతక గలిగేటువంటి ధైర్యం, స్థైర్యం ఉండేది, వారు విజ్ఞానవంతులు అనేటువంటి భావన కల్పించాము. కాబట్టి ఆ కల్పనలో భాగంగానే ఈరోజు స్ట్రీమ్‌లైన్ చేసే ప్రయత్నం చేస్తున్నాము. ఆ కల్పనలో భాగమే మా ఈ ప్రయత్నం తప్ప ఇంకోకటికాదు. గవర్నమెంటు స్కూళ్ళలో పనిచేసే టీచర్లు క్వాలిటీ ఉన్న టీచర్లుగా మేము భావిస్తున్నాము. వాళ్లు కాంపిటేటివ్ పరీక్షలు రాసి మాత్రమే సెలక్టు అవుతారు. ఈ ఉద్యోగం రాని వాఁరు మాత్రమే ప్రయివేటు స్కూళ్ళకు వెళతారు. అంత క్వాలిటీ టీచర్లను పెట్టుకొని, దానికి ఇన్ఫ్రాస్ట్రక్చరు ప్రొవైడ్ చేసి, గొప్పగా ముందుకు తీసుకుపోవాల్సింది పోయి దానిని మొత్తం నిర్వీర్యం చేశాము. ఆనాడు అబ్దుల్ కలామ్ గాజారు రాష్ట్రపతిగా ఉన్న కాలంలో, ఈ సభకు వచ్చినప్పుడు, ఇదే సభలో ఒక ప్రశ్న అడిగాము, 2004వ నేను కొత్తగా గెలిచాను. అబ్దుల్ కలామ్‌గారు, ఈ దేశాన్ని పట్టి పీడిస్తున్న కుల తత్వం, మత తత్వం, ఆశ్రిత పక్షపాతం, లంచగొండి తనం ఇవన్నీ ఎల పోవాలి అని చిట్టీ రాసి పంపించాము. దానికి వారు పంపించిన సమాధానం అధ్యక్షా, నేను ఉపన్యాసం ఇస్తారేమో అను కున్నాను కానీ వారు all those things eradicated through an elementary teacher, a parent can do అని చెప్పారు. అంటే, ఈ దేశ భవిష్యత్తుని మార్చగలిగే సత్తా ఇద్దరి చేతుల్లోనే ఉంది. అందులో ఒకరు విద్యాబుద్దులు నేర్పే పంతులు అయితే ఇంకొకరు కనిపెంచిన అమ్మానాన్నలు అని అధ్యక్షా, ఈ రోజు విద్యకు అంత ప్రాముఖ్యత ఉంది. సంక్షేమమే మా ప్రధానమైన ఎజెండా కావచ్చు గాక కానీ సంక్షేమం మాత్రమే సకల సమస్యలకు పరిష్కారం కాదు. ఈరోజు ఉన్న పరిస్థితులలో సంక్షమం కావాలి. కానీ అల్టిమేట్‌గా ఒక వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే ఒకు వ్యవస్థ ముందుకు పోవాలంటే తన కాళ్ళ మీద నిలబడి బతకగలిగేటువంటిధైర్యాన్ని, విజ్ఞానాన్ని అందించడమే ఎజెండాగా ఉండాలి. అందుకనే తెలంగాణ ప్రభుత్వం ఈరోజు సంక్షేమానికి పెద్దపీట వేసినప్పటికీ కూడా అంతిమంగా అన్ని వర్గాలలో ఉన్న ప్రజల విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దే ప్రణాళికలు

రూపొందించాలనే సంకల్పంలో భాగంగానే కే.జి. టు పీ.జి. అనే సంకల్పాన్ని మేము చేస్తున్నాము. ఈరోజు మా డిప్యూటీ సి. ఎం. గారు చెప్పే ఉంటారు. ఈ సంవత్సరానికి కొంత ప్రయత్నం చేస్తాము. మా దగ్గర ఉన్న టీచర్లకు అవసరమైతే ఆరునెలలు ఇంగ్లీషు ట్రైనింగు ఇస్తాము, భాష అనేది చదువుకుంటే రాద, భాష అనేది ప్రాక్టీసుతో వచ్చే ఆస్కారం ఉంటుంది. ఇంగ్లీషు మీడియం వారికి కూడా చెప్పే విధంగా ట్రైయినింగు ఇస్తాము దానికి అనుగుణంగా రూపకల్పన చేసుకుంటాము. తప్పకుండా ఏ.జి. టు పీ.జి. కి సంబంధించి, మేము ఎన్నికలలో ఏ విధంగా అయితే వాగ్దానము చేశామో, డబ్బులతో సంబంధం లేకుండా విద్యను ప్రభుత్వమే పేద పిల్లలకి అందించాలనే సంకల్పం ఉద్దేశ ఉందో నూటికినూరు శాతం అమలు చేసి తీరుతాము.

(గౌరవ ఉపసభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

అల్లోపైద్యం – దీనిని కూడా ప్రైవేటు పరం చేశారు. ఈరోజు డాక్టర్లుకు కొదవలేదు. ఇన్ఫ్రాస్ట్రక్చర్‌కి కొదవ లేదు. కానీ అవన్నీ కూడా డీఫంక్టు అయిపోయాయి. దీనిని ఎట్ల నిర్మాణం చేసుకోవాలి. ఆరోగ్యశ్రీ మంచిదే కావచ్చు, సి .ఎం. రిలీఫ్ ఫండ్ మంచిదే కావచ్చు, మొట్టమొదటగా రోగం వచ్చినప్పుడు, వెంటనే డాక్టరు దగ్గరకి వెళ్లి రోగ నిర్ధారణ తొందరగా జరిగితేనే అది నయం అయ్యేటువంటి ఆస్కారం ఉంటుంది. క్రానిక్‌గా ఉండే ఆస్కారం లేకుండా ఉంటుంది. కానీ మనం ఏమి చేస్తున్నాము. గ్రామాలలో ఆర్. ఎం. పి. డాక్టర్లు, సి. ఎం.పి. డాక్టర్లు ఒక్కొక్క రోగానికి ఎక్కువ మోతాదులో మందులు ఇంజక్షన్లు ఇచ్చి అవి ముదిరిపోయిన తరువాత రోగులు ప్రయివేటు ఆసుపత్రులకు వస్తే, ఆ ఆసుపత్రుల వారు ఏమి చేస్తారు? రెండు లక్షలు, మూడు లక్షలు డిపాజిట్ చేయండి అలా చేస్తేనే మీకు వైద్యం ఇస్తాము అనేటువంటి పరిస్థితి ఉంది. పుస్తెలు అమ్మి బ్రతికించండి అని ఆ తల్లి పడే వేదనను చూస్తుంటే ఎంత బాధగా ఉంటుందో అధ్యక్షా, అందుకనే తెలంగాణ ప్రభుత్వం వీటన్నిటికీ, ప్రయివేటు ఆసుపత్రులు, ఆరోగ్యశ్రీలు, సి. ఎం. రిలీఫ్ ఫండులు మాత్రమే పరిష్కారం కాదని, తెలంగాణ పల్లెల నుంచి మొదలు పెట్టుకొని తెలంగాణ జిల్లాల వరకు గొప్పగా వైద్యాన్ని తీసుకురావాలని ప్రయత్నం చేస్తుంది. అందుకనే ఈరోజు పీ.హెచ్.సి.లకు ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ప్రొవైడు చేయడం, డాక్టర్ల ఖాళీలను భర్తీచేయడం మా బాధ్యత. రెండవది మండల కేంద్రాలలో ఆరుపడక గదులు ఉన్న ఆసుపత్రులన్నిటినీ 30 పడకల ఆసుపత్రులకు అప్‌గ్రేడ్ చేయాలని మా ప్రయత్నం. అంతేకాదు అధ్యక్షా, ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో నిమ్స్ స్థాయికి తగ్గకుండా ఉండే విధంగా, అంటే పేద ప్రజలు ఆసుపత్రులకు రాగానే నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులు గుర్తు వచ్చే పద్ధతులలో కాకుండా పేద ప్రజలలో విశ్వాసం కలిగించే పద్ధతులలో ఆ ఆసుపత్రుల కోసం నిధులు కేటాయించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను అధ్యక్షా. అంతేకాదు ఎన్నడూ పట్టించుకోని కోటి, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు మొదటిసారిగా రూ. 500 కోట్లు పైచిలుకు కేటాయించుకున్న ఘనత కూడా తెలంగాణ ప్రభుత్వానిదే. ఎప్పుడైనా ప్రభుత్వం అయినా ఇన్ని నిధులు ఈ ఆసుపత్రుల పేరున కేటాయించిన సందర్భాలు ఉన్నాయా, ప్రజలను కాపాడుకోవడానికి మాకు వచ్చిన సంకల్పం ఇది. పేద వర్గాలను ఆదుకోవడానికి మేము ఈ ప్రయత్నం చేస్తున్నాము. ఇక రోడ్లు విషయం – రాష్ట్రానికి ఆదాయాలు రావాలి. ఆదాయాలు రావాలంటే తప్పకుండా డివలప్‌మెంట్ రావాలి. డివలప్‌మెంట్ కావాలంటే అన్ని ఇన్ఫ్రాస్ట్రక్చర్లు బ్రహ్మాండంగా ఉండాలి. నాకు తెలిసి నేను తప్పు చెప్పలేదు అనుకుంటున్నాను. పంచాయితీరాజ్ శాఖకు సమైక్య రాష్ట్రంలో ఉన్నవాడు ఐదు సంవత్సరాల కాలంలో ఎంత డబ్బు అయితే జీ.ఓ.ల రూపంలో ఇచ్చారో, ఒక్క తెలంగాణ రాష్ట్రంలో పది జిల్లాలకు ఒక్క సంవత్సరంలో అన్ని జీ. ఓ.లు ఇచ్చిన మాట వాస్తవం అధ్యక్షా, ఆరోజుల్లో కేవలం ఇన్‌ఫ్ల్యూయెన్స్ చేయగలిగే వారికి, అధికార పక్షంలో ఉండే వారికి మాత్రమే ఇచ్చే సాంప్రదాయం ఉన్నదా కాదా. ఏదో ఒకటో రెండో రోడ్లు ఇస్తే, ఇచ్చి ఉండవచ్చు, అలా మాకు ఒకటై ఓవర్ బ్రిడ్జి ఇచ్చారు. అలా ఇస్తే ఇచ్చి ఉండవచ్చు కానీ అంతిమంగా ఎక్కడ కూడా మొత్తం రాష్ట్రం కేంద్ర బిందువుగా ప్రతి నియోజక వర్గంలో అవసరాలకు అనుగుణంగా బడ్జెటు కేటాయింపులుగానీ శాంక్షనుల గానీ ఇవ్వలేదు.

1.15 మ. మమ్మల్ని ప్రతిరోజూ తిట్టే రేవంత్‌రెడ్డిగారు ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గానికి కూడా రూ.20 కోట్లు మంజూరు చేశాం. ఆయన దరఖాస్తు కూడా చేయలేదు.

భట్టివిక్రమార్క గారి నియోజకవర్గానికి రూ.17కోట్లకు పైగా ఇచ్చాం. గీతారెడ్డిగారి నియోజకవర్గానికి రూ.37కోట్ల రూపాయలు ఇచ్చాం. అధికారపార్టీకి చెందిన మంత్రులు, శాసనసభ్యులు తమ నియోజకవర్గానికి రూ.100కోట్లు, రూ.150కోట్లు మంజూరు చేయించుకొన్న చరిత్ర ఉండవచ్చు. కానీ మమ్మల్ని ప్రతి రోజూ తిట్టే శాసనసభ్యులు ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్‌లాంటి నియోజకవర్గాలకు కూడా నిధులు కేటాయించిన మానవత్వం మాకు మాత్రమే ఉంది. ఇంత గొప్పతనం, విశాల దృక్పథం మీ చరిత్రలో ఎపుడైనా ఉంటే చెప్పండి. మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రూ.40లక్షలు కూడా మా నియోజకవర్గాలకు అప్పటి ప్రభుత్వాలు కేటాయించలేదు. ఇపుడు నా నియోజకవర్గానికి రూ.400కోట్లు వచ్చాయంటే మా నియోజకవర్గ ప్రజలు నమ్మడంలేదు.

(మీ నియోజకవర్గాలకు రూ.400కోట్లు కేటాయించుకొని ప్రతిపక్ష శాసనసభ్యుల నియోజకవర్గాలకు రూ.17కోట్లు కేటాయించడంలో న్యాయమేమిటని సభ్యులు టి. జీవన్‌రెడ్డి గారు అన్నారు)

ముఖ్యమంత్రిగారు పిలిచి "తమ్మీ పదేళ్లు బిక్కుబిక్కుమని పిల్లికూనలలాగా బతికారని అంటూ", మా నియోజకవర్గాలకు ఎక్కువ నిధులు కేటాయించారు. ఇటీవల ముఖ్యమంత్రిగారు మా జిల్లా పర్యటనకు వచ్చినపుడు మంత్రులను మాట్లాడనివ్వకుండా జీవన్‌రెడ్డిగారిచేత మాట్లాడించారు. కావాలంటే వారిని అడగండి. వారి నియోజకవర్గానికి రోడ్లు, భవనాల శాఖనుంచి రూ.116కోట్లు కేటాయించారు. వారు అధికారంలో ఉన్నప్పుడు కూడా వారి నియోజకవర్గానికి అంత నిధులు తెచ్చుకొని ఉండరు. పక్షపాతంలేని మా పద్ధతిని, ప్రభుత్వం అంటే అందరిదనే భావనను, అందరం కలసికట్టుగా ముందుకు వెళ్లాలనే మా భావనను అభినందించండి. ఉత్తమకుమార్‌రెడ్డి గారి నియోజకవర్గానికి రూ.46కోట్లు, భట్టివిక్రమార్కగారి నియోజకవర్గానికి రూ.70కోట్లు రోడ్లు భవనాల శాఖ కింద ఇచ్చాం. ఆ విధంగా చెబుతూ పోతే చాలా ఉన్నాయి. తెలంగాణలోని మొత్తం జిల్లాలకు గత 5 సంవత్సరాలలో ఉమ్మడి రాష్ట్రంలో ఎంత మొత్తం ఖర్చుపెట్టారో అంతకంటె ఎక్కువ రూ.11వేల కోట్లు ఖర్చుపెట్టిన చరిత్ర ఉంది. ఇపుడు బడ్జెట్‌లో రూ.4980కోట్లు కేటాయించుకొన్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కింది.

ప్రజలకు వచ్చే వ్యాధులు ఎక్కువగా నీటిద్వారానే సంక్రమిస్తాయి. గిరిజనగూడేలలో వర్షాకాలం వచ్చిందంటే చెలమల్లో, వాగుల్లో, వంకల్లోని నీరుతాగి రోగాలబారిన పడి గిరిజనులు చచ్చిపోతారు. తెలంగాణ ప్రభుత్వం జిల్లా కేంద్రాలకో, మేజర్ గ్రామపంచాయతీలకో కాకుండా రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి, తాండాలకు, గిరిజన గూడేలకు అక్కడ రెండు ఇళ్లు ఉన్నా కూడా ప్రతి ఇంటికీ నీరివ్వకుండా తెలంగాణ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగదని బల్లగుద్ది చెబుతున్నాను. అంత ధైర్యం, సాహసం ఏ ప్రభుత్వానికీ లేదు. అందుకోసం ఈ బడ్జెట్‌లో రూ.4000కోట్లు కేటాయించుకున్నాం. గత బడ్జెట్‌లో రూ.2000కోట్లు పెట్టాం.

ఈ తొమ్మిది నెలల కాలంలో తెలంగాణ రాష్ట్రం మిగులు బడ్జెట్‌తో ఉంది కాబట్టి ఎంతోమంది పెట్టుబడిదారులు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారో చెబితే మీకు ఆశ్చర్యం కలుగుతుంది. రూ.16వేల కోట్లతో విద్యుత్‌రంగంలో ఆర్‌ఈసీ, రూ.15వేల కోట్లతో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ పెట్టుబడులు పెట్టడానికి నిన్ననే ఒప్పందం జరిగింది. వాటర్‌గ్రిడ్‌కోసం రూ.15వేల కోట్లు రుణం ఇవ్వడానికి హడ్కో, రూ.3వేల కోట్ల రుణం ఇవ్వడానికి నాబార్డు ముందుకు వచ్చాయి కాబట్టి రూ.19వేల కోట్ల రూపాయలు ఈ పథకం కోసం ఇప్పటికే మన చేతుల్లో ఉన్నాయి. ఈ రుణాలను మేం బడ్జెట్‌లో పొందుపరచలేదు. కానీ వాటర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఏర్పాటుచేసుకుంటే ప్రణాళికావ్యయంలో నిధులు సరిపోకపోతే పథకం ఆగిపోయే ఆస్కారం ఉంది కాబట్టి యాభై శాతం పైగా నిధులు మనకు అందుబాటులో ఉన్నాయి. కాబట్టి ఈ పథకం నూటికి నూరు శాతం అమలవుతుంది.

హైదరాబాద్ నగరానికి తాగునీటి సరఫరాకు కృష్ణా మూడో దశలో 90ఎంజీడీలు, గోదావరి నుంచి 170 ఎంజీడీ జలాల తరలింపుకోసం ప్రయత్నాలు చేస్తున్నాం. ఇప్పటికీ నగరంలోని బస్తీలలో మూడు, నాలుగు రోజులకొకసారి నీటిసరఫరా జరుగుతున్నది. బస్తీలలోని పేదలను పట్టించుకొన్న పాపాన గత పాలకులు పోలేదు. వారికి కూడా ఒక్కొక్కరికి 135లీటర్ల చొప్పున అందించడానికి చర్యలు తీసుకొంటున్నాం. వచ్చే 40సంవత్సరాలవరకు నగరంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. కృష్ణా మూడో దశ త్వరలో పూర్తికాబోతున్నది. హైదరాబాద్ నగరంలో కూడా ప్రతి రోజూ నీటిసరఫరా చేస్తామని తెలియజేస్తున్నాను.

బడ్జెట్‌లో సవరించిన అంచనాల గురించి పెద్దలు పదే పదే గుర్తుచేశారు. నేను ఏడు సంవత్సరాలు శాసనసభాపక్షనాయకుడిగా,

పది సంవత్సరాలు శాసనసభ్యునిగా ఉన్నాను. ఆర్థికశాఖ కార్యదర్శి నాగిరెడ్డిగారు అధికారుల గ్యాలరీలో ఉన్నారు. బడ్జెట్ తయారీ సమయంలో నేను ప్రతి చిన్న వివరాన్ని కూడా పరిశీలిస్తుంటే మీరిలా ప్రతి అంకెను చూస్తే ఎలా అన్నారు. ఆర్థికశాఖమంత్రిగా ఇన్ని రోజులు సభలో ఉండి బడ్జెట్‌ను గురించి గతంలో ఆర్థిక మంత్రి పూర్తిగా పట్టించుకొన్న పాపాన పోలేదని ఆర్థికశాఖాధికారులు నాకు కితాబిచ్చారు. దానిని నేను గర్వంగా చెప్పుకోవడంలేదు. ఈ ప్రభుత్వానికి జమ్మేదారీ ఉంది, బాధ్యత ఉంది. మేం చేసే ప్రతి నిర్ణయం, వేసే అడుగు, ఖర్చు చేసే ప్రతి పైసాకు అర్థముండాలని నేను చెబుతుంటాను. మా ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ మనం రూలింగ్ క్లాస్ కాదు తమ్మీ, సెర్వింగ్ క్లాస్ అని చెబుతారు. మనం సేవకులం కాబట్టి పాలకులమనే అహంకారం, భావన ఉండకూడదంటారు. రాజుల సొమ్ము రాళ్లపాలు, ప్రభుత్వ సొమ్ము బ్రోకర్ల పాలు, కాంట్రాక్టర్ల పాలు అని నేను చాలాసార్లు గతంలో చెప్పాను. కానీ తెలంగాణ ప్రభుత్వ సొమ్ము తెలంగాణ ప్రజల రక్తమాంసాలతో, చెమట బిందువులతో వచ్చిన సొమ్ము కావున ఆ సొమ్ము బ్రోకర్లపాలు కావద్దని, ఆ సొమ్ము ప్రజలకు మాత్రమే చెందాలని తెలంగాణ సమాజం కోరుకుంటున్నది. కాబట్టి ఎట్టిపరిస్థితులలోనూ జమ్మేదారీతనంతో, బాధ్యతతో కేటాయించుకొని ఖర్చుచేయాలని మేం భావిస్తున్నాం.

ఆర్థిక శాఖమంత్రిగా మా ముఖ్యమంత్రిగారు నా మీద బాధ్యత పెట్టారు కాబట్టి కొత్త రాష్ట్రమే అయినా, నాకు అనుభవం లేకపోయినా ఎటువంటి మచ్చ రాకుండా చూసుకొనే బాధ్యత మాదని తెలియజేస్తున్నాను. మీరు కూడా అప్రిషియేట్ చేస్తే సంతోషిస్తాం. 2014-15 యాక్చువల్స్ జూన్, జూలైలో ఆడిట్ సమయంలో వస్తాయి? 2016-17 బడ్జెట్ పెట్టినపుడు ఆ వివరాలన్నీ వస్తాయి, వాటిని ప్రభుత్వం గానీ, వ్యక్తులుగానీ దాచాలంటే దాచలేరు. యాక్చువల్‌కాలం అపుడు ఉంటుంది. 2014-15 బడ్జెట్‌ను 2014 నవంబర్‌లో ప్రవేశపెట్టాం. కేంద్రంలో కూడా కొత్త ప్రభుత్వం ఏర్పడింది, 14వ ఆర్థిక సంఘం వచ్చింది. నిధుల కేటాయింపు ఎలా ఉంటుందో తెలియదు, కేంద్రంనుంచి ఎంత నిధి వస్తుందో తెలియదు కాబట్టి గత అయిదు సంవత్సరాలలో బడ్జెట్ కేటాయింపు, ఖర్చుల వివరాలు పరిశీలించి బేరీజు వేసుకొని బడ్జెట్ రూపకల్పన చేసుకుంటాం. మాకు గతానుభవం లేదు కాబట్టి అప్రాక్సిమేట్‌గా అసెస్ చేసుకొని బడ్జెట్ రూపొందించుకున్నాం. డిసెంబర్ నెల వచ్చింది కాబట్టి మరలా సవరించిన అంచనాలు ఎందుకనే విశాల దృక్పథంతో సవరించిన అంచనాలు లేకుండా అదే కాలమ్‌లో అలాగే ఉండనిచ్చిన మాట వాస్తవం. వారికి మా మీద ఎందుకు సానుభూతి కలగడంలేదో, దయలేదో అర్థం కావడంలేదు గానీ మేం కడుపుకట్టుకొని రోజుకు 14 గంటలు పనిచేస్తాం కాబట్టి మమ్మల్ని విమర్శించడానికి వారికి నోరెలా వస్తుందని అడుగుతున్నాను. ఇలాంటి పరిస్థితులలోనే మేం మరలా బడ్జెట్ ప్రవేశపెట్టాం. 2014-15లో అరవై శాతం పైగా ఖర్చు అయిన లెక్కలు చూపిస్తాం. 2015 ఫిబ్రవరి మాసంలో కేంద్రం నుంచి ఎంత నిధులు వస్తాయో తెలియదు. కాబట్టి అంచనా వేసుకోలేకపోయిన మాట వాస్తవం.

భూముల అమ్మకందర్వారా వస్తుందని ఆశించిన విధంగా రాలేదు. ఎందుకు రాలేదో చాలా మందికి తెలుసు. చాలామందికి ఈ విషయంలో చాలా అనుమానాలు వచ్చాయి. అడ్డగుట్ట, నామాలగుండు, మూసీకి ఇరువైపులా గత యాభై సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదలు గతంలో ప్రభుత్వం ఏ క్షణంలో తమను ఖాళీ చేపిస్తుందో అని బిక్కుబిక్కుమంటూ భయపడుతున్నవారికి మాది సంక్షేమ రాజ్యం అన్నాం కాబట్టి వారికి పట్టా ఇవ్వకుండా భూములు అమ్ముకొనే ప్రసక్తి లేదు. పేదలకు పట్టా ఇచ్చిన తర్వాతనే మిగిలిన భూములను అమ్ముతామని చెప్పి పేదల నుంచి దరఖాస్తులు కోరితే 3.36 లక్షలు వచ్చాయి. 125 గజాలలోపు ప్రభుత్వస్థలాన్ని ఆక్రమించి నివసిస్తున్నవారికి వారు ఏ వర్గానికి చెందినవారైనా నూరు శాతం ఇచ్చేందుకు, వారికి రిజిస్ట్రేషన్ ఖర్చును కూడా ప్రభుత్వమే భరించి వారికి హక్కులు కల్పించబోతున్నది ఈ ప్రభుత్వం. మీరు ఎంతసేపూ ఎంతమంది ఎస్సీ, ఎస్టీలకు కేటాయించారనే లెక్కలు చూస్తున్నారు తప్ప రాష్ట్రవ్యాప్తంగా వారందరికీ పట్టాలు ఇస్తే ఆ విలువ రూ.25వేల నుంచి 30వేల కోట్ల రూపాయలు విలువైన భూమి ఉండే ఆస్కారముంది. హైదరాబాదు నగరంలో ఎక్కడ కూడా గజం పదివేల రూపాయలలోపు ఉండే పరిస్థితి లేదు. గజం రూ.20వేల రూపాయలైనా సరే పూర్తిస్థాయిలో రెగ్యులరైజ్ చేస్తామని చెప్పాం. పింఛను పథకం, కల్యాణలక్ష్మి పథకం అమలుచేసిన విధంగా పేదల ఇళ్లు నిర్మించుకొన్న స్థలాలను కూడా క్రమబద్ధీకరిస్తామని తెలియజేస్తున్నాను. ఇప్పటికే రెగ్యులరైజేషన్ కింద రూ.1000కోట్లు జమ అయినది. కేంద్రం నుంచి ఒక్క రూపాయి

కూడా ఎక్కువ వస్తుందని ఆశించకుండా రూ.13వేల కోట్లు పెట్టుకున్నాం. ఇంతకు ముందు పెట్టినట్లుగా కేంద్రం నుంచి నిధులు వస్తాయని మన బడ్జెట్‌లో పెట్టలేదు. కేంద్రం నుంచి సిఎస్‌టి కింద రూ.1500కోట్లు వస్తుందని ఆశించాను. కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి, 14వ ఆర్థిక సంఘం నిధుల విషయంలో కానీ మేం ఎక్కడా డీవియేట్ కాలేదు. ఆ వివరాలు కూడా కావాలంటే తెలియజేస్తాను. ఎస్ఓటీఆర్‌ను 31శాతానికి ఎలా పెంచారని అడుగుతున్నారు కానీ మేం పెంచలేదు. గత సంవత్సరం బడ్జెట్ రూ.35,800కోట్లు పెట్టుకున్నాం కానీ ఇప్పటివరకు సుమారు రూ.25వేల కోట్లు వచ్చింది. అది రూ.30వేల కోట్లు వస్తుందని ఆశిస్తున్నాం. కేంద్రం గానీ, ఏ ప్రభుత్వం గానీ వేసుకున్న అంచనాలు 80 శాతం రీచ్ అయితే ఉత్తమ ప్రభుత్వమని అంటారు.

1.30 మ. మేము వేసుకున్న అంచనాల్లో 80శాతం State Owned Tax Revenue దాటే అవకాశం ఉంది. కొత్త ప్రభుత్వం అయినప్పటికి, అధికారులు లేకపోయినప్పటికి, గందరగోళం ఉన్నప్పటికి కూడా రీచ్ అవుతున్నందుకు అభినందించే ప్రయత్నం చేయండి. దాంట్లో ఇప్పుడు రూ. 46,495 కోట్లు పెట్టాము. గతాన్ని లెక్కిస్తే 12నెలలకు రూ.42,696 కోట్లు అవుతుంది. గతాని కన్నా కొద్దిగా పెంచుకొని .. ఇక్కడ పరిశ్రమలు పెట్టవచ్చా ఇక్కడ అనువైన వాతావరణం ఉంటుందా తెలంగాణ వస్తే వెళ్లగొడుతారంట కదా, తెలంగాణ వస్తే బిచ్చమెత్తుకుంటరంట కదా, తెలంగాణ వస్తే కరెంటు రాదంట గదా, తెలంగాణ వస్తే స్టేబుల్ గవర్నమెంట్ ఉండదంటా కదా, ఇన్ని గందరగోళాల మధ్య పోయిన సంవత్సరమంతా కూడా వేచి చూసే ధోరణి ఉండేది. ఈ సంవత్సరం అదంతా కూడా తేలిపోయింది. ఈ రోజు ఫార్మ పరిశ్రమ గొప్పగా అభివృద్ధి చెందడానికి ఆస్కారమున్న నగరం హైదరాబాద్ మాత్రమే అనేవిశ్వాసం వచ్చింది. గతంలో ఇదే సభలో మాట్లాడిన ఆమాటలను మరల గుర్తుకుచేస్తున్నాను. భర్త మీద కోపంతో బిడ్డను బాయిలో వేసుకోవద్దని గతంలో అటువైపు ఉండి మాట్లాడాను. గతంలో ఉన్న ముఖ్యమంత్రి హైదరాబాదులో ఉన్నటువంటి ఫార్మా పరిశ్రమను విశాఖపట్నం తీసుకువెళ్లే ప్రయత్నం చేసిన సందర్భంలో.. విశాఖలో ఉన్నటువంటి హ్యుమిడిటి కారణంగా ఏదైనా ఐరన్‌ను పెట్టినట్లయితే పది సంవత్సరాలకే రస్ట్ వచ్చి చెడిపోతుందని, పరిశ్రమలకు అనువైన వాతావరణం ఉండదని, ఆ ప్రాంతంలో పరిశ్రమలను స్థాపించలేరని, మీరు తయారు చేసే కాస్టిక్ పౌడర్‌లు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండవని, అక్కడి ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్‌లో అమ్మలేరని, దయచేసి అర్థం చేసుకోవాలని కోరినప్పటికి కూడా వాళ్లు పట్టించుకోలేదు. ఆవిధంగా అక్కడ పరిశ్రమలు స్థాపించిన వాళ్లు రెండు సంవత్సరాల తరువాత మరల వచ్చి Hyderabad is the best place అని చెప్పడం జరిగింది. మధ్యాహ్నం 45 డిగ్రీల ఎండ తీవ్రత ఉన్నప్పటికీ రాత్రి పదిగంటలకు 24 డిగ్రీలకు చేరుకుంటుంది. That is the beauty of Hyderabad. అంతటి గొప్పతనం ఉంటుంది. హైదరాబాదులో అలకేట్ చేయని భూములున్నాయి. త్రాగే నీళ్ల పైపుల నుంచి 10శాతం పరిశ్రమలకు ఇవ్వాలనే ప్రొవిజన్‌ను పెట్టుకున్నాము. హైదరాబాద్‌లో భూములున్నాయి, నీళ్లున్నాయి, స్టేబుల్ గవర్నమెంట్ ఉన్నది, లా అండ్ ఆర్డర్ గొప్పగా ఉన్నది. అభివృద్ధి చెందడానికి అస్కారమున్నది. అన్ని రకాలుగా డెవలప్ చెందిన నగరం కాబట్టి తప్పకుండా వచ్చే 2015-16 సంవత్సరానికి హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్స్‌కు గొప్పగా ఊపందుకునే, గొప్పగా ఇన్వెస్ట్‌మెంట్స్ వచ్చే అవకాశం ఉన్నది. అన్ని రకాలగా అభివృద్ధి చెందడానికి వీలున్నందు వల్ల గతంలో వలే ఇప్పుడు కూడా ఖీఖీఖ లో 80, 90 శాతం రీచ్ అవుతామనే ఉద్దేశంతోనే 46,495 కోట్లు పెట్టుకున్నామే కానీ ఇదేదో అంకెల గారడి అని చెప్పుకునే పద్ధతిలో మాట్లాడకూడదని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

GSDP లో ఒక రాష్ట్రం గరిష్టంగా 25శాతం లోన్‌ను తెచ్చుకోవడానికి అవకాశం ఉందని గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు చెప్పారు. తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటి వరకు ఎన్ని అప్పులున్నాయనే విషయం తెలవదు. మనకు తెలిసిన ప్రకారం రాష్ట్రానికి 60-65వేల కోట్ల అప్పులున్నప్పటికీ, ఇంకా ఒక లక్షకోట్ల రూపాయల పైచిలుకు వరకు అప్పు తెచ్చుకునే అవకాశం ఉంది. "14వ ఆర్థిక సంఘం" నివేదిక ప్రకారం రెవిన్యూ సర్‌ప్లస్ ఉన్న రాష్ట్రమైనందున, ప్రొగ్రెసీవ్ స్టేట్‌గా ముందుకు పోయే ఆస్కారమున్నందునే ఆశతో 3.25 నుంచి 3.5గా పెట్టుకున్నాం. అది అప్పు మాత్రమే ఒట్టిగా వచ్చేది కాదు.

లక్ష్మణ్ గారు మాట్లాడుతూ ప్లాన్ సైజ్‌ను తగ్గించుకున్నారన్నారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ప్లాన్ బడ్జెట్‌ను తగ్గించుకోవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నాన్‌ప్లాన్ 13లక్షల 16వేల కోట్లు. కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం ప్లాన్ బడ్జెట్‌లో రూ.5,75,000 కోట్లు. ఈ సంవత్సరం ప్లాను బడ్జెట్ రూ.4,65,000 కోట్లుగా మాత్రమే పెట్టుకోవడం జరిగింది. కేంద్రం ఫిస్కల్ డెఫిసిట్ 3.9 గా ఉంది. మేము మీకో న్యాయం మాకో న్యాయం ఉండొద్దని అంటున్నాము. కొత్తరాష్ట్రంలోప్రజలకు ఆస్పిరేషన్స్ ఉంటున్నందున వాటి కొరకు కొద్దిగా పెంచమని కోరినామే తప్పా దాన్ని ఎక్కడా కూడా డీవియేట్ చేసే ప్రయత్నం చేయలేదు. స్టేట్‌నాన్స్ టాక్స్ రెవిన్యూ విషయంలో కూడా ఒక్క భూముల రెగ్యులరైజేషన్ విషయంలో తప్పా ఎక్కడా కూడా డివియేట్ చేసే ఆస్కారం లేదు. ఇన్ని అవరోధాల, సుడిగుండాల నడుమ, ఇంతటి గందరగోళంలో, సరైనటువంటి లెక్కలు లేకున్నప్పటికి ఉన్నంతలో తెలంగాణ ప్రజలకు విశ్వాసం, భరోసా కల్పించాలని, తెలంగాణ ప్రజానీకాన్ని ముందు పథాన నడపాలనే సంకల్పంతో, ప్రపంచంలోని పారిశ్రామిక వేత్తలందరికి, పెట్టుబడిదారులందరికి కూడా నమ్మకం కలిగించాలనే ఉద్దేశంతో, లా అండ్ ఆర్డర్‌ను గొప్పగా మెరుగుపరుచుకొన్నాం. ముఖ్యమంత్రి గారు మొదటి రోజునే హైదరాబాద్ లా అండ్ అర్డర్‌కి సంబంధించిన ఫైలుపై సంతకం చేసి, దాని కొరకు రూ.300కోట్లు కేటాయించడం జరిగింది. ఈ రోజు హైదరాబాద్ అత్యంత సురక్షితమైన ప్రదేశం. ఆపదలో ఉన్న వాళ్లు ఫోన్ చేసిన 5 నిమిషాల్లోనే వారిని ఆదుకునే పోలీసు వ్యవస్థ మన దేశంలోకేవలం హైదరాబాద్‌లో మాత్రమే ఉంది."షీటీమ్స్" పై కూడా కొందరు వ్యంగ్యంగా మాట్లాడారు. మీరు ప్రయత్నం చేయకపోగా ప్రయత్నం చేసిన వాళ్లని అభినందంకపోవడం ధర్మం కాదు. రాబోయే రోజుల్లోతెలంగాణను బంగారు తెలంగాణ గా నిర్మాణం చేసే భాగంగా హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడటం కొర్కై వెహికల్స్‌ను కొనుగోలు చేసిన విషయంలో కూడా.. ఏం చేతులో మారాయో అని మాట్లడం జరిగింది. పచ్చకామేర్ల వారికి లోకమంత కూడ పచ్చగా ఉన్నట్లే...వాళ్లు ఆవిధంగా మాట్లాడం అది వాళ్ల కల్చర్. మా కల్చర్ కాదు. ఈ డబ్బులు చెమట బిందువుల స్వేదంతో వచ్చాయని గతంలోనే చెప్పాము. ప్రతి పైసాకు కూడా లెక్క ఉంటుందని, మా ఆలోచన, మా కోణం ఆ విధంగా ఉంటుంది. తెలంగాణలోని ప్రతి పోలీస్ స్టేషన్‌కు కూడా కొత్త వెహికల్స్‌ను ఇచ్చిన చరిత్ర తెలంగాణ ప్రభుత్వానిది. కేసుల సందర్భంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్తే స్టేషనరీని మీరే తెచ్చుకోమని, వాటి కొరకు మా దగ్గర డబ్బులెక్కడున్నాయని చెప్పేవారు. గతంలో ఏదైనా కేసు విచారణకు వెళ్లాల్సిన సమయంలో పోలీసులు అడ్డా మీదకు పోయి ఎవరో వెహికల్‌ను తీసుకువెళ్లే పరిస్థితి ఉండేది. అలాంటి దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఈ రోజు లేదు. గ్రామీణ ప్రాంతాల్లో పోలీసు స్టేషన్లకు నెలకు రూ.25వేలు, టౌన్ పోలీసు స్టేషన్లకు రూ.50వేలు, హైదరాబాద్ లాంటి నగరాల్లో ఉండే పోలీసు స్టేషన్ల కొరకు రూ.75వేల చొప్పున మెయింటనెన్స్ కొరకు ఇస్తున్నామంటే తెలంగాణ ప్రభుత్వం దేని కొరకు ఆలోచిస్తుందనే విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. కంకర మిషన్‌ను నిర్వహించే వ్యక్తి గతంలో మాదిరిగా మాముళ్లు ఇవ్వడానికి వచ్చిన సందర్భంలో.. ఒక పోలీసు ఇది మామూళ్లవ్యవస్థ కాదని, మామూళ్లు తీసుకునే కాలం చెల్లిపోయిందని, మా తెలంగాణ ప్రభుత్వం మాకు కడుపునిండా 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి మా జీతాలను డబుల్ చేసినందున మా ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవలనుకోవడం లేదని చెబుతున్నారనే ఉదాంతాన్ని ఒక ఇంటిలిజెన్స్ ఆఫీసర్ నాకు చెప్పడం జరిగింది. పాస్‌పోర్ట్ విషయంలో జరిగిన ఉదంతాన్ని కూడా ముఖ్యమంత్రి గారు గతంలో చెప్పడం జరిగింది. ఒకేసారి ఇన్ని దుర్మార్గాలను, ఇంతటి చెడు వాతావరణాన్ని, ఇంతటి అవినీతిని నిర్మూలించే సత్తా ఎవరికి కూడా ఉండదు. హాం ఫట్ అనగానే మారడానికి మనమేమీ కూడా సత్యసాయి బాబాలము కాదు. అంతిమంగా సాధించి తీరుతామనే నమ్మకం ఈ ప్రభుత్వానికి ఉన్నది. ఈ రోజు ఈ తెలంగాణను బంగారు తెలంగాణగా నిర్మాణం చేయడంలో ఈ ప్రభుత్వం అన్ని రంగాలను గొప్పగా చేయడానికి కమిట్‌మెంట్‌తో ఉన్నది. కావున, మా ప్రభుత్వానికి ఛొష్టటుళ్లిజీర్చిగా మద్దతివ్వాలని కోరుతూ, దీనిని ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

( ట్రెజరీ బెంచీల నుండి చప్పట్లు)

MADAM DEPUTY SPEAKER: Now Clarifications.

శ్రీ టి. జీవన్ రెడ్డి: అధ్యక్షా, ఈ రోజు గౌరవ ఆర్థిక మంత్రి గారు అనేక విషయాలను చెప్పడం జరిగింది. ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల్లో ఉన్న వాస్తవ పరిస్థితిని చూస్తే ఆందోళనకరమైన వాతావరణం ఉన్నదని చెప్పక తప్పదు. వర్షాభావ పరిస్థితుల వల్ల కరీఫ్‌లో సరైన దిగుబడులను సాధించలేకపోయాం. రబీలో నిరంతరాయంగా విద్యుత్‌ను అందించగల్గుతున్నామని మంత్రి గారు చెప్పడం చాలా సంతోషకరం. కానీ, మీరు ఏ పరిస్థితుల్లో విద్యుత్‌ను అందించగల్గుతున్నారనే విషయాన్ని గమనించాలి. భూగర్భ జలాలన్ని తగ్గిపోయి, బావుల్లో నీళ్లన్ని తీసుకునే పరిస్థితి లేక మీరు ఆరు గంటల విద్యుత్ ఇస్తున్నా, అందులో రెండు గంటల పాటు కూడా మోటార్ నడిచే అవకాశం లేదు. రాష్ట్రంలోని కరువు పరిస్థితుల వల్ల రైతులు, రైతు కూలీలందరు కూడా కరువుకోరల్లో చిక్కుకున్న వాళ్లని ఆదుకోవాలని, రాష్ట్రంలోని 466 మండలాల్లోని 353 మండలాల్లో సగటు వర్షపాతం కన్నా తక్కువగా నమోదైంది. గౌరవ ముఖ్యమంత్రి గారు అక్టోబర్‌లోనే కరువు పరిస్థితిని అంచనా వేయడానికి కమిటీని వేసిన విషయాన్ని పత్రికల్లో చూడటం జరిగింది. త్రాగు నీటి పనులు చేపట్టే విషయంలో, కరువు పనులు చేపట్టే విషయంలో మరియు ముఖ్యంగా రుణ మాఫీ అమలులో భాగంగా రిజర్వ్ బ్యాంకును రీషెడ్యూలు కోరినప్పుడు ఈ రోజు **ఆనవారి** లెక్క తీసుకున్నా, ఈ రోజు తెలంగాణలో ఉన్నటువంటి పరిస్థితి రీషెడ్యూలుకు అనుగుణంగా లేదనే భావనతో రీషెడ్యూలును తిరస్కరించడం జరిగింది. కరువు మండలాలను గుర్తించి కరువు మండలాలను ప్రకటించినట్లయితే కేంద్ర ప్రభుత్వం నుంచి ఏమైనా సహాయం అందే అవకాశం ఉంటే సహాయం పొందడంతోబాటుగా RBI ద్వారా రుణాలు రీషెడ్యూలు పొందే అవకాశముండేదనే భావనను వ్యక్తం చేస్తున్నాను. దయచేసి వాస్తవాలను చర్చించి, నిర్ణయాలు తీసుకుంటే తప్పు లేదు. యావత్ తెలంగాణ రాష్ట్రం మొత్తం కూడా కరువు నెలకొంది . కావున, ప్రభుత్వం సత్వరమే కరువు మండలాలను గుర్తించి, కరువు సహాయక చర్యలు చేపట్టడానికి పూనుకోవాలని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు భూమి లేని దళితులను గుర్తించి వారికి మూడెకరాల భూమిని ఇస్తామని చెప్పడం చాలా సంతోషకరమైన విషయం. రాబోయే 5 సంవత్సరాల్లో ఎంత మందికి భూములు కల్పిస్తారనేది కాకుండా పేదవాడికి భూమి కల్పించాలనే ఆలోచన చేయడం చాలా సంతోషం. Government is only continuous process. గత ప్రభుత్వాలు ఈ పది జిల్లాల్లోని 10 లక్షల కుటుంబాలకు మేలు జరిగే విధంగా 20లక్షల ఎకరాల భూమిని పంపిణి చేయడం జరిగింది. పంపిణి చేయబడిన 20 లక్షల ఎకరాలు సాగులోకి రాకపోవడం వల్ల అవి నిరుపయోగంగా మారాయి...

(అంతరాయం)

గతంలో పంచిన 20 లక్షల ఎకరాల భూములు గుట్టలు, రాళ్లతో ఉన్నాయా పంటలకు యోగ్యంగా ఉన్నాయా లేవా అనే విషయాన్ని మీరు పరిశీలించి వాటిని కూడా సాగులోకి తెచ్చేవిధంగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

హౌసింగ్ విషయంలో 3.5 లక్షల రూపాయలు ఖర్చు చేసి ఇండ్లను నిర్మిస్తామని చెబుతుండటం చాలా సంతోషకరం. గత ప్రభుత్వంలో ఇండ్లు మంజూరు కాబడి నిర్మాణాలు జరుపుకున్న ఇండ్లకు ఉన్నటువంటి బిల్లులు ఇంతవరకు కూడా చెల్లించడం జరగలేదు. కంప్యూటర్‌లో ఆ స్లాట్‌ను తొలగించడం జరిగింది. కొత్తగా ఇండ్లను మంజూరు చేసే కార్యక్రమంతోబాటుగా గత ప్రభుత్వాల్లో మంజూరయ్యి వివిధ దశల్లో నిర్మాణం చేసుకున్నటువంటి ఇండ్లకు కూడా బిల్లులు తప్పకుండా చెల్లించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానిదే అని, ఆ విధంగా స్పందించి చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సింగరేణిలో VRS తీసుకున్నటువంటి ఎంప్లాయిస్ డిపెండెంట్స్ విషయంలో .. ఈటెల రాజేందర్ గారు, హరీశ్ రావు గారు యూనియన్ ఎన్నికల సందర్భంగా ఈ 'VRS స్కీము ద్వారా రిటైర్‌మెంట్ తీసుకున్న ఎంప్లాయిస్ వారసత్వానికి డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ కల్పించడం జరుగుతుందని, ఈ విషయం తెలంగాణ రాష్ట్ర ఎజెండాలో ప్రథమం। అని పేర్కొనడం జరిగింది. అలాంటి వాళ్లు సంవత్సరాల తరబడిగా పోరాటం చేస్తున్నారు. ఆ విధంగా VRS తీసుకున్న ఎంప్లాయి డిపెండెంట్స్‌కు ఉద్యోగం కల్పించాల్సిన బాధ్యత మీపై ఉన్నదని చెబుతున్నాను.

1.45 మ. ఆసరా పథకం క్రింద పెన్షన్లు ఇస్తున్నారు చాలా సంతోషం . భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ వస్తుంది. కాని కొన్ని సందర్భాలలో తల్లిదండ్రి ఇద్దరూ చనిపోతే అనాధ పిల్లలకు ఆసరా

పథకం క్రింద లబ్ధి చేకూర్చడానికి అవకాశం లేదు. ఈ అనాధ పిల్లలకు స్వయంగా ఆర్థిక లబ్ధి పొందే అవకాశం లేని వారిని కూడా ఈ పథకం క్రింద గుర్తించాలని కోరుతున్నాను. భర్తలు వదిలి వేసిన వారు డైవర్స్డ్ వుమెన్‌ను కూడా పరిశీలించి వారిని కూడా ఆసరా పెన్షన్‌లో లబ్ధి చేకూర్చడానికి ముఖ్యమంత్రిగారు సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాము. బీడి కార్మికుల జీవన భృతికి సంబంధించి ప్రావిడెంట్ ఫండ్ చెల్లించడమనేది బీడి కార్మికులని గుర్తించడానికి అంతకంటే ఏ ఆధారం అక్కర లేదు, కాని ఈ ప్రావిడెంట్ ఫండ్ చెల్లించే వారందరికి సమగ్ర కుటుంబ సర్వేలో ఎవరైతే వృత్తిపరంగా బీడి కార్మికులని పేర్కొనడం జరగలేదో వారికి ఇవ్వడం లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు మా రాయ్‌కల్ మండల కేంద్రానికి వచ్చినప్పుడు దీనిని సానుకూలంగా పరిశీలించి అర్హులైన వారందరికీ తప్పకుండా బీడీ కార్మికుల జీవన భృతిని అంద చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు కాబట్టి ప్రావిడెంట్ ఫండ్ చెల్లించే వారికి కూడా జీవన భృతి అందించడానికి తగు నిర్ణయం తీసుకోవాలి.

సన్నబియ్యం హాస్టలు విద్యార్థులకు అందరికీ అందిస్తున్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో ఇవ్వడం లేదు. అక్కడ పసిపిల్లలకు, గర్భిణీ స్త్రీలకు దొడ్డు బియ్యం ఇస్తున్నారు. వారికి జీతభత్యాలు పెంచారు కాని వారికి కూడా సన్న బియ్యం అందచేయడానికి ముఖ్యమంత్రిగారు తగు నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది.

రైతు ఆత్మహత్యలు జరిగాయి దానికి బాధ్యులు మేమా, మీరా అని కాదు. ఎవరు బాధ్యులైనా ఆత్మహత్యలు జరిగాయి. మేమన్నట్టు వెయ్యిమంది కాకపోవచ్చు? మీరన్నట్టు వంద మంది కాకపోవచ్చు. ఏది ఏమైనా ఆత్మహత్యలు చేసుకున్న వారిని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. 2004లో జారీ చేసిన ఉత్తర్వు రూ.1.50 లక్షలకే పరిమితమైంది, ప్రస్తుతమున్న పరిస్థితులలో ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలను ఆదుకోవడానికి ప్రభుత్వ పరంగా కనీసం రూ.5 లక్షలు అందచేసినట్లయితే ఆ కుటుంబాలను ఆదుకునే అవకాశం ఏర్పడుతుంది. కాబట్టి ముఖ్యమంత్రిగారు సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాను.

కృష్ణపట్టణం పవర్ ప్రాజెక్టుకు సంబంధించి ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఈరోజు ఆంధ్ర రాష్ట్రముఖ్యమంత్రిగారు కృష్ణపట్టణం విద్యుత్ మనకు ఇవ్వరని పేర్కొన్నారు. అంత వరకు బాగానే ఉన్నది . కాని సీలేరు పవర్ ప్రాజెక్టుకు సంబంధించి కేవలం పదిహేను పైసలతో యూనిట్ విద్యుత్ ఉత్పత్తి జరిగే ప్రాజెక్టు కాబట్టి సీలేరు పవర్ ప్రాజెక్టులో హైడ్రో జనరేషన్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి అవుతుందో దానిలో మనకు లభించవలసిన హక్కు ఉంది. వాస్తవంగా సీలేరు ప్రాజెక్టు యావత్తు తెలంగాణ రాష్ట్రానికి చెందినటువంటిది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం నెపంతో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఏడు మండలాలను కాజేయడం జరిగిందో ఆ ఏడు మండలాలను సీలేరు పవర్ ప్రాజెక్టును కోల్పోతున్నాము. సీలేరు పవర్ ప్రాజెక్టు పోవడానికి ఎవరు కారకులు, ఎవరు బాధ్యులని చర్చిస్తే చాలాసేపు మాట్లాడవలసి వస్తుంది. ఆ జోలికి నేను పోవడం లేదు. మనకు కావలసిందల్లా ఆ సీలేరు పవర్ ప్రాజెక్టును తెలంగాణ రాష్ట్రానికి తిరిగి సమకూర్చుకునే విధంగా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఈ అంశాలపై స్పందించాలి.

బంగారు తల్లి గురించి కూడా ముఖ్యమంత్రిగారు గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే క్రమంలో చెప్పారు. బంగారు తల్లి పథకాన్ని ఏవిధంగా కంటిన్యూ చేయగలమని అన్నారు. కల్యాణ లక్ష్మికి సంబంధించి రూ.51 వేలు మాత్రమే చెల్లిస్తామని అన్నారు. బంగారు తల్లి పథకం ద్వారా బిడ్డ పుట్టినప్పటి నుండి పెండ్లీడుకు వచ్చే వరకు, పెండ్లి సమయంలో రూ.2 లక్షలు చెల్లించే అవకాశం ఉంది. “బంగారు తల్లి” పథకం కొనసాగింపుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

గతంలో రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ ఫండ్ ప్రోగ్రామ్ ఆపద్బంధు పథకం ద్వారా ప్రమాద పరిస్థితులలో చనిపోయిన వారికి ఆదుకోవడానికి రూ.50వేలు ఇవ్వడం జరిగింది. ఈ పథకాలన్నీ మాయమయ్యాయి. ఈ పథకాలు కంటిన్యూ చేస్తారా, లేదా? ముఖ్యమంత్రిగారు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను. అభయ హస్తం కూడా ఇన్స్యూరెన్స్‌తో లింక్ చేయబడింది. గత ఐదు నెలల నుండి అభయ హస్తం పూర్తిగా స్థంబించి పోయింది. ఈ అభయ హస్తం ప్రోగ్రామ్ కంటిన్యుటీ కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: మిత్రులు జీవన్ రెడ్డిగారు అభయ హస్తాలు, అమృత హస్తాలు చాలా చెప్పారు. దానిలో ముఖ్యంగా కరువు పరిస్థితి గురించి చెప్పారు. కరువంటే మొత్తమే సీరియస్‌గా డ్రౌట్ వచ్చిన పరిస్థితి లేదు. పాక్షికంగా కొంత మేరకు వర్షపాతం తక్కువ పడ్డమాట వాస్తవమే. అది రెండు మూడు రకాలుగా ఉంది. ఆయకట్టు ప్రాంతాలని, నాన్ ఆయకట్టు ప్రాంతాలని రకరకాలుగా ఉంది. దానిని ఏమి చేస్తే మన రైతులకు లాభం జరుగుతుందో, దానిని తప్పకుండా ప్రభుత్వం చేస్తుంది. మేము ఆల్‌రెడీ రిపోర్ట్సు అన్నీ అడిగాము, అఫీషియల్‌గా ప్రాసెస్ కంపైల్ అవుతుంది. ఒకసారి ప్రాసెస్ కంప్లీట్ అయితే షార్ట్ పీరియడ్‌లోనే ఈ కరువు మండలాలు, కరువు మండలాల ప్రకటన మన రైతులకు అడ్వాంటేజ్ వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వారికి మనవి చేస్తున్నాను.

డ్రింకింగ్ వాటర్ గురించి కూడా వారు మాట్లాడారు, చాలామంది సభ్యులు మాట్లాడారు. ఈ రోజే ఆదేశాలు ఇచ్చాము. నిన్న మొన్న తయారైంది. రూ.263 కోట్లను ఈ జిల్లాలన్నిటికీ రిలీజ్ చేయడం జరిగింది. అన్ని జిల్లాలకు ఉత్తర్వులు వెళ్లిపోతున్నాయి. మనీ రిలీజ్ చేస్తున్నారు. ఎక్కడ మంచినీటికి బాగలేకున్నా మొత్తం చర్యలు తీసుకుంటాము. అవసరమైతే ప్రభుత్వమే ఇంకా కూడా పెంచడానికి సిద్ధంగా ఉందని తెలియ చేస్తున్నాను. సభ్యులు దళితుల భూమి కొనుగోలు వ్యవహారంలో చాలా కన్‌ఫ్యుజన్ అవుతున్నారు. నేను చాలా స్పష్టంగా చెప్పాను. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం, టిడిపి ప్రభుత్వం కాని దళితులకు భూములు ఇవ్వలేదని మేమెక్కడా చెప్పలేదు. ఇచ్చినటువంటి విధానం ఏదైతే ఉందో అది అశాస్త్రీయంగా ఉంది. సైంటిఫిక్‌గా లేదు. అరఎకరం , మూడు గుంటలు, పది గుంటలు ఇచ్చి వదలి వేశారు. భూమి ఇస్తాము. There is a purpose behind it. ఆ పర్పస్ ఏమిటంటే ఆ కుటుంబానికి ఒక ఎకనామిక్ యూనిట్ కావాలి. వ్యవసాయం చేసుకునే బ్రతికే విధంగా ఉండాలి. నా కవిత్వం కాదు, శాస్త్రజ్ఞులు, ఆర్థిక నిపుణులు చెప్పారు. అధమ పక్షంలో రెండున్నర ఎకరాలు అంటే నెట్ క్రాప్ సోన్ ఏరియా రెండున్నర ఎకరాలుంటే మంచిదని చెప్పారు. దాని మీద మేము తీసుకున్న నిర్ణయమేమిటంటే మూడు ఎకరాలతో ఒక యూనిట్ ప్రొవైడ్ చేస్తే దానిలో పావు ఎకరం, అర ఎకరం కల్లానికో, బావికో, కాలువకో పోయినా నెట్ సోన్ ఏరియా మినిమమ్ రెండున్నర ఎకరాలుంటే ఒక కుటుంబానికి అదొక ఆదాయం అవుతుందని చెప్పారు. దళితులు పేదవారు కాబట్టి డెఫినెట్‌గా భూమి ఇచ్చి వదలి వేస్తే కాదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది కాని వారి ఖర్మానికి వాళ్లను వదలి వేసింది, ఏమి చేయలేదు.

కిరణ్ కుమార్ రెడ్డిగారు ఇందిర జల ప్రభ అని ఒక పథకం తెచ్చారు. కొన్ని చోట్ల బోర్లు వేశారు. అంతకంటే పెద్ద ప్రయత్నం జరగలేదు.

(డా. జి. చిన్నారెడ్డి నుండి అంతరాయం)

ఇష్యూ ఏమిటంటే చిన్నారెడ్డిగారూ, చాలా రోజుల నుండి నేను కూడా ఉన్నా కదా. మొత్తంగా నేను ఎక్కడికైనా వెళ్లానా? ల్యాండ్ డెవలప్‌మెంట్ స్కీమ్ అనేది 1938 నుండి ఉన్నది. ఒక సంవత్సరం ఉంది. అది కూడా బాగా జరగలేదు. దళిత సోదరులు నాకు చాలా మంది తారసపడ్డవాళ్లు శాసనసభలో ఉన్నప్పటి నుండి అనుభవాలు ఎలా ఉన్నాయంటే భూమి ఉందా ఉంది, ఎక్కడ ఉంది ఇనామ్ దొయ్యలని ఉంటాయి, నిజాం కాలంనాడు ఇచ్చినటువంటివని చెప్పేవారు. అప్పట్లో పొలం అంటే పెద్ద గొప్ప. పవర్ లేని నాడు, ఇంత ఎక్స్‌పాన్షన్ లేనినాడు అది చెరువు క్రింద గ్యారంటీగా పంట పండుతుందనుకుంటే రెండెకరాలో, మూడెకరాలో ఒక గ్రామానికి వస్తే మూడు గుంటలో, ఐదు గుంటలో వాళ్లు పాలికి పెట్టుకుంటారు. అది పెద్దగా రెమ్యునరేటివ్ కాదు. దాని వల్ల ఆర్థికంగా లాభం కలుగదు. భూమి ఎక్కడో ఉంటుంది. ఇంటి వెనుక పెరడు అంటారు. ఆ పెరడు తోటలో 20 గుంటలో, పది గుంటలో ఉంటుంది. ఇంకో చోట కొంత ఉంటుంది.

జీవన్ రెడ్డిగారు చెప్పినటువంటి 20లక్షల ఎకరాలు భూమి పంచినాము అన్న దానిలో ఈ సర్కారు ఇచ్చిన అసైన్డ్ భూమి పడమర గడప, ఉత్తరం గడప అర్థ ఎకరం ఉంటుంది. ఇలా ఉన్న రెండున్నర ఎకరాల భూమి కలిగి ఉన్నప్పటికి ఒక్క చోట లేదు. అందుకే ఎన్ని కుటుంబాలకు ఇచ్చారు, ఎప్పటికి పూర్తి చేస్తారనే ప్రశ్నలు కాదు. మేము పెట్టుకున్నదేమిటంటే ఎన్ని కుటుంబాలు చేసినా గొప్పే. మూడెకరాల కమతం సకల వసతులతో ఒక సంవత్సరం పెట్టుబడితో సమకూర్చినట్లయితే ఆ కుటుంబం సెటిల్ అవుతుందనేది మా

ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం. ఇందులో సదుద్దేశ్యం తప్ప దురుద్దేశం లేదు. అయినప్పటికి మంచి చేసుకుంటూ పోదమనేది తప్ప ఇంకొకటి కాదు. ఎన్నికల మ్యానిఫెస్టో వ్రాసినప్పుడు దీని గురించి కూడా చర్చించాము. ఫ్యాక్ట్స్ ఏమిటంటే మన రాష్ట్రంలో గత టర్మ్‌లో ఎస్‌సి ఫండ్సులో ఒక బిల్లు తీసుకువచ్చాము. ఎస్‌సి కాంపోనెంట్సు దుర్వినియోగం, దుబారా అయ్యాయని. ఆ విధంగా ఎందుకొచ్చిందంటే అప్పుడున్న పెద్దలకు దళితుల పరిస్థితి ఇన్ని సంవత్సరాల స్వతంత్రం తరువాత మన దేశంలో మన రాష్ట్రమే కాదు కాశ్మీరు టు కన్యాకుమారి వరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుంది. ఉపన్యాసాలు వింటే బడ్జెట్ అంతా దళితులకే పెట్టినట్లుగా దళితుల మీద ఈర్ష్య పుట్టేంత ప్రచారం జరిగింది. కాని వారిలో మాత్రం మార్పు రాలేదు. ఆ మార్పు రావాలంటే అనేక రకాల స్ట్రాటజీలు కావాలి. వ్యవసాయ ఆధారిత దళిత కుటుంబాలుంటాయో అచ్చంగా వారికి ఈ భూమి మూడు ఎకరాలు పెట్టుబడి నీటి వసతి కల్పిస్తే ఆ కుంటుంబం సెటిల్ అవుతుందనేది మా ఆలోచన.

గతంలో కూడా ల్యాండ్ పర్చేజ్ స్కీమ్ ఉంది. ల్యాండ్ అసైన్‌మెంట్ స్కీమ్ కాదు. ల్యాండ్ పర్చేజ్ స్కీమ్ క్రింద గత నలభై ఏళ్లలో పెట్టినటువంటి ఖర్చు రూ.91 కోట్లు. మొత్తం చరిత్రలో ఈ ఒక్క సంవత్సరం గత బడ్జెట్‌లో మేము విడుదల చేసినటువంటిది రూ.185 కోట్లు. దానిలో ల్యాండ్ కొని ఇచ్చినం . మొదటి ఫేజ్‌లో జీవన్ రెడ్డిగారికి సభకు మనవి చేసేదేమంటే, ఫస్ట్ ఫేజ్‌లో ఎవరైతే మొత్తం భూమి లేకుండా ఉన్నారో, ఆ కుటుంబాలను తీసుకోమని చెప్పాము. మొత్తం భూమి లేని వారికి మూడెకరాలు, అర ఎకరం, ఎకరం న్నర ఉన్న దళిత కుటుంబం ఉంటే వారికి మొత్తంగా మూడు ఎకరాలు ఉండేలా వారికి కేటాయిస్తాము. ఎకరం ఉంటే రెండు ఎకరాలు, రెండు ఎకరాలుంటే ఒక ఎకరం, రెండున్నర ఎకరాలుంటే అర ఎకరం కొని ఇస్తాము. మొత్తం మూడెకరాలు ఇవ్వాలనేది మా పద్ధతి.

గతంలో ఇచ్చిన అసైన్డ్ భూములు కాని లేదా ఇతరత్రా కొనిచ్చిన ల్యాండ్ పర్చేజ్ క్రింద ఇచ్చిన భూములు కాని ఈ ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న ఎఫర్ట్ కాని వీలైనంత ఎక్కువ దళిత కుటుంబాలు మూడెకరాల భూమి కలిగి ఉండాలనే ప్రభుత్వ సదాశయం తప్ప ఇంకొకటి కాదు. సబ్ ప్లాన్ క్రింద మనకు దండిగా డబ్బులున్నాయి. ఆర్థిక మంత్రిగారు ఇప్పుడు చెప్పారు. మేము ఎక్కడా గొప్పలకు పోలేదని చెప్పారు. మొత్తం స్టేట్ ఓన్డ్ రెవిన్యూ పరిగణనలోకి తీసుకొని రూ.99వేల కోట్లకు వచ్చింది. మంత్రిగారు చాలా డీటెయిల్డ్‌గా చెప్పారు. సెంట్రల్ ప్లాన్, మా ప్లాన్ ఏమిటనేది మంత్రిగారు సవివరంగా చెప్పారు. కొత్త బడ్జెట్‌కు సంబంధించి ఆర్థిక శాఖ అధికారులను అభినందిస్తున్నాను. నేను వారిని అడిగాను. గత సంవత్సరం కన్‌ఫ్యూజన్‌లో ఉన్నాము. ఈసారి ఎలా అని అడిగాను. సార్ ఐదారు రోజులు టైమ్ ఇస్తే దివారాత్రం కష్ట పడతాము. సెంట్రల్ ప్రవేశ పెట్టిన తరువాత మన బడ్జెట్ రూపకల్పన చేద్దామని సెంట్రల్ బడ్జెట్ కోసం మేము వేచి ఉన్నాము. అది వచ్చిన తరువాత చాలా జాగ్రత్తగా ఒళ్లు దగ్గర పెట్టుకొని లెక్కలన్నీ సభ ముందు పెట్టాము. ఎస్‌సి సబ్‌ప్లాన్‌లో దండిగా డబ్బులున్నాయి. అందరి గౌరవ సభ్యులకు నా మనవి ఏమిటంటే తమ తమ నియోజక వర్గాలలో తమరు తీసుకురండి. ఎవరైతే ఎన్‌ఆర్‌ఐలు, బడా బిజినెస్ మెన్‌లు ఉన్నారో వారిని నేమ్ సేక్‌గా భూములు పెట్టుకొని ఉన్నారు.

2.00 మ. మొన్ననే నా దగ్గరకు ఒకాయన వచ్చాడు. అతను వరంగల్‌లో యశోధ హాస్పిటల్ నడుపుతున్నాడు. మాకు 1012 ఎకరాల భూమి ఉంది, మీరు చేపట్టిన కార్యక్రమం మేరకు ఆ భూమి 4 మంది రైతులకు వస్తుంది, ఉచితంగా ఇవ్వము, మీరు చెప్పిన ధరకు ఇస్తామని అన్నారు. ఇంత ధనవంతుడివి, నువ్వు డబ్బు ఏమి చేసుకుంటావు అనంటే, మా దళితులకు భూమి వస్తుంది, ఆ వచ్చిన డబ్బును గ్రామ పంచాయతికి ఇచ్చి, ఏదో ఒక డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కోసం ఖర్చు పెట్టే విధంగా చూస్తాను అన్నారు. ఈ విధంగా కూడా కొంత మంది భూములు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. అదే విధంగా మీ నియోజకవర్గాలలోని, గ్రామాలలో ప్రజలను ఎంకరేజ్ చేయండి. ఎన్ని అప్లికేషన్లు తెచ్చి ఇచ్చినా మేము డబ్బు పెట్టి భూములు కొని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. మాకు చిత్తశుద్ధి ఉంది. దయచేసి ఆ విధంగా చేయమని కోరుతున్నాను. శాసనసభ్యులే అసైన్‌మెంట్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు కాబట్టి అన్ని నియోజకవర్గాలలో రెవ్యూ చేయండి. దళిత కుటుంబాల సముద్ధరణ కరెక్ట్‌గా జరగాలంటే ఇదొక మంచి ప్రోగ్రామ్ అనే అభిప్రాయం మాకుంది. ఇది మంచి కార్యక్రమం కాబట్టి అందరూ సహకరించాలని కోరుతున్నాను. అన్ని జిల్లాలకు నిధులున్నాయి, ఎక్సెప్ట్ ఫర్ మెదక్. ఈ స్కీములన్నీ అమలు చేయించాలని, సబ్ ప్లాన్ నిధుల మానిటరింగ్ కోసం సాంఘిక సంక్షేమ శాఖ పోర్ట్‌ఫోలియోను నా దగ్గరే పెట్టుకున్నాను. ఎస్‌సి వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ పోర్ట్‌ఫోలియోలను నా దగ్గర పెట్టుకున్నాను. హైదరాబాద్‌ను దృష్టిలో పెట్టుకొని, మాస్టర్

ప్లాన్ ప్రిపేర్ చేయించాలని అర్బన్ డెవలప్‌మెంట్ పోర్ట్‌ఫోలియోను కూడా నా దగ్గరే పెట్టుకున్నాను. ఈ రెండు సెక్షన్ల వారు తీవ్రంగా అన్యాయానికి గురయ్యారు. వాళ్లకు న్యాయం చేయాలనే సదుద్దేశ్యంతో నా దగ్గర ఆ పోర్ట్‌ఫోలియోలను పెట్టుకున్నాము. దీంట్లో లోపాలు వెతకడం కంటే నిర్మాణాత్మకమైన సలహాలివ్వండి. మీ నియోజకవర్గాలలో ప్రజలను మోటివేట్ చేసి భూములు ఇప్పించండి, కొనడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎకరం భూమి ఉన్న వారికి ఇంకొక రెండెకరాల భూమిని ఇప్పించండి, ఎకరంనర ఉన్న వారికి ఇంకొక ఎకరంనర ఇప్పించండి. ఆ విధంగా భూములను ఇప్పించండి, ప్రభుత్వం కొనడానికి సద్ధంగా ఉంది. జీవన్‌రెడ్డి గారు మంచి సలహా ఇచ్చారు. మేము దానిని పాజిటివ్‌గా తీసుకుంటాము. గతంలో ఇచ్చిన భూములకు, బోర్లు, బావులు, వసతులు ఇవ్వాలి కదా అన్నారు. అది వంద శాతం కరెక్ట్. ఆ భూమి నిరుపయోగం కాకూడదు. అది ఒక ఎకనామిక్ యూనిట్ అవ్వాలి. గతంలో ఇచ్చిన అసైన్డ్ భూములకు సంబంధించి, పెద్ద కుమతాలకు ప్రాధాన్యతనిచ్చి, అక్కడ బోర్లు ఏర్పాటు చేయించాలా, లెవలింగ్ చేయించాలా అనేవి చూసి, ఏమి చేస్తే బాగుంటుందో ఆలోచించి ఆ విధంగా చేస్తాము.

అధ్యక్షా, జీవన్‌రెడ్డి గారు హౌసింగ్ గురించి మాట్లాడారు. పోయిన సంవత్సరం మేము హౌసింగ్ కార్యక్రమం టేకప్ చెయ్యలేదు. ఇంటెన్షనల్‌గానే చెయ్యలేదు. ఈ సంవత్సరం టేకప్ చేస్తాము. వంద శాతం కొత్త కాలనీలు ప్రారంభిస్తాము. మేము చెప్పినట్లుగా రెండు పడక గదుల ఇళ్లు కట్టిస్తాము. మంచిగా నిర్మిస్తాము. త్వరలోనే వాటి నిర్మాణాలను చూస్తారు. పాత ఇళ్ల గురించి జీవన్‌రెడ్డి గారు అడిగారు. అందులో జెన్యూన్ కేసులున్నాయి, ఇన్‌జెన్యూన్ కేసులు కూడా ఉన్నాయి. దానికి సంబంధించి సీఐడి రిపోర్ట్ త్వరలోనే వస్తుంది. న్యాయమైన లబ్ధిదారుల ఇళ్లను తప్పనిసరిగా పూర్తి చేస్తాము. ఏ ప్రభుత్వం ఆ కార్యక్రమాన్ని చేపట్టినా, వారికి అన్యాయం జరగనివ్వము. వారికి డబ్బు సమకూరుస్తాము. ఎట్లా సమకూరుస్తామంటే, ఇన్‌జెన్యూన్ కేసుల నుండి ఇప్పిస్తాము. ఎవరైతే దొంగతనం చేశారో, ప్రభుత్వ సొమ్మును దోచారో, వాళ్ల ముక్కు పిండి వారి దగ్గర నుండి రికవరీ చేసి ఆ డబ్బుతో మిగిలిన వారి ఇళ్లను పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, సింగరేణి సంస్థ గురించి చెప్పారు. మేము ఆదేశాలిచ్చాము. ఇంప్లిమెంటేషన్‌లో డిలే అయి ఉండొచ్చు. వాలంటరీ రిటైర్డ్‌మెంట్ తీసుకున్న ఉద్యోగుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాల్సిందే. సింగరేణి యాక్టివిటీ పెరగబోతుంది. ఉద్యోగాలకు కొరత ఉండదు. బయ్యారం మైన్స్ దగ్గర స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా సంస్థని ఏర్పాటు చేయాలని కోరాము. అప్పటి యుపిఏ ప్రభుత్వం దానికి సంబంధించి ఫీజ్‌బిలిటీ గురించి స్టడీ చెయ్యాలని అన్నారు. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా వాళ్లు చాలా పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. నేను సంబంధిత మంత్రి గారికి కూడా చెప్పాను, తమరు చేస్తామంటే చెయ్యండి, మాకు బ్రహ్మాండంగా, బొగ్గు మైనింగ్ చేసే సింగరేణి సంస్థ ఉంది, ఫైస్కిల్స్ ఉన్న సింగరేణి సంస్థ ఉందని చెప్పాను. బయ్యారం మైన్స్‌కు సంబంధించి రక్షణ స్టీల్ సంస్థ వారు చిన్న లిటిగేషన్ పెట్టారు. మేము ఫైట్ చేస్తున్నాము. Once that fight is over in the High Court, సింగరేణి సంస్థ వారే మైనింగ్ యాక్టివిటీ చేస్తారు. మేము మైన్స్ లీజుకు ఇవ్వము, అమ్ముకోము. సింగరేణి కంపెనీ ప్రభుత్వ కంపెనీ. ఎవరైతే బయ్యారంలో స్టీల్ పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వస్తారో, వారికే ఆ ఓర్‌ను మార్కెట్ రేటుకి సప్లై చేస్తాము. సింగరేణి సంస్థ ఉద్యోగాల గురించి అనుమానం అక్కరలేదు. మనం ప్రైవేట్ వాళ్లతో పోటీ పడే అక్కర ఉంది కాబట్టి ఆ కంపెనీకి నేను ఆదేశాలిచ్చాను. ఎండి గారు రెండు దేశాలకు వెళ్లారు. ఇంకా బృందం ఇతర దేశాలకు వెళ్తారు. మొజాంబిక్, ఆస్ట్రేలియా, ఇండొనేషియాలలో కూడా మైన్స్‌ను లీజుకు తీసుకోండి, కంపీట్ చెయ్యండి, డబ్బు సంపాదించండి ఎక్కువ ఎంప్లాయ్‌మెంట్‌కి అవకాశం ఉందని చెప్పాము. వారు ఆ దిశగా స్టెప్స్ తీసుకుంటారు. వంద శాతం సింగరేణి సంస్థలో ఉద్యోగాలిప్పిస్తాము, నేను పర్సనల్‌గా రెవ్యూ చేసి చర్య తీసుకుంటాను.

అధ్యక్షా, బీడి వర్కర్ల గురించి మాట్లాడారు. ఒక కుటుంబానికి ఒక బెనిఫిట్. అది ధర్మమైన ముచ్చట. లగ్జరీ కోసం పెన్షన్లు ఇవ్వడం లేదు. కనీసం వారు పచ్చడి మెతుకులన్నా తినాలని పెన్షన్లు ఇస్తున్నాము తప్ప వారి సోకులకి, లగ్జరీలకు పెన్షన్లు ఇవ్వడం లేదు. ఒక బీడి కార్మికురాలికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి వెయ్యి రూపాయల పెన్షన్ వస్తుంటే ఆమెకి మనం పెన్షన్ ఇవ్వము. 18 ఏళ్ల వయసు దాటిన వారికి, పెన్షన్లు ఇవ్వకుండా మిగిలిపోయిన బీడీ కార్మికులందరికీ వంద శాతం పెన్షన్స్ ఇస్తాము. మిగిలిపోయిన వారుంటే మా దృష్టికి తీసుకురండి, మేము ఆల్‌రెడీ కలెక్టర్లకు ఆదేశాలిచ్చాము. వారిని వంద శాతం కవర్ చేస్తామని మనవి చేస్తున్నాను. అంగన్‌వాడీ మహిళలకు సన్నబియ్యం సరఫరా గురించి మాట్లాడారు. సన్నబియ్యం గురించి ఈ దొడ్డు రాజులు పరిపాలించినప్పుడు యాదికే రాలేదు అధ్యక్షా. కాంగ్రెస్ రాజులు మహా దొడ్డు రాజులు. ఇన్ని సంవత్సరాలు పరిపాలించినా వారికి ఈ విషయం

యాద్‌కి రాలేదు. ఈటెల రాజేందర్ సన్నగానే ఉంటాడు, నేను కూడా సన్నగానే ఉంటాను. దొడ్డుగున్న వారు దొడ్డు బియ్యం ఇచ్చారు, సన్నగా ఉన్న మేము సన్నబియ్యం ఇస్తున్నాము. ఇప్పుడే ఆ పథకం మొదలుపెట్టాము. హాస్టల్ పిల్లలకు ఇస్తున్నాము. ఆ విషయానికి సంబంధించి దొంగలు దోచుకుంటున్నారని పేపర్‌లలో చూస్తుంటే బాధ కలుగుతుంది. దానిని సెటిల్ చేసి, ఇంకా ఏ రంగాలకు విస్తరించాలో ఆలోచించి చేస్తాము. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే మహిళలు పేద తల్లులు. వారికి కడుపునిండా అన్నం పెడితే మంచిది. మహా అయితే ఇంకొక వంద కోట్ల రూపాయలు ఎక్కువ అవుతుంది. తప్పకుండా నెలా, రెండు నెలల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు సన్నబియ్యం సరఫరా చేస్తామని, వారిని కూడా సంతోషపెడతామని తెలియజేస్తున్నాను. రేపే చేస్తామంటే, మళ్లీ మమ్మల్ని పట్టుకుంటారు. రెండు, మూడు నెలలు అవుతుంది. ఇంకా లెక్కలు వేసుకోవాలి, సవరించుకోవాలి, అడిషనల్ బడ్జెట్ సమకూర్చుకోవాలి. రెండు, మూడు నెలల్లో తప్పకుండా వంద శాతం వారికి సన్నబియ్యం ఇస్తాము. ఎందుకంటే టై అప్ కూడా చేసుకోవాలి. బియ్యం లభ్యత కూడా చూసుకోవాలి.

అధ్యక్షా, రైతుల ఆత్మహత్యల గురించి చెప్పారు. ఆ విషయంలో అందరూ బాధపడుతున్నట్లు ప్రభుత్వం కూడా బాధపడుతుంది. వాటిని నిరోధించాలి. అది మన రాష్ట్రానికి అవమానకరం. అనుకోకుండా ఎవరైనా రైతులు చనిపోయినట్లయితే, ఎగ్జిస్టింగ్ స్కీమ్ మనకు ఉంది. జిల్లా కలెక్టర్లు దానిని ఇంప్లిమెంట్ చేస్తున్నారు. మీ ప్రాంతాలలో ఎక్కడైనా మిస్సింగ్స్ ఉంటే, you please bring it to the notice of the Government. తప్పకుండా ఆ కుటుంబాలను ఆదుకుంటాము. ఆల్‌రెడీ ఆ స్కీమ్ ఉంది. అయిదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వము, ఇప్పుడున్న స్కీమ్ కంటిన్యూ అవుతుంది. భర్తలను వదిలేసిన వితంతువులకు పెన్షన్స్ ఇవ్వమని అడిగారు. అది మొదలుపెడితే సమాజంలో పెద్ద కంపు లెగుస్తుంది. భార్యలు అలిగి ఊ అంటే నిన్ను విడిచిపెడతాను అనే ప్రమాదం వస్తుంది. అది డేంజర్. వాళ్లను ఆదుకుందాము కాని ఆ పేరుతో కాదు. ఇంకో పేరు పెడదాము, ఆల్టర్నేటివ్ ఆలోచిద్దాము. ఆ విషయమై నేను షార్ట్ పీరియడ్‌లో మళ్లీ మీతో డిస్కస్ చేస్తాను. వారిని ఆదుకునే అవసరం ఉంటే తప్పకుండా ఆదుకుందాము. భర్తలు వదిలేసిన స్త్రీలు బీపిఎల్‌వారు ఉంటారు, ధనవంతులు వదిలేసిన వారు ఉంటారు. కొన్ని ఇబ్బందులున్నాయి. దాని గురించి మనం ఆలోచన చేద్దాము. జీవన్ రెడ్డి గారు ఒక విషయాన్ని గమనించాలి. నేను మొన్న ఒక జిల్లాకు వెళ్లినప్పుడు ఒకాయన తగిలాడు. అందరికీ మంచిగానే ఇచ్చావు సార్, బాగానే ఉంది, ఇంకొక్కటి ఉంది సార్ అన్నాడు. ఏమిటి అని అడిగితే, ఉద్యోగస్తులు, వారి తల్లిదండ్రులకు డబ్బు పంపించడం లేదు కాబట్టి వారికి కూడా పెన్షన్ ఇవ్వండి అన్నాడు. ఉద్యోగస్తుల తల్లిదండ్రులకు కూడా పెన్షన్ అంటే ఎట్లా? ఇంటికో వెయ్యి రూపాయలిస్తే పోతుంది కదా, ఈ పంచాయతీ అంతా ఎందుకు అని అన్నాను. అట్లా కాదు సార్ అని మళ్లీ అడిగాడు. ఉద్యోగస్తులు తల్లిదండ్రలకు డబ్బు ఇవ్వకపోతే ప్రభుత్వంలో చట్టాలున్నాయి. ఎట్ సోర్స్ జీతంలో కట్ చేసి వారి తల్లిదండ్రులకు పంపించవచ్చు. మీ నియోజకవర్గాలలో ఆ విధంగా కేసులున్నట్లయితే ఆ జాబితా ప్రభుత్వానికి ఇవ్వండి. తల్లిదండ్రులను విస్మరిస్తున్న దుర్మార్గపు ఉద్యోగులున్నట్లయితే, వారి జీతంలో నుండి కట్ చేసి ఆ తల్లిదండ్రులకు వెయ్యి రూపాయలను పంపిస్తామని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, జీవన్‌రెడ్డి గారు ఇంకొక మంచి మాట చెప్పారు. తప్పకుండా దానిపై ఫైట్ చెయ్యవలసిందే. కృష్ణపట్నం విద్యుత్ ముఖ్యమంత్రి గారు వద్దన్నారు, సీలేరు సంగతి ఏమిటి అన్నారు. సీలేరు విద్యుత్‌కి సంబంధించి మనం ఫైట్ చెయ్యవలసిందే, చేస్తాము కూడా. కృష్ణపట్నం విద్యుత్ నుండి తప్పించుకోవడం మాత్రం చాలా అదృష్టం. నేను మొన్ననే చెప్పాను. చంద్రబాబు నాయుడు గారు మనకు మంచి సహాయం చేశారని చెప్పాను. సంవత్సరానికి రెండున్నర వేల కోట్ల రూపాయలు మనకు మిగులుతాయి. ఆ పీడా వదిలినందుకు అధ్యక్షా. ఒక పది రోజులు మనం కష్టపడితే పడొచ్చు, ఆ పరిస్థితి కూడా రానివ్వము, మేము విశ్వప్రయత్నాలు చేస్తున్నాము. ఈ ఒక్క సీజన్ దాటివేస్తే సరిపోతుంది. మార్చి 20 నుండి ఏప్రిల్ 20 లోపు వరకే మనకు క్రిటికల్ పీరియెడ్. వరిచేలు కోతకు వస్తాయి. అందువల్ల ఆ ముప్పై రోజులే మనకు క్రూషియల్‌గా ఉంటుంది. దానికి తగినట్లుగా టైఅప్ చేశాము. కేరళ రాష్ట్రం నుండి 500 మె.వా విద్యుత్‌ని కొన్నాము. ఉత్తర్వులు రాబోతున్నాయి. మనకు గ్యాస్ అలకేషన్ కూడా జరిగింది. దాని ద్వారా 300 మె.వా వస్తుంది. గాయత్రి పవర్ స్టేషన్ మనకు 270 మె.వా విద్యుత్‌ని ఇస్తుంది. ఇంకొక 166 మె.వా వారి దగ్గర ఉంది. దాన్ని కూడా అడిగాము. అది కూడా వస్తే మనకు కరెంట్ కోత ప్రశ్నే ఉండదు. ఈ సీజన్ దాటిపోతే మనం గట్టెక్కినట్లే. కృష్ణపట్నం విద్యుత్‌కి సంబంధించి సంవత్సరానికి రూ. 2500 కోట్లు మనకు మిగులుతుంది. సీలేరు పవర్ గురించి మనం ఫైట్ చేద్దాము, అవసరమైతే న్యాయపోరాటం చేద్దాము. కేంద్రప్రభుత్వం వద్దకు

ఆల్‌పార్టీ డెలిగేషన్‌ని తీసుకెళ్దామని అనుకుంటున్నాము. ప్రధాన మంత్రి గారి దగ్గర, పవర్ మినిస్టర్ గారి దగ్గర మనం కలిసి రెయిజ్ చేద్దాము. సీలేరుకు సంబంధించి మన హక్కులను సాధించుకునే ప్రయత్నం చేద్దాము.

2.10 మ. SRI AKBARUDDIN OWAISI: Madam Deputy Speaker, I had raised some important issues regarding the finances of the state and also about the Minorities. In the reply given by the Hon'ble Finance Minister, most of the points of concern which were raised by me were not replied. I would like to seek clarification on this.

Firstly, I have requested for release of funds to Minorities Welfare Department through green channel. The reason is, in the green channel only Shadi Mukbharak Scheme is covered and the rest of the schemes are not covered. I do understand and realize that it will take time for the state Government to make Minorities Sub Plan. Till the time the Sub Plan comes into force if the green channel can be provided to Minorities welfare it would be good and the funds would be utilized.

I have also asked what are the measure to be taken for augmentation of staff for Minorities Welfare department at Secretariat, Commissionerate, Wakf Board and the various organizations like Finance Corporation, District Minorities Welfare Officers, etc because there is not a single permanent employee in Minorities Welfare department. If Rs.1000 crore needs to be spent then we require staff to implement the schemes. I have also made a demand to the Government to issue orders for adopting Rs. 6 lakh per annum income ceiling for determining creamy layer for Minorities students as in case of BCs because the 6 lakh creamy layer has been fixed by the Government of India and this is being getting implemented for BCs. If 6 lakh same creamy layer is fixed for Minorities also it will be a very big benefit for the Minorities community. I hope that the Government would react positively on this demand.

I have also demanded for more residential schools and pre matric and post matric hostels for Minorities and revival of pre matric state scholarship and raising the quantum of scholarship amount. The reason is, the pre matric scholarship have been stopped from 1st standard to 5$^{th}$ standard and from 5$^{th}$ standard to 10$^{th}$ standard because these pre matric scholarships are not there in SC and ST communities. The reason for these scholarships not being there in SCs and STs is that they have many hostels but Minorities students do not have hostels and it was found out in a survey conducted by the erstwhile Andhra Pradesh that the school going children in Minorities community are 18 lakh. Now after the bifurcation of state in Telangana State, I am sure it will be only 10 lakh and Government of India is giving Rs.53 crore. This year budget also we have received Rs.50 crore and if we decide to give Rs.5000 also as pre matric scholarship for 10 lakh people, I think this amount would be sufficient and if some matching grant/ some amount/ some share from the State Government is provided then all the school going Minorities students will be getting scholarship. Hon'ble Minister has not said anything about this. We have funds. We do not need any special allocation for that. So, if this is being given, I think this will give a very positive message to the Minorities community in the entire state.

I have also demanded for study circles and guidance cell for minorities, lands for landless minorities, non statutory benefits for muslim minority on par with SC converted Christians, zero interest micro loans for Minorities. Zero interest micro loans are necessary for Minorities. That also has not been addressed by the Hon'ble Finance Minister. I have also sought for relaxation of conditions for availing Shadi Mubarak Scheme and regularization of Urdu Vidya Volunteers, contract teacher and lecturers and also employees working in Urdu Academy for computer training and their services should be regularized and their salaries should also be increased. That issue has also not been addressed by the Hon'ble Finance Minister.

I have requested for Optional language as Urdu in all schools i.e., in private and in Government schools. At the time of merger of Hyderabad state into Indian Union and also at the time of merger of Hyderabad into Andhra Pradesh, we had 3 language formula, in which a student can chose Urdu as second language. That has been taken away and it is not being implemented. Already laws are existing, G.Os., are existing but they need to be implemented. I had requested for that. We have made a representation to the Hon'ble Chief Minister about the representation given by Zamia Nizamia, which is celebrating 130 years, for construction of auditorium. They have made a request to give it

from grant- in- aid and nothing has said by the Hon'ble Finance Minister on this.

I have also mentioned about Darga Hussain Shah Valli Wakf. We do not want to disturb the ongoing activities going on in wakf land at Husain Shah Valli, whether Microsoft, IFB, Imar or Wipro, but the vacant land which is there that should be handed over to Wakf Board and an amount should be fixed to Telangana Wakf Board. I say this because right now Wakf Board has Rs.30 crore and Rs.30 crore is the money of Andhra Pradesh Darga by name Isak Manni. After the bifurcation of Wakf Board that entire amount will go to Andhra Pradesh and Telangana Wakf Board will be left with no money. Whatever amount is there that amount should be recovered from the Lanco Hills or from Microsoft or from IFB and handed over to Telangana Wakf Board for the Wakf Board.

My learned friend Mr. Laxman saab will also agreed that in Hyderabad city and also in rural areas, the problem which is being faced by everybody i.e., from Muslims, Christians, Hindus is that we do not have burial grounds and crematoriums. That is very important. Sir, the Government has been very generous in allotting lands for industrial development. I request the Government to kindly allot one acre of land in every district headquarters to burial grounds. In Hyderabad also we need burial grounds. There is no place to bury. I had made a representation to the Hon'ble Revenue Minister and Dy.Chief Minister that there is one wakf land admeasuring 220 acres, which is very much there in Hyderabad city i.e., Old City i.e., Fakir Mullah Darga. I fought the case in the Revenue Court. We have won the case and the Court has given orders to change the records from the Government land to Wakf land. Out of 220 acres, at least 50 acres could be given for burial grounds. We do not have to give any Government land. It is a Wakf land. So, these are some issues which need to be addressed.

Sir, we welcome the Government's move of declaring holiday for Eid and also for Christmas. At the same time, I have requested and demanded that the Government may declare a holiday for Shivratri also on same lines of Eid and other holidays because on Shivratri, my hindu friends and hindu brothers fast in the day time and they are awake the whole night and on the next day they have to go for duties and jobs. Kindly if a holiday could be declared for Shivratri, it will give a very good message. I also request that on the lines in which Yadagiri Gutta temple is getting developed, the Government could please make a ramp for Hazrat Baba Sharfuddin Saab Pahadi dargah. That issue has also not been addressed.

In the erstwhile Andhra Pradesh my party had made a representation and the Andhra Pradesh Government has agreed to construct a new Haz House Building and a training centre at Baba Sharfuddin Darga and Rs.3.00 crores were also sanctioned. If the Government could react positively on this and a new Haz house is constructed there, it will be very good.

2.15 మ. If the Government could react positive on this and a new Haz House could be constructed there, it will have some other skill developmental activities, it will be very good.

There is only one single Orphanage in Hyderabad City by name Anis Gruha. The erstwhile Government of Andhra Pradesh – the then Hon'ble Chief Minister has approved and said that the adjacent land which belongs to PWD – R&B Department – one thousand or two thousand square yards of land would be given for development and for construction of an Orphanage. It is a single Orphanage – Muslim Orphanage in the entire State of Telangana. We don't need any funds for construction because in Ramjan Zakarath Money – more than Rs.200.00 crores every year people will contribute, and given to Orphanage, only land could be given and then the construction can be taken up over there.

I have also made a request, on the same lines as Yadagiri Gutta Temple is being developed. The major Church should also be developed and it will be very good. I hope the Government would act on that. We have also made a demand that Quli Qutub Shah – old City development. We want Rs.100.00 crore for development because it has become sick and it is not functioning. Kindly just allot to Quli Qutub Shah and from Quli Qutub Shah whatever amount is provided we will take only for construction of colleges like Falaknuma Junior College – one at Golconda and one at Malakpet – Chenchalguda College – Junior and Degree College – nice and lovely buildings can come because there is a very serious issue and this has not been addressed. I hope that the Government would react on that.

I would also like from the Hon'ble Finance Minister to spell out how he is going to meet the target of increased revenues from VAT, Stamps & Registration, State Taxes, MV Tax, Land Auction, Royalty and Mineral Cess, and Police Challans. That has also not been stated.

I have a doubt. Power tariff hike seems to be inevitable. Telangana State Electricity Regulatory Commission passed an order on the tariff proposal of Northern and Southern Power Distribution Companies of Telangana State for the financial year 2015-16. That has also not been spelt out. How will the Discoms meet their net revenue deficit after tariff hike of Rs.3129.00 crores after having taken tariff hike of Rs.1089.00 crores and subsidty of Rs.4257.00 crores under the State Budget for 2015-16.

I have also stated about CAG Audit Report on the land allotments. The erstwhile Government has left and right allotted our State land for industrial growth to many industries. For that we need to have an enquiry. At the same time we have to be cautious and see that they did not give bad signal to Industrial Development Board, but at the same time we need to enquire upon whether the land was used for the purpose for which it was allotted and whether they were generating that much employment or not.

I have asked the Hon'ble Finance Minister – how he would realize the additional revenue of Rs.20,287.00 crores from State Taxes and Non Tax Resources without further imposing the taxes, since the shortfall in Central and State Revenues is likely to be more than Rs.40,000.00 crores and there is no way to bridge the huge gap. I want to know whether the Government has any alternative of imposing steep cut of State Plan and Non-Plan spending of the current year.

I would also like to know from the Hon'ble Finance Minister whether he would stick to the Revised Estimate of 2014-15 and whether he would spell out about the real status of State Finances. This is very important since I have asserted basing on the figures available with me which I had got from Finance Department that the State expenditure would not be more than Rs.50,000 crore in ten months' period of 2014-15. I want to know from the Hon'ble Finance Minister as to what he is doing to meet the shortfall of Central Grants under Plan and Non-Plan realization of FRBM Borrowing Limits to the extent of Rs.20,227.00 crores in current Financial year. I would like to know from the Hon'ble Finance Minister to indicate the extent of shortfall in the State Taxes and non Taxes revenue and also whether any measures have been taken to overcome the shortfall immediately.

So many issues are there. I hope that the Government would give some positive reply because the Hon'ble Finance Minister spoke so long, but not a single point of mine was clarified. I am not criticizing. I have seen the Demands in the Book. Hon'ble Chief Minister stated that Secretariat would be shifted to Kukatpally or Erragadda. I have also seen that funds have been allotted for construction of Boundary Wall for Chest Hospital and that funds have been allotted for construction of a Medical College at Chest Hospital. The Hon'ble Chief Minister says this and the Books are saying another thing. I would request the Government – if the Government is coming up with Secretariat at Erragadda – please don't shift Chest Hospital. My request is – please don't shift Chest Hospital. In Old City we have a lot of land. Let the Chest Hospital be in Old City and this will help the people of Hyderabad.

Thank you for giving me this opportunity for clarifications.

2.30 ప.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు: అధ్యక్షా, అక్బరుద్దీన్ ఓవైసీ గారు కొన్ని విషయాలు లేవనెత్తారు. వారు నిన్న ముస్లిం సోదరుల గురించి వారు కొన్ని విషయాలు చెప్పడం జరిగింది. అదే విధంగా ఫండ్స్ విషయం కూడా చెప్పడం జరిగింది.



I am assure you. I have already discussed with the Department. Whatever immediate requirement is there, whether it is 200 or 300 staff, the Government will issue orders positively to recruit the said number of staff. One more thing which I have assured in the Council, Madam, I am bringing it to the notice of the Hon'ble Member.







2.45 మ.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, నేను ముఖ్యమంత్రిగారికి ఎక్కువ శ్రమ ఇవ్వదలచుకోలేదు. మా వాళ్లు అడిగిన వాటికి ముఖ్యమంత్రిగారు సమాధానం ఇచ్చారు. ఆర్థిక శాఖకు సంబంధించిన సబ్జక్టు. మొత్తం సభకు సంబంధించి, బడ్జెట్‌కు సంబంధించి, ఇప్పుడు మీరు చెప్పే వివరాలకు అన్నిటికీ సంబంధించిన అంశం.

మీరు బడ్జెట్‌కి సంబంధించి సమాధానం ఇచ్చే దానిలో వివిధ పథకాలను ఏర్పాటు చేసి, ఆ పథకాలను ప్రజలకు అందించి సుఖ సంతోషాలు కలిగించే విధంగా, ప్రభుత్వం చేయబోతున్న విషయం సవివరంగా, సోదాహరణంగా గంభీరంగా తెలియ చేస్తూ మాట్లాడారు. సంతోషము. అవన్నీ కావాలనే మేము కోరుకుంటున్నాము. కాని మా సందేహం, మీరు చెప్పిన పథకాలన్నిటినీ చేయడానికి మీరు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేటాయించినటువంటి కేటాయింపులు ఒనగూరుతాయా, లేదా? ఒనగూడితే మీరు చెప్పినవన్నీ జరుగుతాయనేటువంటిది మేము భావించడం కాదు, ప్రజలు కూడా భావించడానికి వీలుగా ఉండాలి.

మీరు చెప్పిన సమయంలో నేను సభలో లేను. ప్రక్కన రూమ్‌లో కూర్చుని వింటున్నప్పుడు, ముఖ్యమంత్రిగారు మా ఖర్చు సుమారు 60 శాతం వరకు చేరిందని అన్నారు. అంటే 60 శాతం ఖర్చు పెట్టామన్నప్పుడు గత సంవత్సరం పెట్టిన ప్లాన్ బడ్జెట్‌లో రూ.48వేల కోట్ల మీరు 60 శాతం పెట్టారంటే రూ. 30 వేల కోట్లు దాటలేదు. ఇంకా ఎక్కువ ఉందని అర్థం .

మీరు చెప్పిన దానిలో ఇప్పటికి మాకు వచ్చిన డబ్బు ఈ రెండు నెలల్లో వచ్చేది సుమారు రూ.30 వేల కోట్లు ట్యాక్సు రెవిన్యూలో వస్తుందని చెప్పినట్టుగా నేను విన్నాను. ఒకవేళ తప్పుంటే సరి

చేసుకుంటాను. నేను బడ్జెట్ అంశం పైన మాట్లాడుతున్నప్పుడు కూడా మీకు ఈ సంవత్సరంలో ఎనిమిది నెలలకు వచ్చిన దానితోపాటు వచ్చేనాలుగు నెలలు కలిపి పన్నెండు నెలలకు జమ చేసుకున్నా మీకు రూ.30 వేల కోట్లు మాత్రమే వస్తుంది. కాని దాని మీద ఆ ట్రెండ్‌ను మీరు పొడిగిస్తే దానికి మీకు రూ.50వేల కోట్లు మాత్రమే ట్యాక్స్ రెవిన్యూ వస్తుంది. ఆ రూ.50వేల కోట్ల మీద మనకున్న నిబంధనల మేరకు ఇన్‌ఫ్లేషన్ 6 శాతం పెరుగుతుందనుకుంటే ఆ తరువాత గ్రోత్ రేటు 5 నుండి 8 శాతం మాగ్జిమమ్‌గా తీసుకుంటే 8+6=14 అంటే ఇంకా ఒక శాతం కలిపితే హయ్యర్‌సైడ్ 15 శాతం అవుతుంది. అంటే రూ.30 వేలకోట్లు వచ్చింది, అంటే రూ. 50వేల కోట్లలో 15 శాతం వేసుకుంటే వస్తుంది. కాని మీరు రూ.59 వేలు కోట్లు ట్యాక్స్ రెవిన్యూలో వేశారు. అందుకే నేను చెప్పినటువంటిది సుమారు రూ.8.5 వేల కోట్లు మీరు సాధించడం వీలు కాదు. ఏ విధంగా ఈ గ్యాప్‌ను పూరిస్తారు? ఈ పథకాలను ఎలా పూర్తి చేస్తారు? లేదా ఇప్పుడే మిత్రులు చెప్పినట్టుగా ట్యాక్స్ పెంచబోతున్నారా? పెంచే ఉద్దేశ్యం ఉండి ఆ విధంగా పెట్టారా? నాన్ ట్యాక్స్ రెవిన్యూ క్రింద రూ.22వేల కోట్లు బడ్జెట్‌లో పెట్టారు. దానికి సంబంధించి స్పష్టంగా ఆ రోజు చెప్పాను.

ఈ సంవత్సరం వచ్చింది మీకు రూ.2198 వేల కోట్లు. దానిలో సపోజ్ పన్నెండు నెలలకు మూడు లేక మూడున్నర వేల కోట్లు వస్తుందనుకుంటే అందులో 20 శాతం పెంచుకుంటే, నాన్ ట్యాక్స్ రెవిన్యూలో మీకు వచ్చేది సుమారు రూ.4వేల కోట్లు. కాని నాన్ ట్యాక్స్ రెవిన్యూలో ఉన్న రూ.13500కోట్లు భూమి క్రమబద్దీకరణ + అదర్ మొబిలైజేషన్ కలిపి వస్తుందని ఊహించుకొని పెట్టారు. ఆ విషయంలో కూడా హయ్యర్ సైడ్‌నే ప్రభుత్వం ఎలా నడపాలి, ప్రభుత్వం ఎలా రెవిన్యూ సేకరించాలి, ప్రభుత్వానికి ఉపాయం ఉండాలి. దానికి సహకరిస్తాము. కాని రూ.13500కోట్లలో మీకు రూ.3500కోట్లు కూడా వస్తుందో, రాదో తెలియదు. కొంతమంది అసలు అది కూడా రాదని అంటున్నారు. అందులో రూ.10 వేల కోట్లు రాదు, ట్యాక్స్‌లో, నాన్ ట్యాక్సులో తగ్గుతుంది. సుమారు 13 వేల కోట్లు నాన్ ట్యాక్సులో రాదనే ఊహ మాకు ట్రెండ్సు బట్టి కనిపిస్తుంది. అక్కడ ట్యాక్సు రెవిన్యూలో సుమారు రూ8.5 వేల కోట్లు రావడానికి 15 శాతం పెంచుకున్నా, 34 శాతం పెంచేశారు. అందుకనే 15 శాతం అలౌ చేద్దాము. అది రూ.8 వేల కోట్లు రాదు. తరువాత గ్రాంట్ ఇన్ ఎయిడ్స్‌లో ఈ సంవత్సరం రూ.6300 కోట్లు వచ్చిందన్నారు. రూ.8 వేలు వస్తుందనుకున్నా ఇంకో రూ.2000 కోట్లు వస్తుందో, రాదో తెలియదు. కేంద్రం ఇస్తుందో లేదో తెలియదు. కేంద్రం ఇస్తే రూ.8000 కోట్లు వస్తుంది. అంటే అందులో రూ.12వేల కోట్లు పైన పెట్టారు. కనీసం రూ.4 వేల కోట్లు అయినా రాదు. ఇది మీకే తెలుసు. స్పెషల్ ప్యాకేజికి అని పెట్టారు. Backward Regions Development Fund అది వస్తుందో రాదో తెలియదు. ఎఫ్ఆర్‌బిఎమ్ యాక్టు ప్రకారం రూ.1000 కోట్లు వస్తుంది, కాని కేంద్రం ఇవ్వనందున రూ.1000 కోట్లు రాదు. అంటే ఇవన్నీ కలుపుకున్నా సుమారు రూ.26వేల కోట్లు మీకు చేరడం కష్టమని చెబుతున్నాను.

గత సంవత్సరం కూడా చెప్పినటువంటిది యాక్చువల్స్ మరొకసారి రిప్లైలో చెప్పబోయే ముందర రూ.23 వేల కోట్లు ప్లాన్ బడ్జెట్‌లో ఖర్చు పెట్టే పరిస్థితి లేదన్నాను. అంటే 48లో 23 తీసివేస్తే 25 కంటే ఎక్కువ పెట్టారా, ఒక్కసారి మీరు ఇప్పుడు చెప్పకున్నా, ఇంకొకసారి చెప్పడానికి ప్రయత్నం చేయండి. ప్లాన్ బడ్జెట్‌లో రూ.25వేల కోట్లు కంటే ఈ సంవత్సరం ఖర్చు అయి ఉండదు, ఉండడానికి వీలు లేదు. నేను లేమ్యాన్‌గా చెబుతున్నాను. యాక్చువల్ లెక్కలు మీ దగ్గర ఉన్నాయి. అంటే గత సంవత్సరం రూ.25వేల కోట్లు రాలేదు, ఈ సంవత్సరం కూడా 25వేల కోట్లు వచ్చే పరిస్థితి లేదు. అంటే చాలా హయ్యర్ సైడ్ వస్తాయని, లోయర్ సైడ్ దించినా కూడా ఆ విధంగా ఈ సంవత్సరం రూ.52వేల కోట్లు ప్లాన్ బడ్జెట్ ఉన్నది. రూ.52 వేల కోట్లలో రూ.25వేల కోట్లు రాదనుకుంటే 27, 28 , 30వేల కోట్ల కంటే ప్లాన్ బడ్జెట్‌లో పెట్టడానికి వీలుందా? ఖర్చు పెట్టడానికి వీలుందా? రావడానికి వీలుందా? రాకపోయినా వాటిని పెట్టాలంటే తప్పనిసరిగా ఎక్కడో ఒక చోట ట్యాక్సులు పెంచాలి. రాదనుకుంటే పథకాలకు కోతలు విధించాలి. పథకాలు సంపూర్ణంగా మనం ఆశించినట్టుగా కావని నాకు కలిగిన సందేహం సభకు తెలియ చేస్తున్నాను. ఆర్థికమంత్రిగారు ఎన్నో వివరాలు రెండు గంటల పాటు చెప్పారు. ఇదొక్కటి చెబితే పథకాలన్నీ అవుతాయని ప్రజలకు చెప్పుకుంటూ పోదాము. దీని తరువాత (ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పడానికి సంసిద్ధమవుతుంటే ముఖ్యమంత్రిగారిని ఉద్దేశించి) మీకు వద్దు ప్రయాస, ఆయననే (ఆర్థికమంత్రిగారినే) చెప్పనివ్వండి.

" సెర్ప్" సర్వే ఆధారంగా సుమారు 333000మంది ఎస్‌సిలు అసలు భూమి లేని వారున్నారని, ఎస్‌టిలు సుమారు 104000 వీరి వరకే కొనిచ్చినా 14 లక్షల ఎకరాల భూమి కావాలి. అర ఎకరం, ఎకరం, రెండు ఎకరాలున్న వారిని తరువాత కలుపుదాము. మీరు తలపెట్టిన ఈ ప్రోగ్రామ్ సక్సెస్ కావాలని కోరుకుంటున్నాము. కావాలని ముందుకు సాగుతుంటే సహకరించాలని ఒకవేళ అది సాధించలేకపోతే ఈ హామీ నిష్ప్రయోజనమైందని చెప్పడానికి మాకు అవకాశం ఇవ్వాలా, వద్దా? మాకు హక్కుందా, లేదా? ఇవి మేము చెబుతుంటే మీరు తొందరపడతారేమిటి? మేము తొందరపడుతున్నామని అంటున్నారు. అంటే మీరు కూడా తొందరపడుతున్నారని భావించవలసి వస్తుంది. ప్రజలకు సేవ చేసే విషయంలో ముందుకు సాగుమని, మీరు సాగే దానిలో మా సహకారం ఉంటుందని, ఈ వాస్తవాలు గమనించమని మరొక్కసారి వచ్చేటువంటి బడ్జెట్‌కు నిన్న బడ్జెట్‌లో అంతరాదు అని ప్రూవ్ చేశాను. మరల వచ్చే బడ్జెట్‌లో కూడా ఇది ప్రూవ్ అయితే నా సలహాను బడ్జెట్ తరువాత అయినా వినండని తెలియ చేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, జానారెడ్డిగారికి ధన్యవాదాలు. మంచి జరగాలని కోరుకున్నారు. తప్పకుండా జరుగుతుంది. దీనిలో రెండు విషయాలు సభకు చెప్పాను.

గత సంవత్సరం పెట్టుకున్నటువంటి బడ్జెట్‌లో రూ.60 వేల కోట్ల వరకు ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. అది ఖర్చు పెట్టి మనం ముందుకు పోతున్నాము. రాని దానిలో రెండే విషయాలు. గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పాను. మరల చెబుతున్నాము. బేసిక్‌గా చెప్పాలంటే, బడ్జెట్ మీటింగులో ప్రయివేటు బడ్జెట్‌కు, ప్రభుత్వ బడ్జెట్‌కు చాలా తేడా ఉంది. మౌలికంగా స్వరూపంలో తేడా ఉంటుంది. ప్రయివేటు బడ్జెట్ ఎలా ఉంటుందంటే ఆయనకు వచ్చిన ఆదాయం, అప్పటికి ఉన్న నిల్వలు అన్నీ కలిపి ఆ ఉండే డబ్బుతో according to his purse and according to his bank balance, the planning will be done. ప్రజలకు చేయవలసిన పనులు ఏమిటి? అన్నిటికీ ముందు ప్రియారిటీ ఇస్తూ మేము చేస్తాము. దానికి అయ్యే డబ్బు ఎంత, ఎలా సమకూర్చాలి ఇది రెండవ ప్రియారిటీలో వస్తుంది. కేంద్ర గ్రాంట్సు కావచ్చు , రాష్ట్ర ఆదాయం కావచ్చు, పెంచుకోవడం కావచ్చు రకరకాలుగా ఉంటుంది. ఇది వైస్‌వర్సా ఉంటుంది. డెఫినెట్‌గా జానారెడ్డిగారికి మనవి చేస్తున్నాను. పోయిన సారి, వాస్తవానికి మనకు ఒక బేస్ లేదు. You are right. కొత్త రాష్ట్రం, అంతకు ముందు రాష్ట్రం లేదు. అదెలా ఉంటుంది రియాక్షన్స్ ఏమి ఉంటాయి? ఆదాయం ఎలా ఉంటుంది? పెరుగుతుందా, తగ్గుతుందా? చాలా చాలా డౌట్సు ఉన్నాయి. కాని భగవంతుని దయవల్ల మేము వేసుకున్న అంచనాలకు క్లోజ్ టు రియాలిటీ ఉన్నాయి. దానికి వారు చెప్పింది కరెక్ట్ కాదని మనవి చేస్తున్నాను. మీరు ఇంతకాలం రాలేదంటే, రాకపోవడానికి రెండు కారణాలున్నాయి. మొన్న చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. The estimates of the Government are totally right. కాని అనూహ్యంగా వచ్చిన పిడుగేమిటంటే, కేంద్ర ప్రభుత్వం 40 శాతం గ్రాస్ కట్ పెట్టింది. అఫీషియల్‌గా వారే చెప్పారు. It is officially announced. కేంద్ర పథకాలు సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్‌లో రావలసినటువంటి రూ.28వేల కోట్లు రాలేదు. అవి ఎక్స్‌పెక్టెడ్, ప్రతి రాష్ట్రం ఎక్స్‌పెక్ట్ చేసేది, ప్రతి రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఉండేదే. టోటల్ కంట్రీ బడ్జెట్‌లో కోత పెట్టారు. ఒక్క తెలంగాణకు కాదు, ఆంధ్రప్రదేశ్, కేరళకు, గుజరాత్‌కు , తమిళనాడుకు కూడా కట్ చేశారు. ఇది పెద్దలు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. మొన్న కూడా చెప్పాను, మరల కూడా చెబుతున్నాను.

భూముల అమ్మకం ద్వారా రూ.6.5వేల కోట్లు పోయిన బడ్జెట్‌లో ప్రతిపాదించాము. కాని గుంట భూమి కూడా అమ్మలేదు. రియల్ ఎస్టేట్ భూమ్ ఉండవలసినంత లేదు. గత అమ్మకాలతో పోలిస్తే తక్కువ ఉన్నది, వారు కరెక్ట్ చెప్పారు జానారెడ్డిగారు. పెద్ద హైక్ భూమ్ ఉన్నప్పుడు మేము రాయదుర్గం వద్ద కొన్ని అమ్మితే రూ.10వేల కోట్లు రాలేదు. ఇప్పుడు ఆ భూమ్ లేదని చెప్పారు అది కరెక్ట్. బడ్జెట్‌లో ప్రతిపాదన పెట్టాము. కాని ప్రజల విలువైన ఆస్థి కాబట్టి దానిని చౌకగా అమ్మి దుబారా చేయవద్దు. కాబట్టి భూముల అమ్మకాలను మేము ముట్టుకోలేదు. ఓన్లీ రెగ్యులరైజేషన్‌కు పోయాము, దాదాపుగా 28.5+6.5 = 35 వేల కోట్లు. We are getting close to Rs.1-00 lakh crores budget. ఇది జరిగింది. రెండవది budget and beyond budge‍t రెండూ ఉంటాయి. బియాండ్ బడ్జెట్ మొన్న సభలో చెప్పాము. వారికి కాగితం

కూడా పంపించాము. వారు కూడా ప్రస్తావించారు. తెలంగాణ ప్రభుత్వం రూ.79 వేల కోట్లు ఖర్చుతో పవర్ ప్రొడక్షన్‌కు ఎన్‌టిపిసి కలుపుకొని శ్రీకారం చుట్టాము.

3.00 మ. అధ్యక్షా, ఆర్.ఈ.సి, పీ.ఎఫ్.సి, ఎన్.టి.పీ.సి, సంస్థ ఇచ్చే రూ. 24000 కోట్లు, రాష్ట్రంలోని మిగిలిన్న కొన్ని నిధులు కలుపుకుంటే, కరెంట్ ఉత్పత్తి కోసం తెలంగాణ రాష్ట్రంలో వెచ్చించబడుతున్న మొత్తం రూ. 79,000 కోట్లు. ఆ డబ్బు బడ్జెట్‌లో రిఫ్లెక్ట్ కాదు. డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్ చాలా ambitious project. దానికి ముప్పై అయిదు నుండి నలభై వేల కోట్ల రూపాయలతో అంచనాలు వేయడం జరిగింది. ఈ మధ్యనే నేను రెవ్యూ చేశాను. అనవసరమైన వర్క్స్ కొన్ని తీసివేసినా కూడా almost రూ. 33,000 కోట్ల రూపాయలు అవుతుంది. ఇది ఛాలెంజింగ్ ప్రాజెక్ట్, ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్ కూడా. దానికి హడ్కో వారు ఆల్‌రెడీ పది కోట్ల రూపాయల లోన్‌ను మంజూరు చేశారు. సంవత్సరానికి రెండున్నర కోట్ల రూపాయలు ఇవ్వడానికి వారు ఒప్పుకున్నారు. నాబార్డ్ సంస్థ వారు రూ.3000 కోట్లు మంజూరు చేశారు. That will not reflect in the State Budget. గవర్నమెంట్ గ్యారెంటీ ద్వారా వచ్చే లోన్స్ కూడా కొన్ని ఉంటాయి. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఆర్‌ఈసి ఇచ్చే లోన్స్ ఉంటాయి. ప్రాజెక్ట్ హైపోతికేషన్ మీద వాళ్లు లోన్ ఇస్తారు. గవర్నమెంట్ వారిని ఎంకరేజ్ చేస్తుంది. పవర్‌కి సంబంధించి పెట్టే పెట్టుబడులకు గవర్నమెంట్ గ్యారెంటీ అవసరం లేదు, ప్రాజెక్ట్ హైపోతికేషన్ పైన వాళ్లు లోన్ ఇస్తారు, దేశంలో అన్ని రాష్ట్రాలకూ ఈ పద్ధతే వర్తిస్తుంది. ఎఫ్‌ఆర్‌బిఎం చట్టం ద్వారా రూ.13000 కోట్లు మనకు వస్తాయి. కొరియా దేశం వాళ్లు పది వేల కోట్ల రూపాయలు పెట్టుబడి పెడతామని ఆసక్తి చూపుతున్నారు. ఐసిఐసిఐ బ్యాంక్, జిందాల్ స్టీల్స్, ఎల్ఐసి, సంస్థలు కూడా పెద్దఎత్తున పెట్టుబడులు పెడతామని ఆసక్తి చూపుతున్నారు. హడ్కో, నాబార్డ్ సంస్థలు ఇప్పటికే ఒప్పందం చేసుకున్నాయి. మిగిలిన సంస్థలు కూడా పెట్టుబడులు పెడితే రాష్ట్రప్రభుత్వ బడ్జెట్‌పై ఛార్జ్ పడదని మనవిచేస్తున్నాను. బడ్జెట్‌లో రూ.4000 కోట్లు వాటర్‌సప్లైకి కేటాయించుకున్నాము. వాటర్‌సప్లైకి సంబంధించి మనకు వివిధ సంస్థల నుండి డబ్బు వస్తే, మనం కేటాయించిన డబ్బు ఇతరత్రా ప్రయోజనాలకు ఖర్చు చేసుకోవచ్చు. కాబట్టి దీనిగురించి అనుమానాలు అవసరం లేదు. అందుకే ఇందాక మిత్రులు జీవన్‌రెడ్డి గారు అన్నప్పుడు నేను చెప్పాను. సెంట్రల్ గవర్నమెంట్ బడ్జెట్ కోసం మనం వెయిట్ చేద్దామని వెయిట్ చేశాము. నాన్‌ప్లాన్ బడ్జెట్ ఇతరత్రా బడ్జెట్ అన్నీ ప్లాన్ చేసుకున్నాము. ఆ ఎక్సర్‌సైజ్‌ను ఆర్థిక శాఖ మంత్రి గారు కంప్లీట్ చేశారు. వివిధ డిపార్ట్‌మెంట్ అధికారులతో దాదాపు ఇర్వైసమావేశాలు పెట్టారు. నాన్‌ప్లాన్ కాంపోనెంట్ తప్పదు. ప్లాన్ కాంపోనెంట్‌కి సంబంధించి మనం కేర్‌ఫుల్‌గా ఉండాలి. జానారెడ్డి గారు చెప్పిన కేర్ తీసుకోవాలి. జానారెడ్డి గారు కరెక్ట్‌గా చెప్పారు. సెంట్రల్ గవర్నమెంట్, సిఎస్ఎస్‌కి సంబంధించి చాలా తగ్గించారు. యుపిఏ ప్రభుత్వ హయంలో, గతంలో ICDSకు రూ.17800 కోట్లు కేటాయిస్తే, ఇప్పుడు రూ.8000 కోట్లు కేటాయించారు. ఆ భారం మన మీద పడుతుంది. ఆ విధంగా అనేక స్కీమ్స్‌కి నిధులలో కోతపెట్టారు. కేంద్రం ఒక దృక్పథంతో ఉంది. వాళ్లు ఫ్యాక్ట్స్ చెబుతున్నారు. మేము ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీతో ముందుకు వెళ్తామని వారు క్లియర్‌గా చెప్పారు. దేశ ప్రజలకు వాస్తవాలు చెబుతామని అరుణ్‌జైట్లీ గారు చెప్పారు. నేను వారి బడ్జెట్ స్పీచ్‌ని కూడా విన్నాను. అటువంటి కోణంలో కేంద్రం వెళ్తున్నప్పుడు, వారిని నిందించడానికి లేదు. FRBM కాంపోనెంట్ మూడున్నర వేల కోట్ల రూపాయల నుండి నాలుగువేల కోట్ల రూపాయలకు పెరిగింది జానారెడ్డి గారూ. డెవల్యూయేషన్‌లో మనకు మూడు వేల కోట్ల రూపాయలు పెరిగింది. ఆరున్నర నుండి ఏడు వేల కోట్ల రూపాయలు మనకు అదనంగా వచ్చింది. గత సంవత్సరం రావలసిన నిధులు రాలేదు, అన్నింటినీ లెక్క తీసుకొని నేను assuredగా సభకు తెలియజేస్తున్నాను. 101 శాతం నేను మీకు గ్యారెంటీగా చెప్పగలుగుతాను. SOR + SOTR అన్నీ కలిపి మేము నిర్ధారణకు వచ్చిందేమిటంటే, ప్రభుత్వ రాబడి తొంభై ఆరు వేల కోట్ల రూపాయలు దాటుతుందని తెలియజేస్తున్నాను. అందులో ఎఫ్‌ఆర్‌బిఎం ద్వారా వచ్చే డబ్బు కూడా ఉంటుంది. మిగిలిన రూ.19,000 కోట్లకు సంబంధించి ఏదేతే వారు చెబుతున్నారో, అందులో మూడు, నాలుగు కాంపోనెంట్లు ఉన్నాయి. గత ప్రభుత్వాలు కొన్ని రికవరీలు చేయలేదు. ఒక కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లోనే నాలుగు వేల కోట్ల రూపాయలకు సంబంధించి కోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. మనం మంచి అడ్వొకేట్ పెట్టుకొంటే దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయలు మనకు వచ్చే ఆస్కారం ఉంది. There is a component. అవన్నీ ఎగ్జామిన్ చేసిన తరువాతే మేము ఒప్పుకున్నాము. హైదరాబాద్ చుట్టూ పదివేల ఎకరాల భూమి అన్యాక్రాంతం అయ్యింది. ఆ భూముల్లో ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు నిర్మించారు. రెగ్యులరైజేషన్ ప్రక్రియలో వారు భాగస్వాములు కాలేదు, కారణం ఏమిటంటే, అసైన్డ్ ల్యాండ్స్‌ని ఎంక్రోచ్ చేశారని వారిపైన కేసు వస్తుంది. మీరు రెజ్యూమ్ చెయ్యండి, మేము కూడా

రెగ్యులరైజ్ చేసుకుంటామని గవర్నమెంట్‌ని అప్రోచ్ అవుతున్నాను. అది మేజర్ కాంపోనెంట్. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ భూమ్ ప్రారంభమయ్యింది. ఇంకా పెరుగుతుంది. కాబట్టి భూముల అమ్మకం ద్వారా కొంత వెసులుబాటు వస్తుంది.

(అంతరాయం)

ఎస్ అమ్ముతాము, ఎందుకు అమ్మము? మీరు అమ్మలేదా? ఎందుకండీ ? మీరు చెయ్యలేదంటే నిందించాలి కాని మీరు చేశారు కదా. చిన్నారెడ్డి గారూ, మొత్తం భూములను అమ్ముతామని కాదు. ప్రొటెక్ట్ చేయబడని భూములు, అన్యాక్రాంతం అయ్యే అవకాశం ఉన్న భూములను ప్రాయారిటీలోకి తీసుకుంటాము. దీనిని రిసోర్స్ మ్యాపింగ్ అంటాము. ప్రభుత్వం అన్ని రకాల వనరులను రిసోర్స్ మ్యాప్ చెయ్యాలి, if it is a wise Government. వాటిని ఎక్కడ ఉపయోగించాలో అక్కడ ఉపయోగించాలి. ఆ విధంగా ఉపయోగించినప్పుడే మనం, అనుకున్న అభ్యున్నతి, ప్రగతి సాధ్యమవుతుంది, లేకపోతే కాదు. భూములను డెఫినెట్‌గా అమ్మవలసి ఉంటుంది. అమ్మవలసిన భూములను డెఫినెట్‌గా అమ్ముతాము. మేము బడ్జెట్‌లో పెట్టాము. ఆ విధంగా భూముల అమ్మకం ఉంటుంది, పెండింగ్ బకాయిల వసూళ్లు ఉంటాయి. ఇంకొక మాట కూడా మనవి చేస్తున్నాను. అదేదో పెద్ద భయం అన్నట్లు, బూచ్ అన్నట్లు ప్రతిపక్షాలు మాట్లాడుతున్నారు. వాళ్లున్నప్పుడు ఆ పని చెయ్యనట్టే మాట్లాడుతున్నారు. వాళ్లు కూడా రాజ్యం ఏలారు కదా. ఈఆర్‌సి దగ్గర ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ పెంపుదలకు సంబంధించిన ప్రతిపాదనలున్నాయి. ఛార్జీలు పెంచమని ఖచ్చితంగా చెబుతారు. వాళ్లు చెప్పినంత మనం పెంచకపోవచ్చు. ఫ్రీ పవర్ సప్లై చేస్తాము కాబట్టి అగ్రికల్చర్‌కి నాలుగున్నర వేల కోట్ల రూపాయలు సబ్సిడీ ఇస్తున్నాము. అది ప్రభుత్వం భరిస్తుంది. వాళ్లు రూపాయి పెంచమంటారు, రూపాయి పెంచకపోవచ్చు, పావలా పెంచొచ్చు, పెంచకుండా జరుగుతుందా? ద్రవ్యోల్బణం పెరుగుతుంది. ఆటోమ్యాటికల్లీ సర్టెయిన్ ఏరియాస్‌లో పెరుగుదల ఉంటుంది. ఏమి ముట్టుకోవద్దు, బడ్జెట్‌ను ఆకాశంలో నుండి తీసుకురండి అంటే సాధ్యమవుతుందా? ప్రభుత్వం తయారు చేసే బడ్జెట్ అంతా ప్రజలు పన్నుల రూపంలో కట్టే డబ్బే. అందులో అనుమానం లేదు. మనందరికీ అనుభవం ఉంది. ఒక రవ్వ ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ పెంచవచ్చు. అగ్రికల్చర్‌కి మనం ఫ్రీగా ఇస్తున్నాము. ఈఆర్‌సి రిపోర్ట్ వస్తే కాని మనకు తెలియదు. దానిని బట్టి మనం నిర్ణయం తీసుకోవాలి. భగవంతుడు మాకిచ్చిన శక్తితో పోరాడుతాము, డబ్బు వస్తే ఖర్చు పెడతాము, రాకపోతే శాసనసభకు లెక్కలప్పజెప్పుతాము. దీంట్లో ఫాల్స్ ప్రెస్టేజ్ లేదు. దళితుల ల్యాండ్ పర్చేస్ స్కీమ్ గురించి నేను ఇందాకే చెప్పాను. నేను ఇందాక చెప్పినప్పుడు జానారెడ్డి గారు సభలో లేరు. సెర్ప్ లెక్క, గిర్ప్ లెక్క అని అంటున్నారు. దాంతో సంబంధం లేదు. ఏడు లక్షలు ఉండొచ్చు, డెబ్బై లక్షలు ఉండొచ్చు దాంతో సంబంధం లేదు, దానిని మేము పట్టించుకోదలచుకోలేదు. ఎంత మందికి వీలైతే అంత మందికి మూడెకరాల భూమిని ఇవ్వాలని మా పాలసీ. ఏడు లక్షల మందికి ఇస్తామని మేము చెప్పామా, ఇన్నేళ్లుగా జరగనిది తెల్లారే సరికి వచ్చేస్తుందా? ఇదేమన్నా అల్లాఉద్దీన్ అద్భుత దీపమా? సాధ్యం అవుతుందా? అలా మేము ఎక్కడా చెప్పలేదు. ఎన్ని కుటుంబాలకు ఇవ్వగలిగితే అంత మందికి భూమి ఇస్తాము, ఆ విధంగా చేసుకుంటూ వెళ్తాము. మేము చాలా ఒళ్లు దగ్గర పెట్టుకొని పనిచేస్తున్నాము. భూమి సమకూర్చే ప్రయత్నం చేస్తామని చెప్పాము. డెఫినెట్‌గా చేస్తాము. ఈ సంవత్సరం రు.185 కోట్లు ఖర్చుపెట్టాము. నెక్స్ట్ ఇయర్ రూ.500 కోట్లు ఖర్చు చేయడానికి రెడీగా ఉన్నాము. ప్రతిపాదనలు ఇవ్వండి, చేస్తాము. రెండెకరాలు ఉన్న వారికి మరొక ఎకరం కొనిస్తామని చెప్పాము. ఎస్.సి రైతులను మూడెకరాల రైతులుగా తయారుచేస్తాము. మొత్తం లేని వారుండొచ్చు, పాక్షికంగా ఉన్నవాళ్లు ఉండొచ్చు. ఎన్ని కుటుంబాలకు వీలైతే అన్ని కుటుంబాలకు ఇస్తాము. దాంట్లో ఏమి దాచిపెట్టవలసిన అవసరం లేదు. Nothing to be hidden.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, భూములను అమ్మవద్దని నేను చెప్పలేదు. మీరు ఒక పాలసీ టేకప్ చేశారు, ప్రజలు అది గమనిస్తుంటారు. భూముల అమ్మకాల ద్వారా అంత డబ్బు రాకపోవచ్చని అన్నాను. మూడున్నర వేల కోట్ల రూపాయలు కూడా రావడం కష్టమేమో, ఆ విషయాన్ని మీరు గుర్తుంచుకోండి అని చెప్పాను.భూ అమ్మకాల ద్వారా మూడున్నర కోట్ల రూపాయల కంటే ఎక్కువ డబ్బు వస్తుందా? నాకున్నటువంటి అనుభవంతో చెబుతున్నాను. గత ట్రెండ్‌ని చూసినప్పుడు, మనం ప్రవేశపెట్టిన పథకాలకు కోతలు పెట్టకుండా, ప్రజలు ఆశించిన విధంగా వారికి ఫలితాలు అందించడానికి కృషి చేయండి. టైం టు టైం లెక్కలు వేసుకోండి. మీరు చేపట్టిన కార్యక్రమాలను కొనసాగించడానికి మా సూచనలు పరిగణనలోకి తీసుకుంటారని, మీరు అలెర్ట్ అవుతారని, ప్రభుత్వం జాగ్రత్తగా ఉంటుందని చెబుతున్నాను. ఆ అనుభవంతో నెక్స్ట్ బడ్జెట్‌కి వెళ్తారని చెప్పాను. నెక్స్ట్ బడ్జెట్‌కి నేను చెప్పింది కరెక్ట్ అవుతుందా లేదా అనేది చూడండి. వాదప్రతివాదాలు అవసరం లేదు.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, వారు అడిగిన లెక్కల గురించి చెప్పాల్సిందే. ప్లాన్ ఎక్స్‌పెండీచర్ ఉంటుంది, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ సంస్థ ఉంది. హైడ్ చేసే డాక్యుమెంట్స్ ఏమీ ఉండవు. అప్రాప్రియేషన్ రోజుకు ఫైనల్ అకౌంట్ వస్తుంది. 2014 -15కి సంబంధించి మా పీరియెడ్ పది నెలలు, అంతకు ముందు రెండు నెలలు, అన్నీ కలిపి ప్లాన్ ఎక్స్‌పెండీచర్ ఏ మేరకు జరిగిందో పూర్తి స్థాయి డాక్యుమెంట్ ఇస్తాము. సభ ముందు పెడతాము. మేము రోజూ చూస్తుంటాము, వారు డిమాండ్ చేశారు కాబట్టి సభ ముందు డాక్యుమెంట్ పెడతాము, గౌరవ సభ్యులకు అది ఉపయోగకరంగా ఉంటుంది.

డా.కె.లక్ష్మణ్ : అధ్యక్షా, జీవన్ రెడ్డి గారు చాలా అంశాలు ప్రస్తావించారు వాటిపై ముఖ్యమంత్రి గారు చాలా వరకూ సానుకూలంగా స్పందించారు, కొన్ని కావని మొహం మీదే చెప్పేసారు. రైతుల ఆత్మహత్యలు తదితర విషయాలు గురించి కూడా చెప్పారు. అక్బరుద్దీన్ గారు చాలా విషయాలు ప్రస్తావించారు. మానవతా హృదయంతో, పేదరికాన్ని దృష్టిలో పెట్టుకొని వారు ప్రస్తావించారు. వాటిపై ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించారు. మాకేమి అభ్యంతరం లేదు, ఈర్ష్య లేదు, చాలా సంతోషం. నేను ప్రస్తావించే అంశాలు కూడా ఈ ప్రాంత ప్రజల విశ్వాసాలకు సంబంధించిన అంశాలు, పేదరికానికి సంబంధించిన అంశాలే.

3.15 మ. మేం పూర్తిగా పేదరికాన్ని ఒక కులంతోనో మతంతోనో పెట్టి సరితూచే కుసంస్కారం మాది కాదు. పేదవారు ఎవరైనప్పటికీ వాళ్లకు న్యాయం జరగడంతోబాటు వారికి సమంజసమైనటువంటి వాటా రావాలని మేం భావిస్తున్నాం. మొట్టమొదటగా ముఖ్యమంత్రిగారు ఇటీవల జనవరి మాసంలో వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా కాకతీయ ఉత్సవాల గురించి చాలా ఘనంగా నిర్వహిస్తామని, సుపరిపాలనకు స్ఫూర్తిగా నిలిచిన కాకతీయుల ఉత్సవాలను విస్మరించడానికి వీలు లేదని వారు చెప్పారు కానీ బడ్జెట్‌లో దాని ప్రస్తావన రాలేదు. నిధుల కేటాయింపుల్లో కూడా ఎక్కడా ప్రస్తావించలేదు. ఎందుకంటే కాకతీయ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని చెప్పారు. గత ప్రభుత్వం కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో కాకతీయ రాణి రుద్రమదేవి పట్టాభిషేకమైనటువంటి 800 సంవత్సరాల సందర్భంగా నిధుల కేటాయింపులు సరిగా జరగలేదని అందరం చెప్పాం. కాబట్టి దాని గురించి ఆర్థిక మంత్రి గారు స్పష్టంగా ప్రస్తావించాలని కోరుతున్నాను.

రెండు బెడ్‌రూంల హౌస్ విషయంలో చాలా మంది సభ్యులు ప్రస్తావించారు. 70 శాతం కంటే ఎక్కువ జనాభా ఉన్న బస్తీలను ప్రతిపాదించడం జరిగింది. హైదరాబాదులో ఉన్న ఎమ్మెల్యేలందరం చాలా వరకు ప్రతిపాదించాం కాబట్టి దానిని వెంటనే టేకప్ చేస్తే బాగుంటుంది లేదంటే నిధులు మురిగిపోయే ప్రమాదమున్నది. రూరల్ ఏరియాలలో కూడా ఎస్.సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ కింద ప్రతిపాదించిన వాటిని వెంటనే టేకప్ చేస్తే బాగుంటుందని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

"కేజీ టు పీజీ" నాణ్యమైన విద్య పేదలకు అందించాలనే ప్రభుత్వ దృక్పథం గురించి మేధావులతో సంప్రదిస్తున్నామని, కాన్సెప్ట్ తయారు చేస్తున్నామని చెప్పారు, మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. సంప్రదించండి కానీ ఇప్పుడున్న ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయడానికి టీచర్ల నియామకం జాప్యం చేయకుండా చేపట్టడం ఒకటైతే ప్రభుత్వ పాఠశాలలకయ్యే నిర్వహణ ఖర్చు గురించి కచ్చితంగా ప్రభుత్వం స్పందించాలి లేదంటే ఆ పాఠశాలలు శిథిలావస్థకు చేరే ప్రమాదమున్నది కాబట్టి దీని గురించి కూడా ప్రభుత్వం స్పందించాలి.

తెలంగాణలోని నిరుద్యోగ యువత తెలంగాణ సాధనలో చేసిన కృషి అమోఘం. అటువంటి నిరుద్యోగులు ఈ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ ఎప్పుడు చేస్తుందా అని ఎదురుచూస్తున్నారు. 1,07,000 ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నాయని ముఖ్యమంత్రిగారు స్వయంగా ఈ సభలో చెప్పారు. ఇప్పటికైనా మానవతా దృక్పథంతో ఆలోచించి నిరుద్యోగులకు కనీసం పది సంవత్సరాల వయోపరిమితిని పెంచాలని వారి ప్రధాన డిమాండ్ ఉన్నది. 2008లో డి.ఎస్.సి జరిగింది. ఇప్పుడు 2015. వారి వయసు మీరిపోయిన తరువాత ఈ తెలంగాణ సాధించి మాకు ఏం ప్రయోజనమని వారు ప్రశ్నిస్తే జవాబు చెప్పలేని పరిస్థితి ఈ ప్రభుత్వానికి ఉండకూడదు కాబట్టి దయచేసి నిరుద్యోగుల వయో పరిమితి కనీసం పది సంవత్సరాలు పెంచి వారికి ఉద్యోగావకాశాలు కల్పించడంతోబాటు వెంటనే ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ జారీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

పన్నులు రాబట్టడం గురించి పెద్దలు జానారెడ్డి గారు మాట్లాడారు. ప్రధానంగా మద్యం అమ్మకాల ద్వారా అంటే వ్యాట్ ద్వారా దాదాపు రూ.3000 కోట్లు అదనంగా చూపించడం జరిగింది. తెలంగాణలో మద్యాన్ని ప్రవహింపజేయడానికి ఆస్కారం లేకుండా ప్రతి గ్రామంలో బెల్టు షాపుల నిర్మాణమయ్యే పరిస్థితులు రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద లేకపోతే తెలంగాణ రాష్ట్రం సాధించి ఇంకా మద్యం ప్రియులను పెంచామనే అపవాదం రావొద్దు. పేదవాళ్ల జీవితాలను, ఆరోగ్యాన్ని మనం ఫణంగా పెట్టి ప్రభుత్వం ఆదాయాన్ని సమకూర్చుకోవడం భావ్యం కాదు కాబట్టి దీని గురించి కూడా ప్రభుత్వం స్పష్టమైన హామీనివ్వాలి.

తెలంగాణలోని జర్నలిస్టులు, రిపోర్టర్లు తదితరులలో ఒక రకమైన అభద్రతా భావం ఉన్నది. వారికి హెల్త్ కార్డులు, పేదలకు నిర్మించే ఇండ్లలో వారికి వాటా లేకుండా చేశారు కాబట్టి వారికి కూడా అన్ని సౌకర్యాలు కల్పించాలనే డిమాండ్ ఉన్నది. తెలంగాణ సాధనలో జర్నలిస్టులు కూడా అమోఘమైన పాత్ర పోషించారు. ప్రతి గ్రామంలో, ప్రతి వాడలో, ప్రతి పేటలో కూడా వారి పాత్ర ఉన్నది కాబట్టి వారిని విస్మరించడానికి వీలులేదు. జర్నలిస్టులకు ఈ బడ్జెట్‌లో కేవలం రూ.10 కోట్లు మాత్రమే కేటాయించారు. దయచేసి జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు, ఇండ్లనిర్మాణం వంటివాటిల్లో ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాను.

వ్యాయామ ఉపాధ్యాయులకు సంబంధించి నా నియోజకవర్గంలో ఒక ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీ ఉన్నది కానీ అది పూర్తిగా శిథిలావస్థలో ఉన్నది. కనీసం ఈకాలేజీలో రెసిడెన్షియల్ సదుపాయం కూడా లేదు. ఇక్కడ హాస్టల్‌ను వారే సొంతంగా నిర్వహించుకుంటున్నారు. వాళ్లే మెస్ డబ్బులు కట్టుకుంటూ చాలా ఇబ్బందులు పడుతున్నారు. స్కాలర్‌షిప్పులు, మెస్ ఛార్జీలను ప్రభుత్వమే భరించే విధంగా చర్యలు తీసుకోవాలి.

ప్రధానంగా దేవాదాయ శాఖ గురించి మాట్లాడారు. సంబంధిత శాఖా మంత్రి సభలో లేరు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత మన తెలంగాణ ప్రాంతంలో ఉన్న దేవాలయాలన్నీ ఆదాయం తక్కువగా ఉన్న దేవాలయాలు. ఆదాయ వనరులు సమకూర్చే దేవాలయాలే మనకు లేవు కాబట్టి చాలా ఇబ్బందికర పరిస్థితులున్నాయి. మనమేమో ధూప, దీప, నైవేధ్యాల కొసం సుమారు 2000 మందిరాలకు ప్రతి నెలా రూ.2,500/ ఇస్తామని ప్రకటించారు. దీనితోబాటు అర్చకులకు కనీసం రూ.4000/ వేతనం చెల్లిస్తామని ఈ ప్రభుత్వం ప్రకటించింది. ఇవన్నీ అమలు చేయడానికి మనకున్న కామన్ గుడ్‌ఫండ్ నుంచి చెల్లించడానికి సరిపోవు. దేవాలయాలకు సంబంధించి బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు లేవు. భక్తులు ఇచ్చే డబ్బులన్నీ దేవాదాయ శాఖలో పనిచేస్తున్న వారి జీతభత్యాలకు, పెన్షన్లకు సరిపోతాయా, ఒకవేళ సరిపోకపోతే పరిస్థితి ఏంటి? యాదగిరిగుట్టకు స్పెషల్ డెవలప్‌మెంట్ అథారిటీ కింద రూ.100 కోట్లు కేటాయించారు. అదే పద్ధతుల్లో మిగతా దేవాలయాలు అనగా భద్రాచలం, వేములవాడ, బాసర, కొండగట్టు, సమ్మక్క, సారక్క, జోగులాంబ దేవాలయాలకు స్పెషల్ డెవలప్‌మెంట్ అథారిటీ కింద బడ్జెట్ కేటాయింపులు చేయకపోతే సంబంధిత దేవాలయాలన్నీ మూతపడే పరిస్థితి వస్తుంది.

అంతే కాకుండా తెలంగాణ అర్చకులు వీరోచితంగా తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేశారు కాబట్టి వీరి జీతభత్యాలను ట్రెజరీ ద్వారా ఇవ్వాలనే డిమాండ్ ఉన్నది. దయచేసి మానవతా కోణంలో ఆలోచించి కరుణిస్తే బాగుండటమే కాకుండా వారి ఆశీర్వాదాలు మన తెలంగాణ రాష్ట్రానికి, మన ముఖ్యమంత్రి గారికి లభిస్తాయి. అర్చకులను విస్మరిస్తే మన రాష్ట్రానికి కూడా మంచిది కాదు. దానితోబాటు ప్రధానంగా శివరాత్రి గురించి కూడా ప్రస్తావించారు. అక్బరుద్దీన్ ఓవైసీ గారి డిమాండ్ మేరకు ముఖ్యమంత్రి గారు కాదన్నా ఇదేదో బిజెపి పార్టీకో లేదంటే లక్ష్మణ్ గారికో పరిమితం కాదు. ఇక్కడ కూర్చున్న అందరి విశ్వాసాలకు సంబంధించిన విషయం కాబట్టి దయచేసి ప్రభుత్వం కూడా శివరాత్రి లాంటి పండుగలకు రెండు రోజులు సెలవుగా ప్రకటిస్తే ఒక మంచి మెసేజ్ ప్రజల్లోకి వెడుతుంది.

ప్రస్తుతం వేసవి కాలం కాబట్టి హైదరాబాదులో త్రాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉన్నది. కృష్ణాIIIఫేజ్, గోదావరి నుంచి నీటిని హైదరాబాదు నగరానికి రప్పించాలి. గౌరవ ముఖ్యమంత్రిగారే స్వయంగా హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్స్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు.

కళ్యాణలక్ష్మి పథకానికి సంబంధించి ఎస్.సి, ఎస్.టి, మైనారిటీలతోబాటు బి.సిలకు, ఈబీసీలకు కూడా పేదరికంలో ఉన్న

అన్ని వర్గాలకు కళ్యాణలక్ష్మి పథకాన్ని వర్తింపజేస్తే బాగుంటుంది. అమ్మాయి పెళ్లి చేయాలంటే చాలా డబ్బు కావలసి ఉంటుంది కాబట్టి కళ్యాణలక్ష్మి పథకాన్ని ఒక కులానికో, మతానికో పరిమితం చేయకుండా అన్ని కులాలకు, అన్ని మతాలకు చెందిన పేదవారికి కళ్యాణలక్ష్మిని వర్తింపజేస్తే ఆడపడచుల ఆశీర్వాదాలు ముఖ్యమంత్రి గారికి ఉంటాయి.

నియోజకవర్గ అభివృద్ధి నిధులకు సంబంధించి గ్రామాలలో ఉండే వారికి ఇతరత్రా అనేక రకాలైన ఫండ్స్ మొబిలైజేషన్ ఉంటుది, రిసోర్సెస్ కూడా ఉన్నాయి. ముఖ్యంగా పట్టణాలలో ఉండే శాసనసభ్యులకు ఉన్న డిమాండ్ల మేరకు ఈ బడ్జెట్‌లో కేటాయించిన నిధులు సరిపోవు కాబట్టి నిధులను పెంచడానికి ఆర్థిక శాఖ మంత్రి గారు ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఏ రకంగా విశాల హృదయంతో, పెద్ద మనసుతో అక్బరుద్దీన్ ఓవైసీ గారు ప్రతిపాదించిన డిమాండ్లన్నీ ఒప్పుకున్నారో అదే మాదిరిగా ఆర్థిక మంత్రి గారు ఎటువంటి వివక్ష లేకుండా నేను ప్రస్తావించిన అన్ని అంశాల మీద స్పందిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక): అధ్యక్షా, బడ్జెట్‌పైన సమాధానమిస్తూ ఆర్థిక శాఖ మంత్రి గారు అనేక అంశాలపైన సమాధానం చెప్పారు. అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా చాలా విషయాల మీద క్లారిటీ ఇచ్చారు. కరవు మండలాలలకు సంబంధించి కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు సాధ్యమైనంత తొందరగా చర్యలు చేపడతామని సభలో చెప్పారు, చాలా సంతోషం. అట్లాగే రైతు ఆత్మహత్యల గురించి కూడా రైతు సంఘాలు చెబుతున్నాయి. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నాం.

వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం గురించి గత బడ్జెట్ సమావేశాలలో కూడా ఒక విధానపరమైన నిర్ణయం కూడా తీసుకున్నారు కాబట్టి వీరిని ఎప్పటిలోగా రెగ్యులరైజ్ చేస్తారనేది చెప్పాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గృహ నిర్మాణానికి సంబంధింది CBCID ఎంక్వైరీలో ఉన్నది. పేదవాళ్లు ఉన్న పాత ఇంటిని పీకేసుకొని కొత్త ఇంటి నిర్మాణాలు మొదలుపెట్టి ప్రభుత్వం బిల్లులు చెల్లించక నిర్మాణం పనులు మధ్యలోనే ఆగిపోయిన సందర్భంలో పెండింగు బిల్లులను త్వరితగతిన చెల్లించి ఆగిపోయిన ఇండ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే రకంగా కొత్త ఇంటికి మూడున్నర లక్షల రూపాయల పథకాన్ని త్వరితగతిన ప్రారంభించడం కోసం చర్యలు తీసుకోవాలి. ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించి పేద దళితులకు మూడెకరాల భూమి ఉచితంగా ఇస్తామని ఈ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ రాష్ట్రంలో 525 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి మూడెకరాల భూమి ఇచ్చారు, చాలా సంతోషం. దళితులకు సంబంధించి గత ప్రభుత్వాలు కూడా భూమి కొనుగోలు పథకాలను అమలు చేశాయి. ఇప్పుడు కూడా పేద దళితులకు మూడెకరాల భూమి అంటే ఏజెన్సీ ప్రాంతాలలో అక్కడున్న ఏజెన్సీ చట్టాల ద్వారా దళితులకు న్యాయం జరిగే పరిస్థితి లేదు కాబట్టి ఏజెన్సీ ప్రాంతాలలో అర్హత ఉన్న వారిని గుర్తించి వారి పేరు మీద ప్రభుత్వం కొంత డబ్బును అంటే రూ.5 లక్షలో, రూ.7 లక్షలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి దానిమీద వచ్చే వడ్డీతో వారు జీవితం కొనసాగించే విధంగా ఆలోచన చేయాలని మీద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఎస్.టిలకు కూడా మూడెకరాల భూమి ఇస్తామని చెప్పారు. ఎస్.టిలు అందరూ ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు కాబట్టి మూడెకరాల భూమికి సంబంధించి వెంటనే ప్రకటన చేయాలని కోరుతున్నాను. ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ విషయంలో గత బడ్జెట్‌లో కేటాయించిన నిధులు చాలా తక్కువ పెట్టారు. ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత వచ్చింది కాబట్టి చట్టానికి లోబడి అనుభవం కలిగిన అధికారులు గానీ వ్యక్తులు గానీ వారి ద్వారా కమిటీ వేసి ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌లో కేటాయించిన నిధులు పక్కదారి పట్టకుండా చూడటం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోబోతున్నారో చెప్పాలని కోరుతున్నాను.

అదే విధంగా పోడు భూములకు సంబంధించి ఏజెన్సీ ప్రాంతాలలోని గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అటవీ

హక్కుల చట్టం ద్వారా పోడు భూములకు 2009లో ఆనాడు రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పట్టాలిచ్చారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి పట్టాల విషయంలో, అసైన్డ్ పట్టాల విషయంలో గానీ అటవీ అధికారులు క్రూరంగా గిరిజనులపైన, పేదలపైన దాడులు చేస్తూ కేసులు పెడుతున్నారు.

3.30 ప. మీరు దీనికి సంబంధించి మరియు పేదలకు బీడు భూములకు పట్టాలిచ్చే విషయాన్ని ఆలోచించాలని, పోడు భూముల విషయంలో పేదలపై పెట్టిన కేసులను ఎత్తివేయడానికి ఆలోచించాలని మంత్రి గారిని కోరుతున్నాను. ప్రభుత్వోద్యోగులకు 43శాతం ఫిట్‌మెంట్ ఇవ్వడం, అంగన్ వాడి వర్కర్లకు జీతాలు పెంచడం చాలా సంతోషకరం. కానీ, గ్రామాల్లోని ప్రజలు వివిధ జబ్బులు, అంటువ్యాధుల బారిన పడకుండా, పేదల సేవయే ధ్యేయంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు నెలకు గౌరవ వేతనంగా రూ.400 మాత్రమే ఇస్తున్నారు. ఆ గౌరవ వేతనం కూడా 5 సంవత్సరాలుగా వారికి రావడం లేదు. కావున, ప్రభుత్వం ఈ విషయంలో సానుకూలంగా స్పందించి వారికి కనీస వేతనంగా నెలకు రూ.10,000 ఇవ్వాలని, అదేవిధంగా పెండింగ్‌లో ఉన్నటువంటి బకాయిలను కూడా వెంటనే చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ఎల్పిజి కనెక్షన్ల విషయంలో కూడా మహిళలు ఎంతో ఆశగా ఎదురుచూశారు. గత బడ్జెట్‌లోనే రూ.100కోట్లు దీని కొరకు కేటాయించడం జరిగింది. కావున, ఆశగా ఎదురుచూస్తున్నటువంటి ఈ ఎల్పిజి కనెక్షన్లను మహిళలకు అందించే కార్యక్రమం ఎప్పటినుండి ప్రారంభిస్తారో తెలుపాలని కోరుతున్నాను. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాల విషయంలో, కాంట్రాక్టు, డిస్మిస్డ్ ఉద్యోగాల విషయంలో కార్మికులు చాలా ఇబ్బందులుపడుతున్నారు. కావున, ఈ విషయాన్ని కూడా ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్: అంశాలు రిపీట్ అవుతున్నాయి. సింగరేణి విషయంలో ముఖ్యమంత్రి గారు సమాధానం ఇవ్వడం జరిగింది. ఇప్పటికే చాలా సమయం అవుతుంది. కావున, త్వరగా పూర్తి చేయండి.

శ్రీ పి. వెంకటేశ్వర్లు: అధ్యక్షా, రెండూ అంశాల గురించి మాట్లాడి పూర్తిచేస్తాను. వైద్యం విషయంలో పి.హెచ్.సి ల విషయంలో సరైన సౌకర్యాలు లేనందున చాలా అవస్థలు పడుతున్నందున వారికి ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరుతున్నాను. హోమ్‌గార్డ్స్ అధిక సేవలందించినప్పటికి కూడా చాలీచాలని జీతాలతో అనేక అవస్థలు పడుతున్నారు. కావున, వారి జీతాలను పెంచే విషయమై ఆలోచించాలని కోరుతున్నాను. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర వహించిన పాత్రికేయులకు ఇంటి స్థలాలను, హెల్త్‌కార్డులను, ఎక్స్‌గ్రేషియాలను చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్: సూటిగా క్లారిఫికేషన్స్ మాత్రమే అడగండి.

శ్రీ జి. బాలరాజు(అచ్చంపేట): అధ్యక్షా, దేశ చరిత్రలోనే దేవాలయాల అభివృద్ధి కొరకు మొట్టమొదటిసారి 100 కోట్ల రూపాయలను కేటాయించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందని గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు చెప్పడం జరిగింది. ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్నటువంటి జహంగీర్ పీర్ దర్గాను కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాను. మహిళలకు అందించేటువంటి వడ్డీ లేని రుణాల్లో బకాయిలుగా ఉన్నటువంటి రూ.288 కోట్లను కూడా విడుదల చేయాలని కోరుకుంటున్నాను. నా నియోజకవర్గంలో ఉన్నటువంటి రెండో భద్రాదిగా పేరుగాంచిన సిరిసినగండ్ల పుణ్యక్షేత్రానికి ముఖ్యమంత్రిని కోరగానే రెండు కోట్ల రూపాయలు కేటాయించినందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. నా నియోజకవర్గంలో ఉమా మహేశ్వర స్వామి దేవాలయం, శైలేశ్వర ఆలయానికి, అక్కమాంబ దేవి గుహలు మొదలైన అనేక దేవాలయాలున్నాయి. ఆసియాలోనే అతిపెద్ద టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌గా ఉన్నటువంటి నల్లమల్ల అడవులను గొప్ప టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. సెక్యులర్ స్టేట్‌గా పేరున్నటువంటి రాష్ట్రంలో సెక్యులర్ జిల్లా గా పేరున్నటువంటి మహబూబ్‌నగర్ జిల్లాలో జహంగీర్ పీర్ దర్గా, నిరంజన్ షావలి దర్గాలను త్వరితగతిన అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ): అధ్యక్షా, సభలో గౌరవ ఆర్థిక శాఖ మాత్యులతోబాటుగా, వ్యవసాయశాఖ మాత్యులు కూడా

ఉన్నారు. నేను శాసనసభ్యుడిగా ఎన్నికైన నాటి నుండి నల్లగొండ జిల్లాలోని ప్రాజెక్టుల గురించి పదే పదే గుర్తు చేస్తున్నాను. నక్కలగండి నుండి డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోవడం వల్ల.

(అంతరాయం)

నిధులు కేటాయించినట్లయితే చాలా సంతోషం. బడ్జెట్‌లో ప్రాజెక్టుల వారిగా నిధులు కేటాయించకపోవడం వల్ల, మొన్న బడ్జెట్‌పై చర్చ వచ్చిన సందర్భంలో మంత్రి గారి దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకురావడం జరిగింది. ఆ రోజు నీటి పారుదల శాఖ మంత్రి గారు సభలో లేరు. కానీ, ఈ రోజు సభలో ఉన్నారు. నక్కలగండి నుండి డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు చేపడుతానని చెప్పినప్పటికి కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం వల్ల ప్రజలు ఈ విషయంలో సందేహ పడుతున్నారు. నిన్నటి నుండి ఇందిరా పార్క్ వద్ద వందలాది మంది కమ్యూనిస్టు కార్యకర్తలు ధర్న చేస్తున్నారు. శాసనసభ సమావేశాలు ముగిసేంత వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. కావున, ఈ విషయమై స్పందించాలని మంత్రి గారిని కోరుతున్నాను. మా ఎస్టీల విషయంలో ఎస్టీల్లోకి రెండు వేరే కులాలను కలిపి 12శాతంగా రిజర్వేషన్‌ను ఇస్తామని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. కానీ, ఇంకా ఎప్పుడిస్తారనే విషయం మాత్రతే తెలవదు. కానీ, రాష్ట్ర జనాభాలో 9.95శాతం దాదాపుగా 10శాతం జనాభ ఉన్నటువంటి మాకు జనాభ ప్రాతిపదికనైనా ప్రస్తుతం 10శాతం రిజర్వేషన్లను అమలుచేసి రానున్న రెండు సంవత్సరాల్లో 1,06,000 ఉద్యోగాలను నింపుతామని ప్రకటన చేస్తున్నారు. కావున, వెంటనే 10శాతం రిజర్వేషన్లను అమలుచేసి ఆ లక్ష ఉద్యోగాల్లో మా ఎస్టీలను, గిరిజనులను ఆదుకోవాలని కోరుతున్నాను. గౌరవ ఆర్థికశాఖ మంత్రి గారు ప్రతిపక్ష నాయకులకు రోడ్ల విషయంలో 20,30కోట్లను కేటాయిస్తున్నారు. కానీ, అత్యంత వెనుకబడిన, ఆడపిల్లలను అమ్ముకునే దుర్భర పేదరిక పరిస్థితులున్న మా లంబాడి సోదరులకు సంబంధించిన తండాలను, గూడాలను కలిగి ఉన్న మా దేవరకొండ నియోజకవర్గానికి కేవలం రూ.6.5కోట్లతో 3రోడ్లను మాత్రమే కేటాయించడం జరిగింది. కానీ, పదేపదే విపక్షం, స్వపక్షం అనే తేడా లేకుండా అందరిని సమానంగా చూస్తామని చెప్పేటువంటి మంత్రి గారు ఈ విధంగా వివక్ష చూపడం మా ప్రాంతానికి అన్యాయం జరిగినట్లుగా మేము భావిస్తున్నాము. కావున, ఈ విషయాన్ని రెట్టిపై చేసి మా నియోజకవర్గానికి మరిన్ని రోడ్లు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను. కరువు, కాటకాలతో ఇబ్బందులు పడుతున్నందున వెంటనే కరువు మండలాలని ప్రకటించాలి మరియు కరువు సహాయక చర్యలను కూడా వెంటనే చేపట్టాలని కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి దాదాపు 2,20,000మంది కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజేషన్ చేయడానికి చర్యలు తీసుకోవాలి. ఆశా వర్కర్లను, మధ్యాహ్న బోజన పథకంలో వండిపెట్టేటువంటి వారి విషయం, VRA, ఫీల్డ్ అసిస్టెంట్ల విషయంలో, 108, 104 వైద్య సేవల్లో పని చేసేటువంటి అనేక మంది కార్మికులు తమ జీతభత్యాలను పెంచాలని కోరుతున్నందున వారి విషయంలో కూడా ..

(అంతరాయం)

108, 104లో పనిచేసే సిబ్బందికి గత 4నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. కావున, ఈ విషయమై ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. హౌసింగ్ విషయంలో ఇప్పటికే సిబిడి విచారణ ముగిసినందున ఆ విచారణలో తేలిన అంశాల గురించి ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని, అవినీతిపరులను కఠినంగా శిక్షించాలని, బకాయిలు ఉన్నటువంటి పాత ఇండ్లకు బిల్లులను చెల్లించాలని, 3.5 లక్షల రూపాయాలతో నిర్మించే "రెండు పడకగదుల ఇళ్లు" నిర్మాణాలను వెంటనే మంజూరు చేసే విషయమై ఆలోచించాలని తమరి ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(బెల్)

గిరిజనులకు సంబంధించినటువంటి మూడెకరాల భూమి కొనుగోలు అంశాన్ని కూడా వెంటనే ప్రారంభం చేసి గిరిజనులను ఆదుకోవాలని కోరుతున్నాను. డిండి విషయమై స్పందించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రమేష్ (వేములవాడ)ఃఅధ్యక్షా, 2012లోనే ముఖ్యమంత్రి గారు వేములవాడకు వచ్చినప్పుడు వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవాలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని చెప్పడం జరిగింది. ఈ విషయమై నేను, గౌరవ దేవాదాయ శాఖ మంత్రి గారు కలిసి ముఖ్యమంత్రి గారిని కలవడం జరిగింది. ఆ

సమయంలో దేవాలయ సమగ్రాభివృద్ధి కొరకై రూ.200 కోట్ల రూపాయలకు అంచనాలను వేయాలని సూచించడం జరిగింది. దానికి సంబంధించిన మాస్టర్‌ప్లాన్ ను సమర్పిస్తామని గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. శాసనసభలో ఉన్నటువంటి దాదాపు 60శాతం సభ్యులు వేములవాడ పుణ్యక్షేత్రానికి వచ్చే ఉంటారు. గౌరవ మంత్రి కేటీఆర్ గారు కూడా దేవస్థానానికి మాటివ్వడం జరిగింది. మంత్రి గారి సొంత జిల్లా అయినందున నిధుల కేటాయింపుల విషయంలో ఎటువంటి అనుమానం కూడా లేదు. ఈ 200కోట్ల రూపాయల ప్రణాళికను అంచెలంచెలుగా తీసుకోవాలని ఆర్థిక మంత్రి గారిని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు సభలో ఉంటే వారి ద్వారా కొన్ని చక్కటి అనౌన్స్‌మెంట్ జరుగుతాయని గౌరవసభ్యులు డా.కె.లక్ష్మణ్ గారు ఎదురుచూశారు. । కాకతీయ ఉత్సవాలకు సంబంధించి తప్పకుండా డబ్బులు పెడుతాము మరియు అనుకున్న ప్రకారంగానే చేసుకుందాం. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా పట్టణ ప్రాంతాల్లో ఇండ్లను నిర్మించాలని కోరుతున్నారు. "గుడిసెలు లేని బస్తీల" కార్యక్రమంలో భాగంగా ఆ ఇండ్లను నిర్మంచడానికి ప్రభుత్వం పాజిటివ్‌గా ఉంది. "కేజీ టూ పీజీ" విషయాన్ని ముఖ్యమంత్రి గారు ఇంతకు ముందే చెప్పినందున మరల నేను చెప్పాల్సిన అవసరం లేదనుకుంటాను. ఈ పాఠశాలల నిర్మాణం కొరకు కొంత సీడ్ మనీని ఏర్పాటుచేయాలనే విషయంలో మంత్రి గారితో మాట్లాడి కొంతమేరకు పనిచేయాల్సిన అవసరమున్నది. ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ విషయమై ముఖ్యమంత్రి గారు ఇప్పటికే చెప్పి ఉన్నారు.

(అంతరాయం)

వివిధ ప్రభుత్వ శాఖల్లో ఒక లక్ష ఉద్యోగాలను తప్పకుండా నింపుకోవాల్సిన అవసరమున్నది. (అంతరాయం)

విద్యార్థులు ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల వయోపరిమితి దాటిపోతున్నందున ఆ రిక్రూట్‌మెంట్‌కు అభ్యర్థులకు వయోపరిమితిని పెంచాలన్న దానిలో భాగంగా వయోపరిమితిని 10 సంవత్సరాల వరకైనా రిలాక్సేషన్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. "మద్యాన్ని తెలంగాణలో పారిస్తారట" అని అంటున్నారు. మేమెక్కడ కూడా అలా చెప్పలేదు.

(అంతరాయం)

లచ్చన్న గారు మద్యాన్ని అమ్ముకొని పైసలు సంపాదించుకోవాలనే భావన, ట్యాక్సెస్ పెంచాలనే అట్లాంటి ఆలోచన మాకు లేదు. జర్నలిస్టుల కొరకు రూ.50కోట్లు ప్రకటించామనే విషయం కూడా మీకు తెలుసు. మొన్న రూ.10 కోట్లు ఇచాము మరల ఇప్పుడు కూడా రూ.10కోట్లను ఇస్తున్నాము. ప్రతి సంవత్సరం కూడా రూ.10కోట్ల చొప్పున జమ చేసి, వేరే రూపంలో మరో రూ.50కోట్లు జమ చేసి మొత్తంగా రూ.100కోట్ల నిధిని ఏర్పాటుచేస్తున్నాము. జర్నలిస్టుల ఇంతకుముసుపే హెల్త్‌కార్డులను అనౌన్స్ చేయడం జరిగింది. ఈ విషయంలో రామచంద్ర మూర్తి గారితో కమిటీని వేయడం జరిగింది. వారే స్వయంగా జర్నలిస్టులతోచర్చించి వారి సమస్యలను తెలుసుకొని, పరిష్కార మార్గాల కోసమే ఈ కమిటీ ఉన్నందున వారికి తప్పకుండా నూటికి నూరు శాతం న్యాయం చేస్తామనే విశ్వాసం మాకున్నది.

(అంతరాయం)

పి.ఇ.టీ టీచర్స్ విషయంలో కూడా తప్పకుండా మిగతా MCA, MBA మొదలైన కోర్సుల వారికి స్కాలర్‌షిప్స్‌ను ఇస్తున్న విధంగానే, హాస్టల్స్ సౌకర్యం కోసం ఎస్.ఎమ్ బెస్ట్ హాస్టల్స్‌ను పెడుతున్న విధంగానే.. ఆ విద్యార్థులు కూడా ఎక్కువ సంఖ్యలో ఉండరు. గతంలో దోమలగూడంలో ఉన్నటువంటిది డిఫంక్ కావడం జరిగింది. కావున, ఈ విషయంలో ముఖ్యమంత్రి గారితో మాట్లాడి వారిని నూటికి నూరు శాతం ఒప్పించి ఆ విద్యార్థులకు మేలు చేసే బాధ్యత నాదే.

ధూప, దీప నైవేద్యాలకు ఇచ్చే డబ్బులను రూ.2,500 నుండి రూ.6,000 వరకు పెంచే ప్రతిపాదనను త్వరలోనే జీ.ఓ రూపంలో ఇవ్వబోతున్నట్లుగా ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. దేవాలయాలకు బడ్జెట్ విషయంలో యాదగిరి గుట్టకు అథారిటిని ఏర్పర్చుకున్న విధంగానే వేరే ఆదాయం లేని.....

3.45 ప. కొండగట్టు, వేములవాడ, కరీంనగర్‌లోని ధర్మపురి దేవస్థానం, కాళేశ్వరం, భద్రాచలం లాంటి పెద్ద పెద్ద దేవాలయాలను అభివృద్ధి చేసుకుంటే, వాటి కాళ్ల మీద అవి బ్రతికే పరిస్థితి వస్తుంది. మొదట్లో మనం కొంత బడ్జెట్ ఇస్తేనే అది

సాధ్యమవుతుందని మంత్రిగారు అనేకసార్లు చెప్పారు. కాబట్టివాటిని గొప్పగా నిర్మాణం చేసి, సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం భావిస్తుంది.

డ్రింకింగ్‌వాటర్ విషయంలో వందశాతం రూరల్‌ఏరియాలలో కంటిజన్సీ ప్రోగ్రామ్ ఎలా అయితే పెట్టుకున్నామో, అర్బన్ ఏరియాలలో కూడా కంటింజెన్సీ ప్రోగ్రామ్ పెట్టుకొని బోర్ల కోసం, చిన్న చిన్న పనుల కోసం అమలు చేస్తాము.

అలాగే ఎస్.సి.లకు, ఎస్.టి.లకు కళ్యాణ లక్ష్మికి సంబంధించి ఒక అంచనాకు వస్తే సభ్యులు కోరినట్టుగా సంచార జాతులకు, నిమ్న జాతులకు ఏమి చేయాలో, ఎలా చేయాలో ఒక అవగాహనకు రాగలము. ఈ సంవత్సరం లెక్కలు వచ్చిన తరువాత ఎంత ఖర్చు అవుతుందో తెలిసిన తరువాత పెద్దగా ఎఫెక్ట్ లేకపోతే వాటిని సడలించే ఆస్కారం ఉంది. రైతులు ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు పాత పద్ధతులలోనే కంపెన్సేషన్ ఇస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అలాగే ఇస్తాము. కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించి ప్రదీప్ చంద్రగారి కమిటీ వేశాము. దాని విధి విధానాలు రూపొందించుకొని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నాను. హౌసింగ్ విషయంలో ఇప్పటికే చెప్పాము. ఎస్‌టిలకు భూమి కొనుగోలు విషయమై తప్పకుండా పరిష్కరిస్తాము. పోడు భూములకు సంబంధించి ఉన్న వారిని ఖాళీ చేయించే ఆలోచన ఏమీ లేదు. అటువంటివి ఉంటే ప్రభుత్వం దగ్గరకు తీసుకువస్తే పాజిటివ్‌గా స్పందిస్తాము. పోడు భూములకు సంబంధించి, వారి మీద కేసులు పెట్టారని చెప్పారు. వాటి విషయంలో కూడా ఆలోచన చేస్తాము.

మిగతా అంగన్‌వాడీ టీచర్లకు ఎలాగైతే జీతాలు పెంచామో, అలాగే గ్రామీణ ప్రాంతాలలో కొన్ని పనులు చేసే వారు చాలా మంది ఉన్నారు. అవన్నీ ఇష్యూ బేస్డ్‌గా కేంద్ర ప్రభుత్వ స్కీమ్స్‌కు అనుగుణంగా కొంతమంది కొన్ని పనులు చేస్తున్నారు. అవి ఎప్పటి వరకు ఉంటాయి? అవన్నీ పరిశీలించి అలాంటి వాటి విషయంలో ఆలోచన చేసి తప్పకుండా చర్య తీసుకుంటాము. ఎల్‌పిజి గ్యాస్ కనెక్షన్స్‌కు సంబంధించి కలెక్టర్లను ఛైర్మన్లగా చేసి జీఓ ఇచ్చాము. ఏ పార్టీ అనే సంబంధం లేకుండా ప్రతి నియోజక వర్గంలో 5వేల గ్యాస్ కనెక్షన్స్ 119 నియోజకవర్గాలలో గ్యాస్ కనెక్షన్ల కోసం ఇచ్చాము. ఎప్పుడంటే అప్పుడు కోఆర్డినేట్ చేసుకొని చేసుకోవచ్చు . వారసత్వ ఉద్యోగాల విషయం అడిగారు. ముఖ్యమంత్రిగారు సింగరేణి విషయంలో చెప్పారు. హోమ్ గార్డ్స్ విషయంలో తమకు తెలుసు. వారికి ప్రభుత్వం రూ.4 వేలు జీతాలుంటే ప్రభుత్వం వారికోసం కొట్లాడి వాటిని మొన్ననే పెంచడం జరిగింది. మధ్యాహ్న స్కూల్సులో వండే వారికి ఇతరత్రా చిన్న చిన్న ఉద్యోగాలు చేసే వారికి నెల మొదటి వారంలోనే, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించే విధంగా అదే పద్ధతిలో ఇవ్వాలని చర్చించాము. అది ఎలా చెల్లించాలనే విషయం రాబోయే కాలంలో త్వరలోనే పరిశీలించి దానిని అమలు చేస్తామని మనవి చేస్తున్నాము.

గువ్వల బాలరాజుగారు వడ్డీలేని రుణాల గురించి అడిగారు. రూ.288 కోట్లు మహిళలకు వడ్డీ లేని రుణాలు ఈ రోజే రూ.288 కోట్లకు జీఓ ఇవ్వడం జరిగింది. టూరిజమ్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉన్నది. ముఖ్యమంత్రిగారు పర్స్యూ చేస్తున్నారు . కాబట్టి జాంగీర్ పీర్ దర్గా , కొండగట్టు, వేములవాడ దేవాలయం , బుజుడీ షరీఫ్, మహబూబ్‌నగర్‌లో బాలరాజుగారు ప్రస్తావించిన వాటి మీద కూడా ప్రభుత్వం తప్పకుండా సీరియస్‌గా పాజిటివ్‌గా స్పందిస్తుందని తెలియచేస్తున్నాను. రవీంద్రకుమార్‌గారు అడిగిన విషయం ఇప్పటికి నాలుగుసార్లు అడిగారు. వారి ఆవేదనను తెలంగాణ ప్రభుత్వం గుర్తిస్తుంది. కేసిఆర్‌గారు ఆనాడు అక్కడ ఫ్లోరైడ్ సమస్య మీద పాదయాత్ర చేశారు. ఇక్కడ బోర్లు వల్ల, బావుల వల్ల కాని ఫ్లోరైడ్ సమస్య పోదని, ఫ్లడ్‌వాటర్ వస్తేనే ఫ్లోరైడ్ సమస్య నివారణ అవుతుందని ఆరోజే చెప్పారు. పండే పండ్లలో కూడా ఫ్లోరైడ్ ఉంది. నక్కలగండి, దిండి ఎత్తి పోతల పథకాల ద్వారానే ఆ సమస్యకు పరిష్కారం అవుతుంది. రూ. 2500 కోట్లు ఇరిగేషన్‌కు కేటాయించాము. ఈ ప్రాజెక్టుకోసం ఆ ప్రాజెక్టు కోసం అని కాదు. హరీశ్‌రావుగారు దేనిని ముందు చేపట్టాలి, దేనిని పూర్తి చేస్తే లాభం ఎక్కువ ఉంటుందో చూసుకొని ఆ పథకాలను టేకప్ చేయడం జరుగుతుంది. ఎస్‌టి రిజర్వేషన్ విషయంలో కమిటీ వేసి ఉన్నాము. కాబట్టి త్వరలోనే రిపోర్టు వస్తుంది.

రోడ్సు విషయం అడిగారు. కెటిఆర్‌గారు సభలోనే ఉన్నారు. తప్పకుండా మీ పట్ల పాజిటివ్‌గా స్పందిస్తారని ఆశిస్తున్నాను. కరువు మండలాల విషయంలో ముఖ్యమంత్రిగారు సమాచారం వచ్చిన తరువాత అసెస్ చేసుకొని ప్రకటిస్తామని చెప్పారు. ఆ చర్య కూడా

ఉంటుంది. 108, 104 విషయంలో ప్రభుత్వం దీనిని గొప్పగా స్ట్రీమ్‌లైన్ చేయాలనుకుంటుంది. 108, 104 వాహనాలను ప్రతి మండలంలో ఉండాలని కాన్సెప్ట్‌తో ఉంది. ఇన్ని వందల కోట్లు ఖర్చు పెట్టి వాహనాలు కొనుక్కొని జీతాల విషయంలో వెనుకబడడం కొంత ఇబ్బందిగా ఉంది. తెలంగాణ ఉద్యమంలో వారు కూడా కలిసి వచ్చారు. ఆ విషయంలో మాకు కొంత అవగాహన ఉంది. కాబట్టి అది కూడా పరిశీలన చేస్తామని మనవి చేస్తున్నాను. మూడెకరాల భూమి విషయంలో ముఖ్యమంత్రిగారు ఇప్పటికే చెప్పారు. కాబట్టి ఇప్పటికే ముఖ్యమంత్రిగారు కాని నేను కాని గౌరవ సభ్యులు అనేక విషయాలు అడిగిన వాటికి పూర్తి సమాధానం చెప్పినట్టుగా ఉన్నంతలో పాజిటివ్‌గా రియాక్ట్ అయినట్టుగా భావిస్తున్నాము. గౌరవసభ్యులందరూ ఇంతటితో ముగించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MADAM DEPUTY SPEAKER: The House is adjourned to meet again tomorrow at 9.30 a.m..

(The House is then adjourned at 3.53 p.m.)

* * *